
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

20-7-84
180 పైసలు



## క్రొత్త

# పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం



## అధిక రుచికరం అధిక సంపూర్ణం




### ప్రేమతో మీరు పెట్టే ప్రతి చెంచాడు పాపాయి పెరుగుదలకు మంచిది


పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం
కలపడం సులభం పాపాయికి తినిపించడం సులభం

పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం
పాపాయి పెరుగుదలకు అత్యావశ్యకమైన ప్రోటీన్‌తో సమృద్ధం ఆరోగ్యవంతమైన రక్తంకోసం అదనంగా ఐరన్ కలిగినది గట్టి పళ్లు ఎముకలకోసం సరియైన నిష్పత్తిలో కాల్షియం మరియు ఫాస్ఫరస్ కలిగినది పాపాయి సున్నిత జీర్ణశక్తికి అనువుగా ముందుగానే పచనం చేయబడినది

పాలతో కూడిన ఫారెక్స్ ఘన ఆహారం
పతి చెంచాలో అధిక సంపూర్ణ ఘన ఆహారం

CLARION/B/GX/3/234 Tel

# నా మెజెస్టిక్ కుక్కర్ వత్తిడి గురించి ఎప్పుడూ ఆరోపించలేదు






ఆది పని వత్తిడి కానివ్వం[illegible] లేదా ఆవిరి వత్తిడి కానివ్వండి. [illegible] ఎప్పుడూ ఆగిపోదు, ప్రతి [illegible] ప్రెషర్ కుక్కర్‌కి స్విస్ [illegible] అత్యంతాధునికమైన గ్యా[illegible] రిలీజ్ సిస్టమ్ బిగింపబడి ఉన్నది. సేఫ్టీ వాల్వ్ పనిచేయకపోతే గ్యాస్‌గెట్ దాని స్థానం నుండి తొలగి రిమ్‌లో గల చిన్న రంధ్రం ద్వారా ఎక్కువగా ఉన్న ఆవిరి [illegible]టకు నెట్టివేయబడుతుంది. [illegible] స్టాండు చుట్టూ ఉన్న తీగ దాని[illegible]ట్టుకోవటం ఎంతో సులభం చేస్తుంది. మెజెస్టిక్‌లో ఎగజిమ్మడానికి [illegible]వకాశం లేని కంటైనర్స్ మీ పదార్థాలు మీరు ఇష్టపడేలా ఉంచుతాయి. ఇంధనం ఆదా చేయటం వల్ల దాని ధర నేను తిరిగి పొందగలిగాను. ఇక ఆదా అయిన కాలం గురించి చెప్పనవసరం లేదు.

MAJESTIC ®

# మెజెస్టిక్
## ప్రెషర్ కుక్కర్

ఆంధ్ర ప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు PH : 221198/34819

**మహావీర్** ఎంటర్ ప్రైజెస్, తిలక్ రోడ్, హైద్రాబాద్ -1

## జయలలిత

నా అభిమాన నటి కుమారి జయలలిత ముఖచిత్రము వేసినందుకు చాల చాల థాంక్స్ నేను పత్రికను 8 సం॥ల నుండి చదువుతున్నాను యింత సంతోషము నాకు ఎపుడు కలగలేదు. ఇలాగే నా అభిమాన నటి శ్రీమతి సరోజాదేవిని ముఖచిత్రముగా వేసి మమ్మల్ని సంతోష పరచ వలసినదిగా ప్రార్థించుచున్నాను.


డబుల్యూ. ఎస్. వహీదా, చిత్తూరు

* * *

రాజ్యసభ సభ్యురాలు, కుమారి జయలలితని గురించి జి. వి. జి. గారు వివరంగా, క్లుప్తంగా హృదయాల్ని ఆకట్టుకోనేలాగు వ్యాసాన్ని వ్రాసి అందించారు. 35 సం॥ వయస్సులో ఆమె సేలం జిల్లాలో "అమ్మ"గా ఖ్యాతికెక్కడం, ఎం. జి. ఆర్. గారి ప్రసంగానికన్నా! యీమె గారి ప్రసంగాలనే ఆ ప్రజలు విని ఆనందించడం, మునుముందు ఆమె భవిష్యత్తుకు పునాదివాళ్ళని వూహించవచ్చును. ఆమె నటిగా—రచయిత్రిగా—రాజ్యసభ సభ్యురాలుగా వున్నా ప్రజల మనో భావాలను అవగాహన చేసుకొని, ఎం. జి. ఆర్. గారన్నట్లుగా — తొందరపడక చాలా పుస్తకాలను బాగా చదివి, వాటిని అర్థం చేసుకొని, హృదయ కోశంలో జీర్ణింపచేసుకొని, పైకిరాగల స్త్రీయని నమ్మిక. ఆమెలో యే ప్రత్యేకతలేనిదే "భారతీ దాస్ యూనివర్సిటీ"వారు మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ ప్రశ్న పత్రాన్ని ప్రవేశపెట్టారు? జి. వి. జి. గారన్నట్లు ఎం. జి. ఆర్ గార్కి వారసురాలు కాగలదేమో! అది ఆమె జీవిత అదృష్టం.

షేక్ మస్తాను, గాలిబీబి,
ముమ్మనేనివారిపాలెం, రేపల్లె.

* * *




రాజ్యసభ సభ్యురాలు కుమారి జయలలిత, ఎం. పి. ముఖచిత్రంగా వెలువడిన "22–6–1984" తేదినాటి సంచికలోని "ప్రత్యేక పవిత్ర వ్యాసం" చాల బాగుంది ఆనాడు సినీ నటిగా, ఈనాడు రాజకీయ నాయకురాలుగా ప్రజల ముందు ఉన్న కుమారి జయలలిత, ఎం పి గారి సినిమాలు, రాజకీయాలు, రాజకీయరంగ ప్రవేశం, ప్రముఖుల గురించి అభిప్రాయాలు చాల బాగున్నాయి జి వి. జి. గారికి థాంక్స్

పారుపల్లి ఆనందప్రసాద్, విజయనగరం.

* * *

22.6.1984లో శ్రీ జి. వి. జి గారి వ్యాసం ఒక ప్రక్క విషయంగా వుంది రాజకీయ నాయకులు తరచూ దేశంలో బీదవారి గూర్చి బాధపడుతూ రాజుల వలె జీవిస్తారు. కుమారి జయలలిత విషయంలో గూడ ఆమె రాజకీయాలలో అవసరానికి గాక హాబీగా చేరారనడంలో ఆశ్చర్యం లేదు. ఆమె యింటిలో బ్రిటిష్ రాజకుమారుడు చార్లెస్ ఫొటో, ఆమె అభిమాన రాజకీయ నాయకురాలు మార్గరెట్ థాచర్ కానీ మన దేశంలో గాంధీగారు ఆశించిన గ్రామాభ్యుదయం జరగలేదని విమర్శ న్యాయమే!

కుమారి జయలలితగారు ప్రజాభిమానంతో అనేక బిరుదులు పొందిన రాజకీయ నాయకురాలు కదా! మరి నామినేటెడ్ రాజ్యసభ సభ్యత్వం కోరడంలో కారణమేమి? అలాగే ఢిల్లీ ప్రతికేయుల సమావేశంలో 37 సంవత్సరాల ఏక పార్టీ పరిపాలనలోని లోపాలను వివరించడానికి బదులు కేంద్ర నాయకత్వాన్ని బహుధా ప్రశంసించారు కదా! దీని కారణం ఏమిటి?

కాశ్మీరు ప్రత్యేక ప్రతిపత్తిని స్వర్గీయ పండిత జవహర్‌లాల్ నెహ్రూగారే గౌరవించారు గదా? ఈనాడు కాశ్మీరు ముఖ్యమంత్రి అనుమానించడానికి గల కారణాలేవి? అలాగే ద్రా.ము క. పార్టీకి భవిష్యత్తు లేదనడం వాస్తవ దృక్పథం కాదని మొన్న జరిగిన ఉపఎన్నికలు నిరూపించాయి గదా! ప్రతిపక్షాల సదస్సులో పాల్గొని నిర్మాణాత్మక చర్యలు తీసుకోడానికి బదులు ఆ సమావేశాలను కించపరచడం మనసులో వేరే వుద్దేశ్యం వున్నట్లు గాదా!

తమిళనాడు చాలా కాలంగా ప్రతిపక్ష రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో వుంది కనుక మరి కొన్ని రాష్ట్రాలకు కొన్ని విషయాలలో మార్గదర్శకం కావడంలో ఆశ్చర్యమేముంది. అయినా దక్షిణాది అంటే మద్రాసు రాష్ట్రమనే భ్రాంతి ఈనాడు దేశంలో లేదు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు తమ ప్రత్యేకత చాటుకుంటున్నాయి. అలాగే ద్రావిడనాడంటే కూడా భ్రాంతి ఈ రాష్ట్రాలలో లేదు ఓ విధంగా దక్షిణాదిలో మద్రాసు లేక తమిళనాడు నాయకత్వం తరిగిపోవడం వలన ఈ విమర్శలు వస్తున్నాయేమో?

కుమారి జయలలిత సినీగ్లామరు ప్రజల మీద లేదంటున్నా నేడు శ్రీ యం. జి. ఆర్., కుమారి జయలలిత నాయకానాయికలుగా గల పాత చలన చిత్రాలు క్రొత్త కాపీలతో తమిళనాడంతా నేటికీ ప్రదర్శింపబడుతున్నాయి కదా! ఆ గ్లామరు పని చేయడం లేదని ఎలా అనగలం!

ఈ ప్రచారమే యూనివర్శిటీలలో గూడా ప్రశ్నాపత్రాలలో చోటు చేసుకోవచ్చు కదా!

కుమారి జయలలితగారు భారత రాజకీయ రంగంలో ప్రవేశించారు అన్ని అర్హతలు ఆమెకున్నాయి. భారత రాజకీయాలలో ప్రజల తరఫున నిలబడి విజయం సాధించగలరని ఆశిద్దాం. శ్రీ హెగ్డేగారి గూర్చి వెలుబుచ్చిన అభిప్రాయాలు అందరూ గుర్తించినవే! కానీ ఆయనపై విమర్శలు చేస్తున్న వారి పార్టీని గూర్చి కుమారి జయలలితగారు జాగ్రత్త పడాలని కోరుతున్నాను

బి. యస్. రామారావు, తిరుపతి

## హైదరాబాదులో బీచ్ ?!

యర్రంశెట్టి శాయిగారి జీవితం మైనస్ సెంటిమెంట్ చదువుతున్నంతసేపు ముఖంమీద చిరునవ్వు మాయదు. కానీ. ఇందులో కొన్ని తప్పులు దొర్లాయి సరిచేసుకోమని విన్నపం. అవి . ప్రారంభ సంచికలో కథా స్థలం హైదరాబాద్ దీనికి హింట్ . ప్రసాద్ సాయంత్రం ప్రోగ్రాం రవీంద్ర భారతిలో ఖవాలీ అని బొంకుతాడు రెండవ సంచికలో రచయిత గారు యిలా రాసారు బీచ్‌రోడ్(?) "సముద్రం వెన్నెలలా". ? కారు సీ షోర్‌లో వెళ్ళి ఆగింది." అని రాశారు.

చాన్నాళ్ళక్రితం స్వప్నాల రచయితులు హైదరాబాద్‌లో బీచ్ ఉన్నట్టు రాస్తే యర్రంశెట్టి శాయిగారు వారిమీద సెటైర్ వదిలారు

ఎ. శేఖర్, మహబూబ్‌నగర్.

**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు

**దేశోద్ధారక కాశీనాథుని**

**నాగేశ్వరరావు పంతులుగారు**

స్థాపితం 1908

**శివలెంక శంభు ప్రసాద్**

సంపాదకుడు

(1938-1972)

శుక్రవారం 20-7-'84

శ్రీ రక్తాక్షినామ సం ఆషాఢ బ సప్తమి

**సంపుటము 76 : సంచిక 45**

సంపాదకుడు

**శివలెంక రాధాకృష్ణ**

| | | |
|---|---|---|
| విడి ప్రతి వెల | రు. | 1-80 |
| ఆరు మాసాల చందా | రు | 46-80 |
| పోస్టులో ఏడాది చందా | రు. | 101-40 |


**ఆంధ్రపత్రిక కార్యాలయము,**

గాంధీనగరం, విజయవాడ-520 003


# విషయానుక్రమణిక



# లోకం పోకడ - ఊమెన్





# విదేశంలో దుబాషీ

# ఎన్నేళ్ళయినా లండన్ మారదా ?

**లండన్ :**

లండన్‌లోని "ఇండియా హవుస్" బయట వీధి నిండా విరిగిన సీసాలూ, రాళ్ళూ, చిరిగిన భింద్రన్ వాలే బొమ్మలూ కనిపించాయి రోడ్ మీద పెద్ద కుక్కలని పట్టుకుని పోలీసు వాళ్ళు తిరుగుతున్నారు పక్క సందులలో కూడా వీళ్ళు కొందరు కనిపించారు నేను లండన్‌లోనే జరుగుతున్న "ఆర్థిక శిఖరాగ్ర సమావేశం" ఒక దానికి వెడుతున్నాను దారిలో ఇండియా హవున్‌ని దాటి వెళ్ళవలిసి వచ్చింది పోలీసులు నన్ను ఆపి ఇంకొక దారి వెంబడి వెళ్ళటం మంచిది. అన్నారు గొడవగా ఉంది జాగ్రత్తగా ఉండకపోతే హాని కలగవచ్చునని వాళ్ళు అన్నారు ఫరవాలేదు. అని నేను బయలుదేరిన దారి వెంబడే వెళ్ళాను కొందరు దుండగులు రాళ్ళు విసిరారు కొందరు పెట్రోలు నిండిన సీసాలకి వత్తులు పెట్టి వెలిగించి విసురుతున్నారు వాటిని "మోలటోవ్ కాక్ టెయిల్స్" అంటారుట

అమృత్‌సర్ బంగారు గుడిలోకి సేనలు ప్రవేశించటం బ్రిటీషు పత్రికలలో సంచలనం ఏమీ కలిగించలేదు భారత దేశం గురించి బాగా తెలిసిన ఒక బ్రిటీషు ప్రభుత్వాదికారి నాతో "ఇది ఎప్పుడో జరిగి ఉండవలిసింది!" అన్నాడు ఒక బస్సులో నాకు సిక్కు కండక్టర్ తటస్థపడ్డాడు ఆయనని అడిగాను వార్త చదివారా?" అని

అలాగే జరుగుతుందనే అనుకున్నాను దేనికయినా ఒక హద్దు అంటూ ఉండాలి కదా!" అని ఆయన సమాధానం చెప్పాడు

ఇదంతా ఇలాగ ఉండగా ఇక్కడ భారత దేశాన్ని గురించి బాగా తెలిసిన వాళ్ళందరూ కూడా రాజీలు త్వరలో కుదరకపోతే పరిస్థితులు మళ్ళీ అదుపు తప్పగలవని అంటున్నారు లండన్ టయిమ్స్" పత్రికలో పడిన ఒక సంపాదకీయం సైనిక చర్య తీసుకోవటంలో జాప్యం జరిగిందన్న అభిప్రాయం వ్యక్తం అయింది నేను ఈ పత్రికలో పని చేసే మనిషిని ఒకతనిని కలుసుకున్నాను "శ్రీమతి గాంధీకి ఇది అలవాటే, పరిస్థితులు చేయి దాటి పోయే దాకా నాన్చి చివరికి అంతా నామూలానే పరిష్కారం అయిందంటూ ఏదో చెయ్యటం అలవాటు" అని ఆయనతో చెప్పాను "టయిమ్స్" పత్రికలో శ్రీమతి గాంధీని ఒక అమ్మ వారుగా చిత్రించే కార్టూన్ పడింది ఆ కార్టూన్ వేసిన అతని ఉద్దేశం ఏమిటో నాకు తెలియదు కాని బ్రిటన్‌లో శ్రీమతి గాంధీ ఒక కాళిలాగో, దుర్గలాగో ఊ హించ బడుతున్నారు

* * *

ఆర్థిక శిఖరాగ్ర సమావేశం మర్నాడు మొదలవుతుంది అగ్ర నాయకులందరూ ఇక్కడే ఉన్నారు ఎక్కడ చూసినా రహస్య పోలీసు దళాల వారు చురుకుగా పని చేస్తున్నారు ఢిల్లీలో ఇలాగే జరుగుతూ ఉంటుంది కాని ఇక్కడి పోలీసులు మన రాజధానిలో వారి కన్నా మర్యాదగా ఉంటారు అధ్యక్షుడు రీగన్ మోటారు వాహనం ఊరేగింపు చూశాను రీగన్ నాకు ఒక మయినపు బొమ్మలాగే కనిపించాడు అసలు నేను చూసిన వాడు అమెరికా అధ్యక్షుడేనా? ఏమో - అనుకున్నాను రీగన్ ఊరేగింపు తరువాత ఫ్రాన్స్ అధ్యక్షుడు మిటరాండ్, పశ్చిమ జర్మనీ ఛాన్సులర్ కోహెల్ కారులు వెళ్ళాయి


వీళ్ళని చూసి ఎవరూ చేతులు ఊపలేదు ఈ శిఖరాగ్ర సమావేశాలు అందరికీ అవి పరిచయమయిపోయాయి వాటిని ఎవరూ అంతగా పట్టించుకోరు ఆర్థిక మాంద్యం తగ్గుతోందని ఎందరో యూరోపియనులు అనుకుంటున్నారు బ్రిటన్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రంగానే ఉంది ఇంకా 30లక్షల మంది నిరుద్యోగ భృతి మీదనే ఉన్నారు అయినా సరే షాపులూ, హోటళ్ళూ నిండిపోయి ఉంటాయి ఉద్యోగాలలో ఉన్న అదృష్టవంతుల పని బాగానే ఉంది వాళ్ళ నిజం ఆదాయాలు సయితం ఎక్కువ అయ్యాయి వాళ్ళకి శిఖరాగ్ర సమావేశాలంటే ఆసక్తి లేదు - ఆ మాటకి వస్తే మనకి తటస్థ దేశాల సమావేశం అంటే ఏమి ఆసక్తి?కామన్వెల్తు సమావేశం అంటే ఏమి ఆసక్తి?శిఖరాగ్రాల మీది వారు వచ్చి పోతూ ఉంటారు పని చేసేదంతా షెర్పాలే కదా!


నా హోటలు ట్రఫాల్గర్ స్క్వేర్‌ని ఆనుకునే ఉంటుంది నా గదిలోంచి నెల్సన్ విగ్రహం కనపడుతుంది శిఖరాగ్ర సమావేశం జరిగే "లంకాస్టర్ హవున్" ఒక వంద గజాల దూరం ప్రధాన మంత్రి కార్యాలయం (10 డవునింగ్‌స్ట్రీట్) కూడా అంతే ప్రభుత్వ కేంద్ర కార్యాలయం వైట్ హాల్ సమీపంగానే ఉంటుంది వైట్ హాల్, సెయింట్ జేమ్స్ పార్క్, వెస్ట్ మినిస్టర్ అబ్బే, పార్లమెంట్, హోటల్, డవునింగ్ స్ట్రీట్ - ఈ పర్యటన కాలినడక మీద పూర్తి చేశాను దారిలో ఒక న్యూస్ పేపరు కొనుక్కున్నాను పత్రిక అమ్మే అంగడి ఒక గుజరాతీ వనితది ఆమె, ఆమె భర్త, ఆమె కుమార్తె, ఉదయం నాలుగు గంటలకి లేచి షాపుకి వచ్చేశారు వాళ్ళపేరు "పటేల్" లండన్‌లో పటేల్‌లకి అర డజను షాపులు ఉన్నాయట ఈ అంకె పెరుగుతోందని విన్నాను నా వచ్చీ రాని గుజరాతీలో ఆవిడని అడిగాను "మీది భారత దేశమా?" అని "కాదు ఉగాండా" అన్నది ఆవిడ ఆవిడ కొడుకు బాంకులో పని చేస్తున్నాడుట అల్లుడికి కూడా అంగడి ఉంది కూతురు వారితో వచ్చి తల్లి తండ్రులకు సాయం చేస్తూ ఉంటుందిట శ్రీమతి పటేల్ షాపు చిన్నది వ్యాపారం చాలా చురుకుగా జరుగుతూ ఉంటుంది ఆవిడకి తన కాతాదారులందరూ తెలుసు అందరినీ గౌరవంగా పలకరిస్తూ ఉంటుంది ఆవిడ ఒకావిడని, "మీ పాపాయి జ్వరం తగ్గిందా?" అనీ, ఒక అబ్బాయిని "మీ అమ్మా నాన్నగారలు ఊరికెళ్ళారుట తిరిగి వచ్చారా?" అని పరామర్శించింది ఆవిడకి ఇంగ్లీషు అంత బాగా రాదు, ఆవిడ ఆరోగ్యమూ అంత బాగా లేదు కాని వ్యాపారం అంటే అంత శ్రద్ధ పటేల్‌లకి అందుకనే గుజరాతీలూ, పంజాబీలూ వ్యాపారంలో బాగా వృద్ధి చెందుతూ ఉంటారు


* * *

లండన్ ఒక విచిత్రమయిన ఊరు అది మారినట్లే కనపడదు 20-30 సంవత్సరాల కింద ఒక హోటలుకి వెళ్ళారనుకోండి మళ్ళీ ఇప్పుడు అక్కడికి వెడితే (అదే పేరుతో కూడానేమో) అది అక్కడే ఉంటుంది, యజమాని కూడా మారక పోవచ్చు! డికెన్స్ కాని, డాక్టర్ జాన్సన్ కాని ఇవాళ లండన్‌కి తిరిగి వస్తే ఇది కొత్త ఊరు కాదు అనుకుంటారేమో! ముప్ఫయి సంవత్సరాల కింద నేను ఒక గ్రీసు దేశపు వ్యక్తి నడిపే హోటలుకి వెడుతూ ఉండే వాడిని అది ఒక చిన్న హోటలు ధరలు తక్కువ నేను లండన్‌కి ఎప్పుడు వెళ్ళినా ఆ హోటలుకి వెళ్ళి తీరుతాను ఇప్పుడు దానిని నడిపే మనిషి నేను విద్యార్థిగా ఉన్నప్పుడు దానిని నడిపే అతని సోదరుడి కుమారుడే అతనికి నేనెవరో తెలీదు అక్కడ తినుబండారాలు బాగా ఉన్నాయి, బల్లలూ కుర్చీలూ అలాగే ఉన్నాయి, అక్కడ కూర్చున్నప్పుడు నా వయస్సు మళ్ళీ 30 సంవత్సరాలు తగ్గిందనిపించింది

—డా. జయ్‌దుబాషీ


DIVYA® SUPER DELUXE
PENS & BALL PENS
Refills
Nibs
Inks
JAI
PRODU
GIFT SETS
IDEAL LIFE-MATES


ఓం నిరాశ-నిస్పృహ వద్దు!
శుభం లాభం వృద్ధి సాధిస్తారు
ఇదిగో! అందుకే
శ్రీచక్రం పిరమిడ్ పూజాశక్తి
మీ కోరికలు తీర్చుకోండి
విజయం సాధించండి
పురోభివృద్ధి ప్రమోషన్
పొందండి!
దారిద్ర్యం పోవాలి సమస్యలు పరిష్కారం కావాలి విద్య ఉద్యోగం
పెళ్లి సంతానం ప్రియురాలు ధనలాభం ఆరోగ్యం బలం
శత్రునాశనం సుఖజీవితం ఏమిటి మీ కోరిక?
తీరడానికి ఏం చేయాలి?
ఆదిశంకరుల దివ్యమంత్రంతో పునీతం కాబడిన
పూజావస్తువులు విజయసాధనకు దివ్యం పిరమిడ్ శక్తి
తయారుచేయించి పంపుతాము! ధరించి జయం పొందండి!
నేడే వ్రాయండి!
జైశక్తి
(పిరమిడ్)
17/39 కోదండరామనగర్
దిల్ షుక్ నగర్
హైదరాబాద్ 500660


జయలక్ష్మీ ఆర్ట్ ప్రొడక్షన్స్
నిర్మాత వి.వి.యస్. రెడ్డి

# తపోభూమి గుత్తికొండ బిలము

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలో కారంపూడికి తూర్పున 12 కి. మీ. దూరంలో 'గుత్తికొండ' అనే గ్రామం ఉంది. అక్కడ నుండి దక్షిణంగ 5 కి. మీ. దూరం దుర్గమారణ్య మార్గాన నడిచి వెళితే దుర్భేద్యమైన "గుత్తికొండ బిలము" దర్శించుకొనవచ్చును.

## చరిత్ర

19 శతాబ్దపు చివరి దశలో 'జ్వాలకల్లు' గ్రామము నుండి 'పేరమాంబ' అనే 11 సం.ల బాలిక ప్రత్తి చేలలో తిరుగాడుచుండగ ముచికుంద మహర్షి అనుగ్రహం కలిగి బిలం వద్దకువచ్చి మూడు రోజులపాటు బిలంలోనే వసించింది. మహర్షి ఆదేశానుసారం కొంతకాలము గార్హస్థ్య జీవనము గడిపి ఇద్దరు స్త్రీ సంతానమును పొందిన తర్వాత, భర్త పరమపదించగా, 43 సం.ల వయసులో బిలము దగ్గరకు చేరి తపమాచరించ సాగింది. నాటి సమాజము ఆమె విధానాన్ని నిరసించి నానా యాతనలు పెట్టింది. కాని పేరమాంబ తపోనిష్ఠలోనే బిలములోపల చీకటి మల్లయ్యస్వామి సన్నిధిలో సమాధిస్థురాలైనది. ఆమె సమాధిపై శివలింగము ప్రతిష్ఠించారు. కొంతకాలము తర్వాత ఆమె యిద్దరు కుమార్తెలు స్వర్గవాసినులుకాగా వారి సమాధులు కూడ ఏర్పరచారు.

## బిల వైశిష్ట్యము !

గుత్తికొండ బిలమునుండి నాగార్జునకొండ, కాశీ, చేజెర్ల, శ్రీశైలం, తిరుపతి, దైదా, గురజాల మున్నగు పుణ్యక్షేత్రములను కలుపుతూ నూట ఒక్క బిలములున్నవని ప్రతీత.


నది సంవత్సరాలనాడు నంద్యాల ప్రాంతము నుండి ఒక యోగి వచ్చి బిలము దగ్గర నివాసము ఏర్పరచుకొని తన యోగ మహిమతో బిలములో తిరుగాడుతుండేవాడు. ఆయనకు కూడా ముచికుందమహర్షి దర్శనమిచ్చినదని స్థానికుల నమ్మకం.

యోగి ఎక్కువకాలము (కొన్ని రోజుల వరకు) బిలములోనే ఉండేవాడు. లోపల అనేక దుర్గమమార్గాలు, 15 కోనేరులు, ఐదు ఎకరాలకు మించిన మైదానాలు, వెండి బంగారు మున్నగు నిధులు, ఇంకా వజ్రాలు మున్నగునవి ఉన్నవని చెప్పుతుండేవాడు. బిలములో అనేక మంది మహర్షులు, దేవతా స్వరూపులు, నాగ కన్యలతో కూడిన 'హేమగిరి పట్నం' ఉందని చెప్పేవాడు.

ప్రజలు మార్గం తప్పిపోకుండ బిలంలో కొన్ని మార్గాలను యోగి, కూలీలచేత మూసి వేయించాడు. కొంతవరకు మెట్లు కట్టించాడు. బిలం వెలుపల శైవారాధనకు సంబంధించిన కొన్ని విగ్రహాలను ప్రతిష్ఠించాడు. దీనికంతటికి అవసరమైన ధనం బిలం నిధుల నుండి తస్కరించాడని కొందరు అనుమానము వచ్చి ఆయన్ను బెదిరించటం జరిగింది. ఆనాటి నుండి యోగి జాడ తెలియదు.

## హనుమత్ ఉపాసకుడు

ప్రస్తుతం బిలం దగ్గర ఇల్లూరి సీతారామిరెడ్డి అనే బ్రహ్మచారి హనుమత్ ఉపాసన చేసుకుంటూ సంవత్సర కాలం నుండి ఉంటున్నాడు. బిలం లోపల, వెలుపల గల వివిధ దేవతా విగ్రహాలను స్నానాల రేవు నుండి తెచ్చిన పవిత్ర జలముతో అర్చిస్తూ ఉంటాడు. నలుబది సంవత్సరముల నాడు పేరమాంబ వెలిగించిన 'అఖండము' ఇంకా జ్యోతులను ప్రసాదిస్తూనే ఉన్నది. ఈ సంవత్సర ముకాలములో అతను ఏడు బిలములు మాత్రము దర్శించ గలిగాడు.



బిలముఖద్వారం. పైన వివిధ దేవతల విగ్రహాలని, ముందు యజ్ఞకుండాన్ని చూడవచ్చు.

## మహదానుభూతి

బిలంలోకి అడుగు పెట్టగానే శరీరం గగుర్పొడిచే చీకటి ఆవహించి గబ్బిలాలు వివిధ వికార ధ్వనులు చేస్తూ తల మీదుగ సవారి చేస్తుంటాయి. ప్రపంచపు చీకటంతా యిక్కడే శరణు తీసుకుందా అన్నట్లు, కుమారసంభవములో మహాకవి కాళిదాసు వర్ణించిన హిమాలయముల లోని బిల వర్ణన స్ఫురిస్తుంది—

దివాకరాద్రక్షతి యో గుహాసు
లీనం దివాభీత మివాంధకారం ।
క్షుద్రేపి నూనం శరణం ప్రపన్నే
మమత్వముచ్చైః శిరసాం సతీవ ॥

టార్చిలైటు సహాయంతో 50 గజములు నడిచిన తర్వాత చీకటి మల్లయ్య లింగాకారం లోను, కుడివైపు గణపతి, ఎడమవైపు నందీశ్వరుడు అభయ ప్రదానం చేసి ముందుకు సాగమంటారు. ఇక్కడ బిలం వెడల్పు 75 గ. ఎత్తు 50 గ. ఉంటుంది. ఇక్కడ నుండే బిలము పాయలుగ చీలడం మొదలౌతుంది. 25 నుండి 35 డిగ్రీల ఏటవాలుగ నడుస్తుండాలి. సహజంగ ప్రతి యాత్రికుడు మొదట స్నానాల రేవు దర్శించి అక్కడ స్నానం చేస్తాడు. ఇక్కడకు 'గంగోదకం' ప్రవహిస్తుందని ప్రతీతి.

విభూతి బిలము, కృష్ణబిలము, ముచికుంద బిలము, చీకటి బిలము, తళుకుబిలము మున్నగు ఇతర బిలములను దర్శించవచ్చును. బిలములు ఒక్కొక్కచోట 200 అ. ఎత్తు, 100 అ. వెడల్పు కలిగియుండి మరికొన్నచోట్ల 3 అ. × 2 అ. మాత్రమే ఉంటాయి. ఇరుకుగ ఉన్న చోట్ల పాక్కుంటూ వెళ్లాలి. తల ఏమాత్రం పైకి ఎత్తినా దెబ్బ తగిలే ప్రమాదముంది. 'పైనుండి శిలలు పైన పడతాయా !' అన్న భయంకూడా ఆవహిస్తుంది. అక్కడక్కడ పొరలు పొరలుగ శిలా ఫలకాలు పడి ఉండటం వ్యక్తిని కలవరపెడుతుంది. ఊపిరి సడదు. ఆయాసం ఎక్కువగా ఉంటుంది. చెమటకు శరీరం తడిసి ముద్దయిపోతుంది. [నడుముకు చుట్టుకున్న బట్ట తప్పితే మిగిలిన బట్టలు బిలం వెలుపల ఉంచి వెళతాము.] కొంతదూరం వెళ్లాక ప్రతి బిలంలోను గుండెల లోతు నీరు వస్తుంది. అందులో మునిగి లేచి చారెడు నీళ్ళు తాగితే ఆయాసం, అలసట క్షణంలో మాయమయి నూతన స్ఫూర్తి కలుగుతుంది.

## వైజ్ఞానిక సత్యం

ఖనిజతత్త్వ ప్రధానమైనది పాతాళగంగ, కనుక అది ఆత్మ, మనస్సంతాపశమనదాయిని. అందుకే భీష్మపితామహుని కోరికపై విజయుడు శరస్సంధానముచే పాతాళ గంగను తెప్పించాడు.

బాహ్య జగత్తులోని జీవి అనుక్షణం వృద్ధాప్యంవైపు పయనిస్తుంటాడు: కాని ఈ గుహలో ఎంతకాల మున్నప్పటికి ఆకలి, దప్పిక మున్నగు భౌతిక లక్షణాలు ఉండవు. కనుక జరా మరణముల కతీతమైన సంజీవతత్త్వం బిలములలో కలదనేది ఆర్యవాక్కు. ఇది వైజ్ఞానిక సత్యం కూడ. బాహ్య జగత్తులోగల స్థూలపదార్థాలు భూగర్భంలో సూక్ష్మంగాను, బాహ్యజగత్తులోని సూక్ష్మ పదార్థాలు భూగర్భంలో స్థూలంగాను ఉంటాయి. అక్కడ తేజ, వాయుతత్త్వాలు సూక్ష్మరూపంలో ఉండి భౌతికకాయమునకు దైవత్త్వం చేకూరుస్తాయి. అందుకే బిలములు తపోనిలయాలయ్యాయి. తపోధనులందరు దైవత్వం పొందుతారు కనుక భగవత్సంతానముగ భావించబడుతున్నారు.

గర్భభూతాస్తపోధనాః— రామాయణం— బాలకాండ.

## కావ్య సత్యాలు

వాల్మీకి, వ్యాసమహర్షి, కాళిదాసు మున్నగు మహనీయులు అనేక గుహలను, బిలములను వర్ణించారు. సముద్ర గర్భంలో కూడ బిలము లుండుట అనూహ్యమైన విషయం కాదు.

గుత్తికొండ బిలంలోని స్ఫటిక జలము వాల్మీకి వర్ణించిన 'స్వయంప్రభ బిలములోని 'ప్రసన్న సలిలాయుతాః' శబ్దజాలాన్ని గుర్తుకు తెస్తుంది. భాగవతములో ముచికుంద మహర్షి క్రోధాగ్నికి కాలయవనుడు భస్మము అయినది ముచికుంద బిలమని, ఆ తర్వాత శ్రీకృష్ణ వరప్రసాదియైన ముచికుందుడు మోక్షప్రాప్తి నొందినది కృష్ణ బిలమని చెప్తారు. కృష్ణ బిలంలో లోనికి వెళితే 18'×8'ల కృష్ణ విగ్రహం దర్శనమిస్తుంది. కాని ప్రస్తుతం కొన్ని క్రిందపడి, మరికొన్ని పడటానికి సిద్ధంగ ఉంటయి. వ్యక్తి కొంచెం జంకుతాడు.

ఇంకొంచెం ముందుకు వెళితే పైనుండి తెల్లగా ఖనిజాలు కరిగి ప్రవహించి ఘనీభవిస్తున్న దృశ్యం మనోహరంగ ఉంటుంది. అందులో ఒకచోట ఘనీభవించిన ద్రవం ఆదిశేషువు పడగలాగ క్రిందికి వాలి, క్రింద ఏ ఆధారం లేకుండ ఉంటుంది. మరో విచిత్రమేమంటే దానిక్రింద నుండి మరో బిలమార్గం ఉంది. అక్కడనుండి మరికొంత ముందుకు వెళితే కరగిన ఖనిజాలతో ఏర్పడిన శివలింగం ధవళకాంతులీనుచు దర్శనమిస్తుంది. దగ్గరకు వెళ్ళి చూడాలంటే పరుండి. ప్రాకవలసిందే ! వెనుకకు తిరగటానికి స్థలం చాలదు. కనుక పృష్ఠము వైపు నుండి ప్రాకి మొదటి స్థలానికి రావాలి.

ఈ బిలములోకి వెళ్ళటం సాహసమైనదని, ప్రమాదకరమైనది కూడ.



బిలమునకు వెళ్లే మార్గం. బ్రహ్మచారి హనుమత్ ఉపాసకుడు ఇల్లూరి సీతారామురెడ్డిగారిని చిత్రంలో చూడవచ్చు.

ఆ బిలమంతా నీటితో నిండి ఉన్నది. పల్నాటి యుద్ధానంతరం విరక్తుడైన బ్రహ్మనాయుడు ఇక్కడే తపోనిష్ఠలో ఉన్నాడనేది ప్రజల ప్రగాఢ విశ్వాసము. ఈ బిలములో నిధులకొరకు కొందరు త్రవ్వినపుడు బ్రహ్మనాయుని కరవాలము బయల్పడినది.

## తళుకు బిలము

వ్యాసకర్త దర్శించుకున్నవానిలో 'తళుకు బిలము' సాహసోపేతమైనది. వివిధ మార్గముల గుండ ప్రయాణలకోర్చి వెళితే బిలం పూర్తిగా పైవరకు నీటితో నిండి ఉంటుంది. అక్కడ సాహసించి నీటిలో మునిగి ఈదుకుంటూ [లోఈత] పది గజాలు వెళితే 20 గజాల విస్తీర్ణంకల బిలం వస్తుంది. అక్కడ బిలం పాయలుగ చీలుతుంది. కుడివైపు గల బిలం వివిధ ఖనిజాలతో చలువరాతికంటె తెల్లగా మెరుస్తూ ఉంటుంది. పై నుండి రాతి పలకలు

బిలములో శివలింగం దగ్గరకు అప్పుడప్పుడు ఫణిపై దివ్యకాంతులీనే నాగేంద్రుడు వస్తుంటాడు. ఆ కొండపైకి మరే యితర విషజంతువులుకాని, క్రూరమృగాలుకాని రావు. ఉత్తరాయణ పుణ్యకాల చివరి పర్వదినమైన 'తొలిఏకాదశి'నాడు యిక్కడ పెద్ద తిరునాల జరుగుతుంది. ఆ రోజు స్నానాల రేవు వరకు లైట్లు అమర్చుతారు. యాత్రికుల సౌకర్యార్థం రెండు చిన్న సత్రాలున్నాయి.


గుత్తికొండ బిలము తపోభూమి అనుటకు సందేహములేదు. దీని రహస్యం పూర్తిగ తెలిసిన వారు కూడ అందుబాటులో లేరు.


ప్రభుత్వం కనీసం ఒక మార్గాన్ని బిలం వరకు ఏర్పరచి అక్కడ ఒక విశ్రాంతి గృహము నిర్మిస్తే యాత్రికులకు సౌకర్యంగ ఉంటుంది.

— కెప్టెన్ షేక్ మౌలాలీ

# దోసకాయపప్పు

గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు






"పప్పురా పప్పు హాట్ హాట్ పప్పు కొత్తిమెర, కరివేపాకులతో ఘుమఘుమలాడే పప్పు! దోసకాయ పప్పు ఎవరికి, ఎవరికి నీకే, పెద్దదానా!"

"దోసకాయ పప్పా అమ్మా! వేస్తావా! ఏమిటో, ఇస్స్!"

"అదేమిటే, గోడకతుక్కుపోయావేమిటి! పప్పు చూస్తే నీరసం వచ్చేసిందా?"

"ఏం చెప్పనే అమ్మా, పీత బాధ పీతది! నా బాధ నాది! పైవాళ్ళు ఆర్చేదా తీర్చేదా! ఆ దోసగింజ చూడగానే నాకు ఆ షేపు క్వార్ట్జ్ వాచీ జ్ఞాపకమొచ్చేస్తోంది రోజూ మా ఫ్రెండు కాలేజీకి పెట్టుకొస్తుందే అమ్మా! సెంటర్ సెకండ్, పాయింటెడ్ హాండ్స్, రేడియం డయలూ, రోమన్ డిజిట్సూ, డే అండ్ డేటూ, స్టీలు ఫ్రేమున్నూ! చెయిన్ కూడా కత్తిలాంటి స్టీల్దేనే! ఇంపోర్టెడ్‌ది ఎంత బాగుంటుందో వాచీ! ముష్టి వెయ్యిపెట్టి ఒక్కటి, ఒక్కటంటే ఒక్కటి – ఈ సంక్రాంతికి కొనుక్కోలేకపోతున్నానుగదా! ఎందుకే న్యాకీ బతుకు అమ్మా!"

"ఆఁ, ఏం సూకిరాలే నా తల్లీ! వెయ్యి రూపాయలు ముష్టివైపోయాయా! ఇంతోటి కాలేజీ చదువునాటికే ఇహ వాచీ అమరదనే వైరాగ్యం వచ్చేసిందా! పోనీ ఓ పని చెయ్యి ఓ అయిదునెల్లు తిండి మానెయ్! కొనుక్కోవచ్చు! ఇంతకీ పప్పు వెయ్యనా?"

"పోవే, మనసిప్పి నీతో ఏం చెప్పుకున్నా శాపనార్థాలే! ఏదో దోసగింజ చూడగానే జ్ఞాపకం వచ్చిందిగదాని చెప్పానుగానీ ఉఁ, ఉఁ ఇంత పుట్టెడు దుఃఖంలో నా మొహానికి పప్పొహకటి కూడానా!"

"వెయ్యాలో వద్దో చెప్పుముందర తర్వాత తీరిగ్గా మొదట్నించీ ఏడుద్దూగాని! వాచీట వాచీ?"

*   *   *

"నీకే చిన్నదానా, పప్పు!"

"ఆగాగు ఆగవే! మరీ అమ్మా దోసగింజ షేపులో ప్లాస్టిక్ బుట్ట అల్లితే ఎట్లా ఉంటుందే? బుట్టకి కింద చువ్వల ఫ్రేము కూడా ఉంటే ఇంకా స్ట్రాంగ్‌గా ఉంటుంది కదూ? మంచి ఫ్రేమొకటి కొనుక్కోవాలి డబ్బివ్వవే"

"నాన్నగారి నడుగు నాదగ్గరెక్కడుంది! పప్పు కావాలా వద్దా?"

"అసలమ్మా, నా కెప్పట్నుంచో ఆ షేపంటే ఇష్టమే మర్చిపోయానేప్! అల్లికల్లో క్లాసులో నాకు ఫస్టు ప్రైజొచ్చింది తెల్సా! దోసగింజ షేపులోనే డిజైను అల్లాను"

"ఫస్టు ప్రైజా, సంతోషం!"

"అందుకే నా నోట్సులన్నీ అంచులు కట్ చేసి దోసగింజ షేపులోకి తెచ్చేసుకున్నాను పోస్టుకార్డును కూడా ఆ షేపుకు కట్‌చేసి మొన్న పోస్టులో పంపించానే అమ్మా దీపావళి గ్రీటింగ్సు సేఫ్‌గా వెళ్ళిపోయింది, పేర్లపాడు మా ఫ్రెండు ఒకటే కంగ్రాట్స్ అనుకో!"

"మంచిపని చేసావ్ త్రిభుజాకారంగా కూడా కట్‌చెయ్యి చదువూ బాగా వస్తుంది కంగ్రాట్సూ వస్తాయి ట్రంకాల్స్‌లో! ఇప్పుడు పప్పు మాటేమిటి?"

"అవునేవ్, త్రిభుజాకారంగానూ, మధ్యకాళీతో కంకణం ఆకారంగా – అంటే చిల్లుకానీ ఆకారంగా - నూ కూడా కట్ చెయ్యొచ్చుగదే! నా కింతవరకూ తట్టనేలేదు చూసావా! ఎంత

# దోసకాయ పప్పు

తెలివిగలవాళ్లకైనా ఒక్కోసారి ఇటువంటివి తట్టవనుకుంటాను!''

''ఆఁ, ఆఁ నన్నుకూడా కట్ చెయ్యొచ్చు నీ తెలివి మండిపోను!''

* * *

''పెద్దాడా, దోసకాయ పప్పురా! నీ కిష్టమని చేసాను''

''గింజలు తియ్యకుండానే పప్పు చేసేసావా! అయ్యయ్యో, ఎంత పని చేసావమ్మా! దోస గింజలు ఎంత పవిత్రమైనవో నీకు తెలీదా? సృష్టమ్మా, సృష్టి! అండపిండ బ్రహ్మాండా వృతమైన ఈ సృష్టిలో గోళాలూ, గ్రహాలూ అన్నీ ఒకదానిచుట్టూ ఒకటి గిరగిరా గిరగిరా గిరగిరా తిరుగుతున్నాయంటే ఆ తిరిగే మార్గాలు — అనగా ఆర్బిట్లు — అన్నీ ఇంచుమించు ఈ దోసగింజ షేపులోనే ఉంటాయమ్మా అట్లా కోపంగా చూస్తావేంటి, ఒట్టు నిజం! ఎందుకంటే ఈ మహత్తర సత్యాన్ని కనుక్కొంది నేనుకాదు కెప్లర్! ఆ మార్గాల్ని ఎలిప్స్‌లు— అంటే దీర్ఘవృత్తాలు — అంటారు ఒరే శిష్యా, దీర్ఘ వృత్తానికి ఎన్ని కేంద్రాలా? మాట్టాడ్డు జిడ్డు వెధవ! తెడ్డు షేపు బుర్రెప్పుడూ ఆలోచిస్తూనే ఉంటుంది! పోన్లేవే అమ్మా, ఆ యాతనేదో నేనే పడతాన్లే!''

''తెలుగు డిగ్రీదాన్ని, ఈ సోది నాకెందుకురా! నీ లెక్కల పాండిత్యం నాకేమర్థమవుతుంది? పప్పు మాట చెప్పు వెయ్యనా వద్దా!''

''ఆగవే, నీ దాహ పిచ్చిగోల! ఏం, రెడీయేనా, అంతా వినండి! దీర్ఘవృత్తానికి రెండు కేంద్రాలు అరటావు కాగితం మీద అయిదంగుళాల దూరంలో రెండు గుండుసూదులు నిటారుగా గట్టిగా గుచ్చు ఏం, ఎనిమిదంగుళాల దారం తీసుకొని దాని కొసలు ఈ సూదులికి కట్టు దారం లూజుగా ఉంటుంది కదా! పెన్సిలు ములుకు కాగితంమీద ఆనేట్టు చూసుకుంటూ ఆ ములుకుతోనే దారాన్ని సాగదీయి ములుకు దగ్గర కోణం ఏర్పడుతుంది కదా! ఆ దారాన్ని ములుకుతో అట్లా కోణంలా లాగిపట్టి ఉంచుతూనే ఆ ములుకుని కాగితం మీద ఎడమకీ కుడికీ కదుపుతూ కాగితంమీద గీత గియ్యి అదే దీర్ఘవృత్తం! అసలు టైకో బ్రాహే అన్నవాడు గ్రహాలన్నీ పరిపూర్ణ లక్షణాలు కలిగి ఉన్నాయనీ, అవన్నీ సూర్యుడి చుట్టూ వృత్తాకారాల్లో తిరుగు తుంటాయనే అన్నాడు అంగారక గ్రహాన్ని పరిశోధించి పరిశోధించి ఆ వాదనంతా శుద్ధ తప్పని నిరూపించాడు కెప్లర్ చాలా గ్రహాలు ఇంచుమించు ఈ దీర్ఘవృత్తాల మార్గాల్లో తిరుగుతుంటాయన్నాడు అనంత విశ్వంలోంచి ఎక్కడ్నుంచో దూసుకువచ్చి సౌర కుటుంబంలో ప్రవేశించి మళ్లిపోయే గోళాలు పరావలయ మార్గాల్లో- అంటే ఇంచుమించు అర్థ దీర్ఘవృత్త మార్గాల్లో—ప్రయాణిస్తాయని కూడా చెప్పాడు కెప్లర్ అసలు ఆరు అంశాలు క్షుణ్ణంగా పరిశీలిస్తేనేగాని ఒక గ్రహాన్ని గురించి పూర్తిగా గ్రహించినట్టు కాదుట! అన్నట్టు చంద్రుడిలో ఉన్న లేడిపిల్ల మచ్చ ఉందే అది మచ్చకాదేవ్! రాజమండ్రిలో ఉన్నప్పుడు కాలేజీ టెలిస్కోపులోంచి చూసానే అమ్మా! అక్కడి లోయలూ, పర్వతాలూ, బిలాలూ భలే కనిపించాయ్ నాకు ఆ బిలాలే మనకు మచ్చలాగా కనిపిస్తాయన్నమాట! అసలింతకీ దీర్ఘవృత్తం తాలూకు ఈ కేంద్రాల్ని కేంద్రాలనరు, ఈ దీర్ఘవృత్తం వృత్తమూకాదూ! దీని లక్షణాలే వేరు, వృత్తం లక్షణాలే వేరు! హాఁ హాఁ హాఁ హాఁ ''

''ఈ గిన్నె కిందపెట్టి ముందరిప్పుడు ఆ దీర్ఘవృత్తం గియ్యమంటావా నన్ను, లేకపోతే ఒక్కసారి సూర్యుడి చుట్టూ ఓ రౌండు తిరిగి రమ్మంటావా? నీ లెక్కలు చెక్కలయిపోను! పప్పు కావాలో వద్దో చెప్పమంటే ప్రాణం తీస్తున్నావు కదరా!''

* * *

''సువ్వురా చిన్నాడా, ఏ మూడ్ లో ఉన్నావు?''

''ఊఁ''

''పప్పు!''

''ఊఁ''

''వెయ్యనా వద్దా?''

''ఏం పప్పు, దోస పప్పు కదూ! ఆలోచిస్తున్నా, ఆలోచిస్తున్నా! దోస దోస ఆఁ ఒచ్చిందే, ఒచ్చిందే!''

''ఎప్పుడూ నీకిదొకరోగం! తిండి మధ్యలో వస్తూంటుంది!''

''అబ్బబ్బ ఇంత శ్రేష్ఠ సుత్తి అయిపోయావేమే నువ్వీమధ్య పద్యమే, దోసమీద అమోఘమైన పద్యం! చెప్పనా

దోసమటం చెరింగియు ను
దుందుడుకొప్పగ పెంచినారమీ మీసము

ఆహాఁ, కవిత్వమంటే తిరపతి వెంకటేశ్వర కవుల్దే కదే కవిత్వం అమ్మా! ద్రాక్షాపాకం!

## తాపత్రయం!

నేటి విద్యార్థులలో
చాలా మందికి —
మాతృభాషపై లేదు పెత్తనం
వేషానికి మాత్రం
లోటులేని తాపత్రయం!

—ఎన్.వి ఆర్. సత్యనారాయణమూర్తి

అన్నట్టు ఇంకో పద్యం ఉందేవ్, అసలు సిసలు దోసకాయ మీద పద్యం!

వేసవిని పప్పు చలువయు
కోసుక తినివేయవచ్చు కోరిక కల్గన్
భేషుగ పులుసులొ నిముడును
దోసల ఆవల్లు తినని దొరయొక దొరయా?

ఎందుకే అట్లా కోపంగా చూస్తావ్! గజేంద్రమోక్షం పద్యానికి పేరడీ చెప్పాననా? ఇది నా సొంతమేంకాదు ఎవరో కవీశ్వరుడిది అసలు ఈ సంక్రాంతి శుభసందర్భంలో నేనూ ఒకటి చెప్పేస్తే ఎట్లా ఉంటుందంటావ్? చిన్నదేనే, అచ్చంగా దోసమీదే కూడా! ఆశుపద్యం ఊఁ ఊఁ ''

''నా కొళ్లు మండుతోంది బొచ్చె నెత్తిన బోర్లించిపోతా!''

''ఆగాగు, ఖంగారుపడకు! అన్ని దానాల్లోకీ ప్రధానమైంది నిదానం! చాదస్తం ఒదిలెయ్! ఒస్తొంది కంద కంద కందం కందపద్యం

ఆఁ — వేసవిని పప్పు చలువయు — కోసుక తినివేయవచ్చు వడివడి పండున్ అయ్యయ్యో పాయె, పాయె యతి పాయె!— కోసుక తినివేయ వచ్చు ఉట్టిగ పండున్— హద్ది కధ

ఏం! భేషుగ పులుసులో ఇముడును— దోసల ఆవయిన లేని తావొక తావా ఛ ఛ బాగా పడలా! దోసల ఆవయినలేని తిండొక తిండా!... వెరీగుడ్, ఒచేసింది! అంతా వినండొహోయ్!

వేసవిని పప్పు చలువయు
కోసుక తినివేయవచ్చు ఉట్టిగ పండును
భేషుగ పులుసులొ ఇముడును
దోసల ఆవయిన లేని తిండొక తిండా!

ఒరే అన్నయ్యా, అక్కా చప్పట్లు కొట్టండర్రా! నేనే ఇంటి పెద్దల్లుణ్ణనుకొని తలా వో పొంటుపెట్టి మరీ చప్పట్లుకొట్టండి''

''కొడతా, నేను కొడతా ఈ గరిటతో ఈడ్చి కొడతా! వంటింట్లో అమ్మదగ్గర్రా మీ ప్రతాపాలు! పైగా నేను చాదస్తపుదాన్నా! మీ చదువులు సంతకెళ్ల?''

''ఏవండీ మీరయినా చెబుతారా, పప్పు కావాలో వద్దో?''

''చెబుతా, చెబుతా దోసకాయ పప్పన్నావు కదూ! అహో ఏం చెప్పాడండి తైత్తిరీయోపనిషత్తులో దోసని గురించి! పొలంలో నేలమీద బాగా పండిపడున్న దోసపండును ఊహించుకోమన్నాడు ముచ్చిక మంచి ఎవ్వరికీ చెప్పకుండా ఎప్పుడో ఆ పండుకాస్తా పుటుక్కున ఊడి ఊరుకుంటుంది గదా! అట్లాగే మానవుడు కూడా ఏ రోగమూ రొష్టూ లేకుండా ఈ సంసార బంధాలనించి అతి చులాగ్గా టుపుక్కున విడిపోయి భగవంతునిలో కలిసిపోవాల్ట అట్లాంటి గతికోసం మనం దేవుణ్ణి కోరుకోవాల్ట! అందుకు ఈ వయస్సునుంచే మనస్సును అదుపులో పెట్టుకోవాల్ట! ఎంత గొప్ప ప్రార్థనో విన్నావా?

# ఎవరెస్టు విజేత అయిన తొలి భారత వనిత బచేంద్రిపాల్

నేడు స్త్రీలు అనేక రంగాల్లో ముందంజ వేసి మగవాళ్ళకు దీటుగా నిలబడుతున్నారు. 'ముదితల్ నేర్వగరాని విద్య గలదే ముద్దార నేర్పింపగన్' అన్నట్లు అబలలు చేయలేరు అనుకున్న పనులుకూడా సాధించి పేరు తెచ్చుకుంటున్నారు.

ప్రపంచంలోకెల్లా ఎత్తయిన ఎవరెస్టు శిఖరాన్ని ఇటీవల ఒక భారత మహిళ అధిరోహించారు. ఆ విధంగా ఎవరెస్టును అధిరోహించిన ప్రథమ భారత మహిళ ఉత్తరప్రదేశ్‌కు చెందిన కుమారి బచేంద్రిపాల్. ఈమె ఎవరెస్టును అధిరోహించిన ప్రపంచ మహిళలలో ఐదవ వారయ్యారు.

ఎవరెస్టును అధిరోహించిన ప్రథమ మహిళ జపాన్‌కు చెందిన జాంకోథాబీ. ఈమె 1975 సం.లో ఎవరెస్టును అధిరోహించారు. తరువాత 1975 లోనే టిబెట్‌కు చెందిన ఫున్‌టాంగ్, 1978 లో పోలెండ్‌కు చెందిన వాండా రుక్జీవిట్జ్, 1979 లో జర్మన్‌కు చెందిన హన్నేలోస్మిడ్జ్ మొదలైన మహిళలు, ఎవరెస్టును అధిరోహించారు. 28 సం. వయసుగల కుమారి బచేంద్రిపాల్ ఇప్పటివరకు ఎవరెస్టును అధిరోహించిన మహిళలందరిలోకీ చిన్నవారు కావడం విశేషం

బచేంద్రిపాల్ మరి ఇద్దరు పర్వతారోహకులతో కలిసి ఎవరెస్టును అధిరోహించారు వీరు మౌంటెనీరింగ్ ఇన్‌స్పెక్టర్ లాతూ దోర్జీ నేపాలీ షేర్పా సర్దార్ అంగ్‌దోర్జీ వీరు ముగ్గురూ సౌత్‌కోల్ కాంప్ నుండి బయలుదేరి మే 23 వ తేదీ మధ్యాహ్నం గం 1 07 ని లకు 8 848మీ ఎత్తున్న ఎవరెస్టు శిఖరాగ్రాన్ని చేరుకున్నారు. మరొక భారతీయ పర్వతారోహక బృందం సభ్యుడు ఇండో – టిబెట్ బార్డర్ పోలీస్



కమాండెంట్ ఫునాం పాల్జర్ కూడా 15 ని.ల తర్వాత శిఖరాగ్రాన్ని చేరుకున్నారు వీరు సగరమాత అని పిలువబడే ఎవరెస్టు శిఖరంపై 43 ని లు గడిపారు.

కుమారి బచేంద్రిపాల్ ఉత్తర ప్రదేశ్‌లోని ఉత్తర కాశీలో ఆర్థిక శాస్త్రంలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు బచేంద్రిపాల్‌కు పర్వతారోహణపై ఆసక్తి మాత్రమే కాక అనుభవం కూడా వుంది 1981 సం లో నందాదేవి పర్వతాన్ని అధిరోహించిన కుమారి పాల్ హిమాలయాలలోని గరవాల్ కొండల శ్రేణిలో కూడా అధిరోహించారు అంతేకాక 6 672 మీ ఎత్తైన గంగోత్రి శిఖరాన్ని 5819 మీ ఎత్తైన మౌంట్ రుధుగైరాను కూడా అధిరోహించారు

మూడవ భారత పర్వతారోహక బృందంలో సభ్యురాలైన బచేంద్రిపాల్ కొద్దిరోజుల క్రితమే అవలాంచి (హిమపాతం) ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు. భారత పర్వతారోహక బృందంలోని 20 మంది సభ్యుల్లో ఏడుగురు మహిళలు ఉన్నారు. వీరిలో ఎవరెస్టు శిఖరాగ్రాన్ని చేరుకున్న ఏకైక మహిళ కుమారి బచేంద్రిపాల్ మాత్రమే.

ఎయిర్ ఇండియాకు చెందిన రీటా గోంబు అనే ఎయిర్ హోస్టెస్ శిఖరాన్ని చేరుకోవడానికి కొద్దిదూరంలోనే ఆమె ఆక్సిజన్ సిలిండర్‌లో లోపం ఏర్పడడం వలన వెనుకకు రావలసి వచ్చింది. కొన్ని అవాంతరాల వల్ల బృందంలోని ఇరవై మందిలో ముగ్గురు మాత్రమే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించారు. ఈ విధంగా బచేంద్రిపాల్ ఎవరెస్టును అధిరోహించడానికి పరోక్షంగా కారకుడైన బృంద నాయకుడు కల్నల్ కుల్లార్ అభినందనీయుడు.

కుమారి బచేంద్రిపాల్ విజయానికి ప్రధాని, రాష్ట్రపతి ఇతర ప్రముఖులు అభినందనలు తెల్పారు పత్రికలన్నీ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించాయి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వారు ఆమెకు రూ 50 000 బహుమతిగా ప్రకటించారు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు నిచ్చి సత్కరించింది

ప్రపంచంలోనే ఎత్తైనదని పేరుపొందిన ఎవరెస్టును అధిరోహించి పురుషాధిక్యతకల మన దేశంలో ఆడవాళ్ళు అబలలు కారు అని నిరూపించి భారతీయ మహిళలకు గర్వకారణమైన కుమారి బచేంద్రిపాల్ అభినందనీయురాలు

– నెల్లుట్ల రమాదేవి

---

ఈ సంక్రాంతి వంటి పర్వదినాల్లో ఇలాంటి మంచి ముక్కలు జ్ఞాపకం చేస్తున్నావు గదా, దోసపప్పు వండి ! సౌభాగ్యవతి భవ !

పప్పు వాలా వద్దా ?

చూడు అమ్మడూ వైరాగ్యమోదిద్దాక్ !

ఓర్నాయనో వీళ్ళంతా కలిసి నన్ను పిచ్చిదాన్ని చేసేస్తున్నారు దేవుడో ! నేనింక ఈ ఇంట్లో ఎట్లా బతికేదిరో తండ్రో ! లేవండి ఏ కాశీయో రామేశ్వరమో పోదాం ! అహహహ అక్కడకూడా మీరెందుకులెండీ ! వెదవపడ అందరూ నాకు జ్ఞానబోధ చేసే వాళ్ళే ! వాళ్ళ పిచ్చి నా కెక్కించే వాళ్ళే ! చదువులు ముదిరే పిచ్చే కాబోలు ! నేనెక్కడ భరించగలనమ్మా ఈ సామూహిక పిచ్చి ! ఛి ఛి ఇదిగ ఈ గిన్నె ఇక్కడ పారేసా, నెప్పక్కాపోలునా తండ్రీ పిల్లలూ తింటారో మానేస్తారో మీ ఇష్టం !

హుఁ నవ్వొకటి మనిషికి ! ఈ మనిషిని చూసి కదూ ఈ గాడిదలు ఆడిస్తున్నారు నన్ను ! నిత్తొ హెచ్చెస్తే చెట్టొహటా మొస్తుందా ?

* * *


ఈ ముద్దుగుడుపులూ, శాస్త్ర మీమాంసలూ సాహిత్య గర్చలూ నలుగురు పిల్లలూ భోజనాలకు కలిసినప్పుడే గదే ! పప్పుగిన్నె ముందరే ఎక్కనపెట్టి నువ్వు కూడా ఏవో రెండు అలంకారాలు ఉచ్చరించటంటే వాళ్ళ నోళ్ళ మూసేసేవాళ్ళు గదా ! పిల్లల స్థాయిలో వాళ్ళతో కలిసిపోయి గలగలా అల్లరి చేసెయ్యటం వాళ్ళ నవ్వుల్లో నవ్వు కలిపి పకపక లాడేయటం ఎల్లీ నథింగ్స్ మాట్లాడేయటం చాలా అవసరమే నేరిదానా ! ఇందువల్ల అపేక్షలు పెరుగుతా యి పిల్లల్లో ఒంటరితనం పోతుంది జెనరేషన్ గాప్ అంటారే అది తగ్గుతుంది

ఇటువంటి అవకాశాలు పిల్లలున్న దంపతులకి దేవుడిచ్చిన వరాలు ! ఈ పండక్కి నలుగురూ ఇంట్లో ఉన్నారు పై ఏడాది ఎవరెక్కడో ! రెక్కలొచ్చి ఏ పక్షిదోవన ఆ పక్షి ఎగిరిపోయాక ఇంట్లో ఈ వాతావరణం లేకపోయిందే అని పిలో నువ్వు కుమిలిపోతావు ! ఎన్నో సంక్రాంతులు సాదాసీదాగనే వెళ్ళిపోతాయి వెనక్కి వెనక్కి జ్ఞాపకాల పొరల్లోకెళ్ళి ఆ రోజులే మధురమండీ అంటావు ఏమిటో పిచ్చిమాలోకం !'

అంటు, నేనే పిచ్చిదాన్నన్న మాట !

అహఁ హఁ లోకం కూడా పిచ్చిదనే అంటున్నా !

ఆఁ !




## ( గత సంచిక తరువాయి )

"నందూ! ఆ "చైతన్య ప్రొడక్షన్స్" ప్రొడ్యూసర్‌కి నేను కాల్‌షీట్లిచ్చాను రాజేష్ కుదరదంటాడేమిటి? అయినా యిన్నాళ్లు ఎవ్వరూ లేక అతనిమీద ఆధారపడ్డావు ఇప్పుడిక అతనికంత హోల్డ్ యివ్వడం అనవసరం" కోపంగా అంటున్న చంద్రకాంత్ వంక నిస్సహాయంగా చూసింది నందిని

"ఎలారా? నన్నీ స్థితికి తెచ్చింది 'అతనే'నన్న విషయం మనం మరచిపోయినట్లు ప్రవర్తిస్తే బ్రతకనిస్తాడా? ఆ గొడవేదో అతన్నే చూసుకోనివ్వరదూ నీకెందుకు శ్రమ" జీవితం నేర్పిన పాఠం నందిని ఆలోచన్లకి పదును పెట్టి పరిస్థితి అవగాహన చేసుకొనే నేర్పు ప్రసాదించిన ఓర్పుతో నెమ్మదిగ అంది

"వాడేం! కట్టుకొన్న మొగుడా! నీమీద అధికారం చలాయించడానికి కష్టపడ్తుంది నువ్వు అనుభవిస్తోంది వాడూ, వాడి బంధువులు ఎంచక్కా ఈ డబ్బు పట్టుకెళ్లి అక్కడ పెళ్ళాం, పిల్లల్ని, తల్లితండ్రుల్ని పోషిస్తూ మేడలు కట్టుకొని స్థిరాస్తులు సంపాదించుకొంటున్నాడు నువ్విలా పిరికిదాన్లా పడున్నంతవరకు నీ పని యింతే! వాడి సంగతి నాకొదిలెయ్ చూస్తాను!" బుసలుకొడుతున్న అన్న వంక నిశితంగా చూసింది

"అన్నయ్యా! ఆ సొసయిటీలో ఆడపిల్లకి తాళిబొట్టు రక్షణనిస్తే ఈ ప్రపంచంలో మెడలో తాళి అధఃపాతాళానికి పోవడానికి ఉరితాడు అయిపోతుంది కనుక 'అది' లేదు అంచేత అతన్ని మొగుడు కాదంటే కాదంటే ఎలా కుదురుతుంది అతన్ని నమ్ముకొని వచ్చాను నాకీ దారి చూపించాడు ఆ దారిలోనే అతనూ నడుస్తున్నాడు ఇప్పుడు కాదంటే యిద్దరం ఊబిలో దిగిపోతాము నాకా మాత్రం ఆలోచనలేక యిలాపడి ఉండడంలేదు నువ్వేదో వచ్చావు నాకు కాస్త అండగా ఉన్నావు - ఆ సంతృప్తి మిగలనీ!" విసుగ్గా అంటున్న నందినిని చూసి ఏమనాలో తెలియక విసురుగా వెళ్లిపోయాడు కాంత్

"గుడ్ బేబీ! అలా ఉండాలి విశ్వాసమంటే అందుకే నువ్వంటే నా కిష్టం మీ అన్నకి అపుడపుడు యిలా కాస్త బుద్ధులు చెప్తుండు లేకపోతే విశాఖపట్టణం వీధులు పట్టిపోతాడని చెప్పు" విలాసంగా ఏపిల్ కొరుకుతూ అంటున్న రాజేష్‌ని చూసి నీరసంగా నవ్వింది నందిని

ఖాళీగా మిగిలిపోయిన నందిని ఒక్కర్తికి, ఆ గది చూస్తుంటే భయంవేసింది నటిగా పురోగమిస్తున్న నందినికి గడుస్తున్న రోజులు జీవితంలో క్రిందకు జార్చేస్తున్నాయి నాలుగైదు నెలల క్రితంవరకూ ఎంతో కొంత స్వేచ్ఛ, హాయి అనిపించిన ఈ జీవితం హఠాత్తుగా చంద్రకాంత్ రాకతో ప్రవాహంలో కొట్టుకుపోతున్న నావలా తయారయ్యింది అపుడే రాజేష్ పెళ్లి చేసుకోవడం ఆ సంఘటన ఇప్పటికీ కళ్ల ముందు ఉన్నట్లే ఉంటుంది తలచుకొంటే ఆ రోజు

షూటింగ్ నుండి తిరిగి వచ్చిన నందిని స్నానం చేసి, డాక్టరు సలహా ననుసరించి భోజనం, మందులు అన్నీ ముగించి బెడ్‌రూమ్‌లో కొచ్చేసరికి చేతులు చాస్తూ ఎదురుగా రాజేష్ ఎంతో హాయనిపించి ఆత్రంగా అక్కున చేరిపోయింది గుండెలపై పడుకోబెట్టుకొని తల నిమురుతూంటే 'అలాగే చచ్చిపోవాలనిపించిన' క్షణాల్లో "నందూ నీతో ఒక విషయం మాట్లాడదామని నెలరోజులుగా అనుకొంటున్నా కుదరడం లేదు ఈ రోజు చెప్తాను మరేం లేదు మా వాళ్లు నాకు సంబంధం నిశ్చయం చేసారు"

దెబ్బతిన్న దాన్లా చటుక్కున లేచి కూర్చుంది

"రాజేష్ ఏమంటున్నావ్ నువ్వు? నన్ను వదిలి పెళ్లి చేసుకొంటావా?"

"ఛ ఛ నిన్ను వదిలేయడమేమిటి? నిన్నెందుకు వదిలి పెట్టడం అది అదే ఇది ఇదే ఏదో మా వాళ్ళ తృప్తి కోసం నాకు పెళ్లయిపోందనుకో నీ ఫ్యూచర్ బాగుంటుంది నిన్ను 'పెళ్లి' చేసుకొని బందీని చెయ్యలేను అందుకే ఈ నిర్ణయానికొచ్చాను నువ్వు మరోలా భావించకు నిన్ను విడచి నేను బ్రతకగలనా? నందూ! సంఘం దృష్టిలో కాకపోయినా మనం దేవుని దృష్టిలో భార్యాభర్తలమే"

"ఆపు రాజేష్ – ఆపెయ్ మనం భార్యా భర్తలమా? ఆ మాట అనడానికీ అర్హత ఉండాలి అది యిద్దరికీ లేదు రోజుకొకడి దగ్గరకు పంపించే నిన్ను 'భర్త' అనుకోమంటావు నేనెంత ఫూల్‌ని నువ్వు పెళ్లి చేసుకొంటానంటే నేను ఆటంకపరచడమేమిటి నాకేం వాక్కు ఉందని మగాడివికదా! పాపం 'పెళ్లి' అంటూ చేసుకోకపోతే చిన్నతనం కదూ! నీకేం ఎలా ఆడినా చెల్లిపోతుంది సరే కానివ్వు"

ఎంత ఉద్రేకంతో లేచిందో తన స్థితి గుర్తువచ్చిన నందిని అంత నీర్సంగా పక్కమీద వాలిపోయింది

"సారీ నందూ పరిస్థితులిలా వస్తాయనుకోలేదు మనం కాకతాళీయంగా మద్రాసు రావడం, నువ్వు నటిగా మారడం, పెద్ద నటిగా స్థిరపడటం యివ్వన్ని లేకపోతే"

"కథలు చెప్పకు! ప్లీజ్ రాజేష్ ఒక మామూలు ఆడదానిగా అడుగుతున్నాను ఎపుడైనా నా స్థానం కొద్దిగా దిగజారాకన్నా నన్నో బిడ్డను కనడానికి పెర్మిషనివ్వు నేను ఒకరిముందు 'దేహి' అని నిలబడే అవకాశం రాకుండా చూడు అంతే నేను కోరుకునేది నా సంపాదనలో కొంత నా ముసలితనానికి దాచు మిగిలింది నువ్వేమైనా చేసుకో నాకెవరున్నారని, నువ్వు తప్ప రాజేష్ ఆ విషయంలో మాత్రం నా కన్యాయం చెయ్యకు నీకు దండం పెడతాను"

"ఛ ఛ ఏమిటీ కన్నీరు నందూ నా మీద అవిశ్వాసం పెంచుకొంటున్నావా? నీకెన్నడూ అన్యాయం చెయ్యను మొన్న ఆ టెక్స్‌టైల్స్ ఫర్మ్‌లో నీ పేరుతోనే షేర్ కొన్నాను"

**జరిగిన కథ – 6 :** చంద్రకాంత్ ఆరతితో గొడవపడి ఇల్లు విడిచి వెళ్లిపోతాడు దారి తప్పిన చంద్రకాంత్, నందిని ప్రవర్తనలకు కలత చెందుతుంది భైరవి తన ప్రేమికుడు రాజేష్‌తో నందిని వెళ్లిపోతుంది చంద్రకాంత్ ఆచూకీ తెలుసుకొని కలుసుకొన్న రాజాని అవమానించి, ఇక ఆ ఇంటికి తనకు సంబంధంలేదని చెపుతాడు కాలేజీలో తనవారిని గురించి చులకనగా మాట్లాడినవారి నోరు మూసేలా సమాధానం చెప్తుంది ఆరతి తనకి జాబ్ రాగానే తన వారికి తను చేయవలసిన సహాయం చేసి ఆరతిని వివాహం చేసుకొంటానని ధైర్యం చెప్పి వెళ్లిపోతాడు రాజా నందిని 'రాగిణి' పేరుతో సినిమాల్లో చేరుతుంది ఆరతి తన ఫ్రెండ్ లలిత తండ్రి సహాయంతో ఉద్యోగం సంపాదించుకొంటుంది

అంటూ దగ్గరకు లాక్కుంటే నిస్సత్తువుగా తడి ఆరిపోయిన పొడి కళ్లతో అతని మీద వాలిపోయింది ఆ వారం రోజులకే పెళ్లి ఘనంగా నందిని డబ్బు పెట్టి చేసుకున్నాడు

'పెళ్లికి సినిమా నటి వచ్చింది' అన్న గ్లామర్ కోసం నందినిని కూడా వెంటపెట్టుకు వెళ్లాడు నందిని పేరు మీద మరికొంత మంది సినిమా వాళ్లతో మొత్తానికి కళకళ్లాడిపోయింది పెళ్లి పందిరి ఆ విధంగా ఉన్న కాస్త ధైర్యము దిగజారిపోయాక చంద్రకాంత్ వచ్చాడు ఆ సమయంలో అతని రాక నందిని కెంతో ఓదార్పు నిచ్చింది ఆ ఓదార్పే తరువాత నిట్టూర్పుగా మారిపోయింది యిద్దరి మధ్య తోలుబొమ్మలా ఆడుతున్న తన స్థితికి తనే జాలిపడుతుంది యిపుడు యింట్లో ఈ నరకం కన్నా, ఈ వార్తలేవీ పైకి రాకుండా, విలేఖర్లకి పట్టుబడకుండా నటించవలసి రావడంతో నిజ జీవితం కూడా నటనలతోనే సాగిపోతోంది ''

''అమ్మా అభిమానులు వచ్చారట మిమ్మల్నొక్కసారి పైకి రమ్మంటున్నారు '' అన్న పిలుపుకి యిహలోకానికొచ్చి కెమెరా ముందుకు వెళ్తున్నంత శ్రద్ధగ తన పాత్ర గుర్తు చేసుకొంటూ పెదవులపై చిరునవ్వు అతికించుకొని పైకి వచ్చింది ప్రఖ్యాత నటీమణి 'రాగిణి'

* * *

''హలో ! మిస్ ఆరతి ఐ.యామ్ విశ్వనాథ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌ని మీరు మొన్న అప్పాయింట్ అయ్యారటగా ఆదీ బాస్‌కే లంచం లేకుండా ! హేట్సాఫ్ మిస్ '' అంటూ చేయందిస్తే–


''నమస్తే'' అంది చిన్నగా నవ్వుతూ ఆరతి

' బైదిబై కాంటీన్ కొస్తారా కాఫీకి నిజంగా మీలాంటి ఆడపిల్లలు కనీసం వందమంది కొక్కళ్లున్నా మరీ యిలా దిగజారే పరిస్థితి వచ్చి ఉండేది కాదండీ ' ''

''మీలాంటి మగవాళ్లున్నంతకాలం ఆడపిల్లల్కి రక్షణేదండి మరి !''

''యూ మీన్ ! నన్ను కలుపుతున్నారేమిటి ?'' ఆశ్చర్యం ఒలకబోస్తూ అన్నాడు

''మరేమిటండీ లేకపోతే నాతో మాట్లాడవలసిన అవసరం మీకేముందని యింత టైమ్ వేస్ట్ చేసారు ? ఏ చనువుందని కాఫీకి పిల్చారు ? ఇది అంతేనండీ విశ్వనాథ్‌గారూ ఆడపిల్లను చూస్తే ఏమిటో మతులు పోతుంటాయి పాపం ఆ స్క్రూ టైట్ చెయ్యడం ఆడపిల్లలు నేర్చుకొంటే సమస్యలుండవ్ !'' అంటున్న ఆరతిని తెల్లబోయి చూస్తుండిపోయాడు



# జీవన సరళిలో తీయని రవళి

అంతలో...

''సార్. డి.యమ్. గారు పిలుస్తున్నారు!'' అని ప్యూన్ చెప్పగానే–

''నమస్తే... వస్తానండీ!'' అంటూ అతి మర్యాదస్తుడై పోయిన అతన్ని చూస్తే నవ్వు వచ్చింది ఆరతికి.

''ఉద్యోగం కాదుగాని రకరకాల ఎక్స్‌పీరియన్స్ ఎదురవుతున్నాయ్ బాగుంది!'' అనుకొంటూ కాగితాలు మిషన్‌లో బిగించసాగింది ఆరతి.

బస్సుల్లోపడి ఉస్సురంటూ యింటికొచ్చిన ఆరతికి కాఫీతోపాటు రాజా వ్రాసిన ఉత్తరం అందివ్వగానే పూర్తి అలసట పోయి హుషారు వచ్చింది.

''పిచ్చిపిల్ల! తొందరగా పెళ్ళి చేసేసుకొంటే బాగుండును!'' ఉత్తరం పట్టుకొని చిన్నపిల్లలా పరుగెత్తి మేడమీదకు వెళ్తున్న కూతుర్ని చూస్తూ అనుకొంది భైరవి.

''రాణీ, నా హృదయ సామ్రాజ్ఞి,

నీ తీయని వలపు సిరాతో మనసు కాగితంమీద వ్రాసిన జాబు నిన్ను నా దగ్గరకు చేర్చి ఉక్కిరిబిక్కిరి చేసింది. ఇంత పెంకిపిల్లవు ఎట్లా జాబ్ చేస్తున్నావబ్బా! రతీ... నేనుకూడా నీకో గుడ్‌న్యూస్ చెప్పనా ఈ రోజు 1వ తేది కదా! ఐదవ తేదీ బొకారో ఎక్స్‌ప్రెస్‌లో 'టాటా' వెళ్తున్నాను ఇంటర్వ్యూకి. స్టేషన్‌కి వస్తావుగా తప్పక. నీ చిరునవ్వు బలంతో నేను బాగా ఆన్సర్ చేస్తాను. 'ఒకరోజు ముందు వచ్చి అక్కడినుండి వెళ్ళకూడదా ?' అంటావు నాకు తెలుసు. కానీ... రతీ నేను యిక్కడ ఒకరిమీద ఆధారపడి ఉన్నానన్న విషయం గుర్తుంచుకో! వాళ్ళ ప్రశ్నలకు సమాధానం చెప్పే ఓపిక లేదు నాకు. ఇక్కడ ట్రూ కాపీలు అవికూడా తీయించుకొని చూసుకోవాలి. అయినా జీవితమంతా కలసి ఉండబోయే మనకీ ఎడబాటులే కొండంత ఆశ పెంచుతుంటాయ్. అవునా ? రతీ ఇంటర్వ్యూ కాగానే తిరిగివస్తున్నపుడు తప్పక దిగుతాను. ఏ సమక్షంలో కబుర్లు చెప్తానన్న ఊహే కలము కదలనీకుండా చేస్తోంది. ఉండనామరి. నీకోసం స్టేషన్‌లో ఎదురు చూస్తుంటాను.

నీవాడు,

''రాజా''

''అరె ఈ రోజు నాలుగు అప్పుడే... అంటే 'రేపే' వస్తానన్నమాట. రాజా... మై స్వీట్ హార్ట్... రేపటివరకూ నిన్ను చూడ్డానికి ఆగాలంటే మనసు నిలువకున్నదే! ఎలా ? అమ్మో! అన్నట్లు రేపు ఆఫీసు ఎట్లా ? డి. యమ్. గార్ని పర్మిషన్ అడిగితే యిస్తారా ? ఏమో ? ఏది ఏమైనా రాజాని చూడకుండా ఉండగలదా ?...''

''అమ్మా ఆర్తీ... అర్తీ...'' తల్లి పిలుపుకి ఆలోచనలు చెల్లాచెదురైపోయాయి.

''ఏం చేస్తున్నావమ్మా... ఎప్పుడనగా వెళ్ళావో తెలుసా ? యింత సేపూ ఉత్తరం చదవడమే! అయినా ఈ చీకట్లో ఏం కనిపిస్తుందే!'' ఆప్యాయంగా విసుక్కొంటున్న తల్లి మాటలకు సిగ్గుపడిపోయింది ఆరతి.

''అమ్మా! రేపు రాజా ఇంటర్వ్యూకని 'టాటా' వెళ్తున్నాడట. స్టేషన్‌కి రమ్మని వ్రాసాడు. ఆఫీసునుండి పర్మిషన్ పెట్టి వెళ్తాను'' అంది స్నానంచేసి వచ్చాక.

''అలాగే! ఏం ఉద్యోగమమ్మా ? వచ్చేస్తుందా తప్పకుండా ? ఏదో ఆ దేవుని దయవల్ల అబ్బాయికా ఉద్యోగం అయిపోతే నీ పెళ్ళి చూసన్నా నా జన్మకో సాఫల్యం కలిగించుకొంటాను.'' కోటి కోర్కెలు గొంతులో సుడులు తిరుగుతుండగా అంటున్న తల్లిని జాలిగా చూసి అక్కడినుండి వెళ్ళిపోయింది ఆరతి.

ఆ రేయంతా కలత నిదురలోనే తెల్లవారింది. రోజూకన్నా త్వరగా తయారయి హుషారుగా వెళ్తున్న కూతుర్ని చూసి మనసారా నవ్వుకొంది భైరవి.

ఆఫీసుకొస్తూనే అక్కడ పెట్టి ఉన్న లెటర్స్ గబగబ టైప్ చెయ్యసాగింది; మాటిమాటికి స్టేషన్‌కి పరుగులు పెడుతున్న మనసుకి కళ్ళెం వేస్తూ. ఎలాగైతేనేం పదిన్నరకాగానే పర్మిషన్ లెటర్ పట్టుకొని డి.యమ్. దగ్గరకు వెళ్ళి, ఉత్సాహంగా తిరిగి వచ్చింది. ఎలా బస్ ఎక్కి స్టేషన్‌కొచ్చిందో తనకే తెలియలేదు. ఉత్తుంగ తరంగంలా ఉరకలు వేస్తున్న ఆనందం అణువణువునా వ్యాపించి సన్నని వణుకునిస్తోంది శరీరానికి. కళ్ళల్లోనుండి ఉద్విగ్నత తొణికిసలాడి కపోలాలను చెమరింపచేస్తున్నాది. ట్రెయిన్ వచ్చింది. తనువంత కనులుగా గాలిస్తుంటే ఆరడుగుల మనిషి పట్టుబడకేం చేస్తాడు. రష్‌లోంచి క్రిందకు దూకి దగ్గరగా వస్తున్న రాజాను చూస్తూ రెప్పవేయడం మరచిపోయింది. గులాబి రంగు ఆర్గండీ చీరతో విరబూసిన గులాబి గుత్తిలా ఉన్న ఆరతి రూపమే కనులలో, మనసులో ... అంతటా నిండిపోయి పరిసరాలే మరచిపోయాడు అతను.

''రతీ!'' అతిమెల్లగా, మత్తుగా, రాగరంజితమైన ఆ పిలుపు ఆమెను ఉన్మాదిని చేసింది ఒక్కక్షణం.

''రాజా!'' మాట్లాడలేని అశక్తత ఆమె గొంతులో.

మనసు, మనసు మాట్లాడుకొనే సమయంలో పెదవులతో పనేముంది కళ్ళతో తప్ప.

''రతీ! అత్తయ్య, మామయ్య ఎలా ఉన్నారు ?'' ప్రేమను, ఆకర్షణను జయించిన బాధ్యత అతని నోటివెంట మాటగా పలికింది. అక్కడినుండి అంతా మామూలే ... క్షేమసమాచారాలతో మొదలయి ట్రెయిన్ కదిలేవరకు ఎన్ని కబుర్లో ... కాలం తెలీని కబుర్లు. నవ్వులు.

ఇటీవల మచిలీపట్నం మహిళా సేవామండలి 44వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్ రచన, దర్శకత్వంలో ప్రదర్శించిన 'పతివ్రత' నాటికలో ఒక దృశ్యం. శ్రీమతులు ఉదయగిరి లక్ష్మి తాయారు, సువర్ణాకన్నన్, జంధ్యాల కిరణ్మయి చిత్రంలో ఉన్నారు.



కళ్లల్లో వెలుగులు ప్లాట్‌ఫారమ్ వెలుగుతో నింపేశారు అందరి కళ్లు ఆ యిద్దరిమీదే! యిద్దరు మనుష్యులు ఆనందంగ మనసారా నవ్వుకొంటే చూడలేని ఈ కుళ్లు లోకపు కల్మషం అంటనట్లు ఆరతి నవ్వుల రతనాలు రాల్చుతూనే ఉంది పట్టి పట్టిచూస్తూ వారి ముందు నుంచే పదిసార్లు తిరుగుతూ అసూయగా చూస్తున్న వాళ్లను మరింత ఏడిపించాలనిపించింది రాజాకి.

"ఎల్లుండి ఇంటర్వ్యూ అవగానే ట్రెయిన్ ఎక్కేసి అవతలనాడు నీ ఒడిలో విశ్రాంతి తీసుకుంటాను. ఓ. కే. డియర్. వెళ్లిరానా మరి "

"బెస్ట్ ఆఫ్ లక్ డియర్ ." ఆరతి మాటలు గొంతులోనే ఉండిపోయాయి, కళ్లు నీటితో నిండిపోయాయి అంతవరకు తన నవ్వులతో ప్లాటుఫారమ్ కళకళ్లాడించిన ఈ అమ్మాయి బేలమొహంలో నీళ్లు నిండిన కళ్లు చూసి అసూయపడిన వాళ్లు ఆనందించారు. ఆనందించిన వాళ్లు విచారించారు లోకం మరచినట్లు శిలలా నిలబడిపోయిన ఆరతిని దాటుకొంటూ ట్రెయిన్ ముందుకు సాగిపోయింది అణగారిన ఉత్సాహాన్ని బాధ్యత ఉసిగొల్పుతుంటే నెమ్మదిగ స్టేషన్ వెలుపలికి వచ్చి ఆఫీసుపోయే బస్సు ఎక్కింది ఆరతి.

సాయంత్రం వరకూ ఎట్లాగో గడిపి యింటికొచ్చి ఉస్సురంటూ మంచంమీద వాలిపోయింది తల్లి బలవంతంమీద కాస్త ఎంగిలి పడింది అలవాటుగా తల్లికి, తండ్రికి మందులివ్వలేదు. తండ్రితో కాస్సేపు కబుర్లు చెప్పలేదు. ఆ పిల్ల మనసు అర్థం చేసుకొన్నట్లు తన మందులు తను వేసుకొని భర్తకివ్వాల్సినవి యిచ్చేసింది భైరవి చాలా రాత్రి వరకూ ఆలోచనల్లో మునిగిపోయిన ఆరతితోపాటు మాధవరావుగారూ ఆడుకొంటూ కూర్చున్నారు ఒకటి రెండుసార్లు లైటు ఆర్పేయబోతే అడ్డుపడి పేచీ పెట్టేసరికి ఊరుకొని తను నిద్రలో కొరిగిపోయింది భైరవి నిద్ర మాత్రల మత్తులో ఆలోచనా భారంతో అలసిపోయిన ఆరతి పన్నెండు కొట్టడం విని బద్ధకంగా లేచి లైటార్పి తల్లి ప్రక్కన చోటు చేసుకొంది అలసిన మనసు, శరీరము చిత్రంగా నిద్రకు లొంగిపోయాయి

* * *

రెండు రోజుల్లో రాజా 'వస్తాడన్న' ఆలోచన నరనరాన్ని ఉత్తేజపరుస్తుంటే, హుషారుగా లేచి పళ్లు తోముకొని కాఫీ త్రాగుతూ తండ్రిని లేపడానికి వెళ్లింది ఆరతి ఆ గదిలో అడుగు పెట్టగానే అస్తవ్యస్తంగా పడున్న అతని తీరు చూసి, చేతిలో గ్లాసు క్రిందపెట్టి "నాన్నా నాన్నా" ఆత్రంగా పిలిచింది తట్టి లేపుతూ చల్లగా కొయ్యబారిన శరీరం చూసి అచేతనురాలైపోయి పిచ్చిగా కుదుపుతూ "నానా . నాన్నా" అంటూ గది దద్దరిల్లేలా అరుస్తుంటే ఆ అరుపులకు భైరవి వంటింట్లో నుండి వచ్చింది ఒక్కక్షణం అయోమయం తరువాత అర్థమైన నిజం ఆమె బాహ్యస్మృతిని పోగొట్టింది తెలివి తెచ్చుకొన్న దానిలా తండ్రిని వదిలి తల్లి దగ్గరకు పరుగెత్తి వచ్చి నీళ్లు చల్లి సేద దీర్చ సాగింది అక్కడి నుండే "రాధ గారూ" అంటూ కేకలు వేసేసరికి సకుటుంబంగా వచ్చిందామె . పరిస్థితి చూసి భాస్కరం గారు పాపం రంగంలో దిగి కార్యక్రమాన్ని చేతిలో తీసుకొన్నారు

ఒక్క క్షణంలో అంతా అయోమయమైపోయిన ఆరతి బుర్ర పని చేయడం మానేసింది మహారణ్యంలో చిక్కుకున్న లేగదూడలాగ, మంటలమధ్య అల్లల్లాడిపోతున్న పసిదానిలా వణికిపోతోంది ఆరతి భాస్కరంగారు అడుగుతున్న ప్రశ్నలకు ఏదో సమాధానం చెప్తుంది ఎడ్రసులు అడిగి తెలిసినంతమటుకు టెలిగ్రాయిలిచ్చారు లలిత, శర్మగారు వచ్చి భాస్కరంగారి బరువు తగ్గించి వాళ్లు భుజాలపై వేసుకొన్నారు ఏడవాలన్న ధ్యాసన్నా లేకుండా మాటమాటకీ తెలివి తప్పిపోతున్ని తల్లి ప్రక్కన శిలలా కూర్చుండి జరిగేదంతా చూస్తోంది ఆరతి సాయంత్రం వరకూ చూసి దహన సంస్కారం గావించేరు శర్మగారే

## విద్యుత్తులు పీల్చుకుంటూ

**డా॥ సి. నారాయణరెడ్డి**

ఇసకలో నడుస్తున్నావా
ఏవీ నీ పాద ముద్రలు ?
తుడుచుకుపోతూంది గాలి
మంటల్లో నడువు
మౌనం పగులుతుంది
బురదలో నడువు
పద్మం పలుకుతుంది
ఇదీ ఓ నడకేనా
అడుగులో అడుగును గతుక్కుంటూ
గొర్రెలూ నడుస్తాయి
బుర్రల్లో బుద్ధిని కుక్కుకుంటూ
వేసే ప్రతి అడుగు
దూసుకు పోవాలి
వెయ్యి విద్యుత్తులు పీల్చుకుంటూ


ఆరతి మనసులో అగ్ని పర్వతాలు బ్రద్దలౌతున్నాయి దిక్కులేనట్లు శర్మగారు దహనం చేయడం, పరాయివాళ్లంతా సహాయం చేయడం, అయిన వాళ్లొక్కళ్లు శవం వెనుక లేక పోవడం యివన్నీ గత వైభవం జ్ఞాపకాలు బేరీజు వేసుకొంటూ బ్రద్దలౌడానికి సిద్ధంగా ఉన్న అగ్నిపర్వతంలా ఉంది ఆరతి రాగలిగే వీలుండీ కూడా రాని చుట్టాలను, దిక్కులేనివాణ్ణి చేసిన అన్నయ్యను అందర్నీ శపిస్తూ కూర్చుంది లలితే లేకుంటే ఏమయ్యేదో ఆరతి అపుడపుడు తెలివి వచ్చి . "మీ నాన్నగారు లేచారా ?" అని అడుగుతున్న తల్లికి నిద్ర మాత్ర లిద్దామని వెతికింది అప్పుడు నిజంగా ఆరతి గుండె బ్రద్దలైపోయింది. ఖాళీగా తండ్రి మంచం దగ్గర పడున్న సీసాను చూసి

"లలితా !" అంటూ వెర్రికేక పెట్టింది ఆరతి

ఆ రాత్రికి అక్కడే ఉన్న లలిత 'ఏమిటే' అంటూ పరుగెత్తుకొచ్చింది.

"లలితా నాన్న మామూలుగా చచ్చిపోలేదే చూసావా నా అశ్రద్ధమూలంగా ఈ మాత్రలిక్కడ వదిలేసాను మతిలేని మనిషి అన్నీ మింగేసినట్లుంది ఇంతకుముందు ఒకటి రెండుసార్లు టేబ్‌లెట్స్ మరచిపోతే అలాగే వేసేసుకొన్నారు. నేనెంత పాపిష్టిదాన్ని లలితా నా ఆలోచనలే నావిగా చూసుకొన్నాను మందు వెయ్యడానికి బద్ధకించాను అమ్మ వేసి సీసా మర్చిపోయినట్లుంది నాకు నిష్కృతి ఉందా అసలు నాన్నా . నేనే చేజేతులా చంపేసాను చంపేశాను నాన్నా " బండబారిపోయిన ఆ గుండెలో కన్నీటి సెలయేళ్లు పొంగులెత్తుతున్నాయి అంతా విన్న లలిత అవాక్కయిపోయింది.

"పోన్లే ఏం చేస్తాం ? ఆయనకలా రాసిపెట్టి ఉంది చావు నువ్వు మాత్రం ఏంచేస్తావ్ ? ఈ మాట గట్టిగ అంటే యిపుడు పోలీసులు, కేసులు గొడవ ఆర్తి ఒక రకంగా యిది ఆయనకి విముక్తి ఎందుకు బాధపడతావు. " అంటూ అక్కున చేర్చుకొంది లలిత. మనసు తేలికపడేసరికి మసక వెలుగు వ్యాపిస్తు తెల్లవారబోతోంది




# జీవన సరళిలో తీయని రవళి

తీరిగ్గా దిగబడిన మేనత్తని, చిన్నాన్నలను, బావలను, మామయ్యలను చూస్తూ శివమెత్తిపోయింది ఆరతి.

"అత్తయ్యా, చిన్నాన్నా అందరికీ దయచేసి చేతులెత్తి దండం పెడుతున్నాను.తక్షణం నా యింటినుండి బయటికి నడవండి అన్నీ అయిపోయాయి దిక్కు మొక్కు లేనివాడిలా మా నాన్న ఊరివాళ్ల దయా దాక్షిణ్యాలమీద వెళ్లిపోయారు యింక మీ కందరికి ఒండిపెట్టే ఓపిక నాకులేదు. నా తల్లి పరిస్థితి బాగులేదు మాకెవ్వమా లేరు పొండి మీరంతా యింకా ఎందుకిక్కడ " ఉద్రేకంగా అరుస్తున్న ఆరతిని చిత్రంగా చూస్తుండిపోయారు అంతా అనుకోని ఈ హఠాత్పరిణామానికి తెల్లబోయారు సూటిగ గుండెల్లో గుచ్చుకొన్న ఆరతి మాటలకు తప్పు చేసినట్లు తలలు వంచుకొన్నారు

"టెలిగ్రాంలు అందొద్దు రావొద్దా " మేనత్త సాగదీసింది

"నిజం చెప్పండి అందరికీ కాకపోయినా కొందరికైనా సకాలంలో అందలేదూ 'ఎందుకులే ?' అని ఊరుకొన్నారు. వస్తే ఏం ఖర్చు పెట్టాలోనని తప్పించుకొన్నారు. యికెందుకు మాటలు నాకంతా తెలుసు అత్తయ్యా యింకా సంజాయిషీలెందుకు?" అంటున్న ఆరతిని చూస్తుంటే ఉక్రోషం వచ్చింది. ఆఫ్టరాల్ అందరికన్నా చిన్నపిల్ల యింత మంది పెద్దల్ని తప్పు వెదికి పట్టుకొని దులిపేస్తుంటే సహించే సంస్కారంలేని పెద్ద మనుషులు విసురుగా సంచీలు పట్టుకొని వెనుదిరిగారు. వరలక్ష్మమ్మ తిట్లు, శాపనార్థాలు పెడుతూ, ముక్కు చీదుతూ మెట్లు దిగింది ఈ గొడవ తెలియని భైరవి మత్తుగా పడుంది. అంతా చూసిన లలిత పరుగెత్తి వచ్చి—

"మంచి పని చేసావే! నూటికొక్కరు నీలాంటివాళ్లుంటే ఈ రాబందుల గొడవ ఉండదు ఏ కొంపకి." అంటూ సంతోషంతో కదిపేసింది విషాదంగా నవ్వుకొంది ఆరతి లలిత అభినందనకి. తల్లి పరిస్థితి బాగులేనందున డాక్టర్ని పిలిపించింది ఆ సాయంత్రం. డాక్టర్ని దిగబెట్టడానికి వచ్చిన ఆరతి గేటు తీసుకొని వస్తున్న రాజాని చూసి పరుగెత్తుకు వెళ్లి బల్లిలా అతుక్కుపోయింది.

"రతీ .. రతీ ఏమిటిది ? ఏమయ్యింది ?" అతని మాటలకు సమాధానంగా అచేతనమైన శరీరం జారిపోసాగింది లలిత లోపల్నుండి వచ్చి. యిద్దరూ సాయంపట్టి లోపలికి తీసుకువెళ్లారు. లలిత చెప్పింది విని షాక్ తిన్నట్లు అయిపోయాడు రాజా కాస్సేపటికి తెలివి వచ్చిన ఆరతి సన్నగా రోదించసాగింది

"రతీ ! లలిత నాకు అంతా చెప్పింది భగవంతుని చిత్తం మనం మార్చలేము కదా ! ఎలా జరగాలని ఉంటే అలా జరుగుతుంది మన చేతిలో ఏమిలేదు. అన్ని తెలిసిన నువ్వు యిలా బేలవైతే ఎలా ? యిపుడు అత్తయ్య పరిస్థితి చూసుకోవాలి. పోయినవారితో పోలేము, ఉన్నవారిని జాగ్రత్తగ కాపాడుకోవాలి ఏదీ. లే ముందు, అత్తయ్య సంగతి చూద్దాం " అంటూ బలవంతాన లేవదీసాడు.

" 'నందిని'కి టెలిగ్రాం యిప్పించావా ?" అడిగాడు.

"ఏదో తోచిన ఎడ్రస్ చెప్పాను. మరి అందుతుందో లేదో తెలియదు."


"సరే. . నేను ట్రైచేసి మరోసారి టెలిగ్రాం యిస్తాను. లేకపోతే లెటరన్నా వ్రాసేద్దాం. తెలియపరచడం మన ధర్మం కదా !" అంటూ భైరవి దగ్గరకు వెళ్లారు

భైరవి పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోసాగింది "నేను ఉండి రెండు రోజులు చూసుకొంటాలే, నువ్వు ఆఫీసుకు వెళ్లు" అని బలవంతాన బయలుదేరించాడు రాజా

"ఈ ఉద్యోగం ఎట్లా, ఎంత ధైర్యంగా సంపాదించానో రాజాతో చెప్దామని ఎన్ని కలలు కన్నాను ? ఒక్కసారిగా పరిస్థితి ఎంత తారుమారయిపోయింది అమ్మ పరిస్థితి ఎట్లా ఉంటుందో ? రాజా ఎన్నాళ్లుండిపోతాడు ? వాళ్ల వాళ్లూరుకుంటారా ? నేను ఆఫీసు ఎన్నిరోజులు మానేయగలను ? ఎవరినన్నా చూడాలి అమ్మ దగ్గర ఉండేందుకు. ఈ సమస్యలు ఎప్పటికి తీరేను " ఆలోచలానపుతూ బస్సెక్కింది ఆరతి

రెండురోజులుండి ఆరతికి ధైర్యం చెప్పి, నందిని ఎడ్రస్‌కో ఉత్తరం వ్రాసిపడేసి, లలితకి అప్పచెప్పి రాజా వెళ్లిపోయాడు

( ఇంకా వుంది )


"తలనొప్పికోసం ఎన్నో
వాడి చూశాను...
అయితే అత్యుత్తమంగా పనిచేసేది సారిడన్!"
ఒక్క బిళ్ల సారిడన్ వేసుకుంటే చాలు. మీ తలనొప్పి క్షణంలో వదిలి పోతుంది. కారణం, ఔషధ పరిశ్రమలో ప్రపంచ నేతలైన రోష్‌వారు పరిశోధించి రూపొందించిన అద్వితీయ ఔషధ సూత్రం సారిడన్‌లో ఉండడమే!
కనుక, ఈసారి మీకు తలనొప్పి వచ్చినప్పుడు గట్టి మందే వేసుకోండి. సారిడన్ తీసుకోండి.
Saridon
సారిడన్
ట్రేడ్‌మార్కు 'రోష్'
ఒక్కటి, నిజంగా పనిచేసేది.


# వ్యక్తిగతం



ప్రముఖ న్యాయవాదీ, భారతీయ జనతా పార్టీ నాయకుడూ అయిన శ్రీ రామ్ జఠమలానీ ఇటీవలే అకాలీ నాయకుడు సంత్ హర్చంద్ సింగ్ లోంగోవాల్ తరఫున న్యాయస్థానంలో వాదించటానికి ఉద్యుక్తులయ్యారు. దీనికి మరొక భాజపా నాయకుడు శ్రీ మదన్‌లాల్ ఖురానా అభ్యంతరం తెలిపారు శ్రీ జఠమలానీ తమ లోక్‌సభ స్థానానికీ, పార్టీ సభ్యత్వానికీ రాజీనామా ఇచ్చారు కాని, పార్టీ నాయకుడు శ్రీ వాజపేయి రాజీనామాని స్వీకరించలేదు వృత్తి వేరు, రాజకీయాలు వేరుఅని ఆయన అన్నారు. శ్రీ జఠమలానీ తమ రాజీనామాని ఉపసంహరించుకున్నారు ఇంతకీ శ్రీ జఠమలానీని వాదించటానికి కుదుర్చుకున్నది ఎవరు ? సంత్ లోంగోవాల్ కాదు ఆయన అనుచరులు అని చెప్పబడుతోంది తాము ఈ కేసు తీసుకొన్నది ఎందుకోకాదు హిందువులూ – సిక్కుల మధ్య సుహృద్భావాన్ని పెంచటానికి అని న్యాయవాది జఠమలానీ అంటున్నారు ...



మార్టినా నవ్రతిలోవా పారిస్‌లో జరిగిన ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ మహిళల సింగిల్స్ పోటీలలో క్రిస్ ఎవర్ట్ లాయిడ్‌పై సునాయాసంగా గెలిచి, వరుసగా నాలుగు పెద్ద ప్రపంచ పోటీలలో విజయాన్ని సాధించి గ్రాండ్ స్లామ్ పూర్తిచేసిన ఐదవవ్యక్తి అయింది చెకోస్లొవేకియాలో పుట్టి అమెరికాలో పెరిగిన ఈమె వయస్సు 27 సంవత్సరాలు




20-7-1984 శుక్ర వారం మొదలు 26-7-1984 గురు వారం వరకు

**మేషం** సరిసమానస్థులతో ఏదో విషయంలో పట్టింపు ఏర్పడతుంది చికాకు కనిపిస్తుంది ఎంత ప్రయత్నించినా చాల కాలంగా రాని ద్రవ్యం ఈ వారం చేతికందే అవకాశమున్నది స్త్రీలకు నూతనాంశాలు గ్రహింపునకు రావటం, ఉద్యోగమందు మార్పు కనివించటం గ్రహింపగలరు

**వృషభం** ఆలోచనలు పలిస్తాయి మీతో కలిసి మెలిసియున్న వారి సహాయ సంపత్తులు అమరుతాయి విద్యా విషయంలో కొంత పెంపు కనిపిస్తుంది వ్యాపారం సలక్షణంగా సాగిపోతుంది స్త్రీలకు ఆదాయంలో లోటు రాదు అప్త మిత్ర సహాయం చేకూరుతుంది

**మిదునం** ఇంట శుభ కార్యం జరిగే సూచన ఉన్నది ఉద్యోగమందు ఒక మెట్టు పైకి ఎక్కగల సోమతు లబించగలదు చలన చిత్ర నిర్మాణమందు ప్రశాంతత, హాయి చిక్కుతుంది నూతనాంశాలు గ్రహింపునకు రాగలవు స్త్రీలకు ఆశించిన ప్రమోషన్ లబిస్తుంది, ధనలబ్ధికి అవకాశం ఏర్పడుతుంది

**కర్కాటకం** మిత్రులతోనో, సహ బాగస్థులతోనో, పని పాటలు చేసికొనే వారితోనో తగాదాలు రాగల సూచనలున్నవి వ్యాపారంలో కూడా ఎగుడు దిగుడు పరిస్థితులు ఏర్పడే అవకాశమున్నది వృత్తియందుపెంపు కనిపిస్తుంది స్త్రీలకు కొందరకు యాత్ర పలం దక్కటం, కొందరకు ప్రయాణాలుండటం గమనించగలరు

**సింహం** వృత్తి యందు అదికాదాయం చేకూరగల వారం మాటకు విలువ పెరుగుతుంది అయిన వారితో మాట పట్టింపులు తగాదాలు ఉండవచ్చు మీ ప్రతిబ రాణించే అవకాశాలు అన్ని రంగాలలో ఉండగలవు చాల మందికి చిర కాలంగా ఉన్న ఆస్థి సంబందమైన కోరిక నెరవేరుతుంది స్త్రీలకు వైజ్ఞానికంగాపెంపగల వారం

**కన్య** వ్యవహారానుకూల్యత గల వారం చాల మందికి వ్యాపార రీత్యా గాని వ్యవహార రీత్యాగాని ఉన్న కోరికలు నెరవేరగల సూచనలుంటాయి ప్రజా రంగంలో మీ మాటకు విలువ పెరుగుతుంది వ్యాపారంలో నూతన మార్గాన్ని అవలంబింపగలరని కొందరి విషయంలో చెప్పవచ్చు స్త్రీలకు వస్తు వాహన సేకరణ, దూరబంధువుల రాక మిత్ర గోష్ఠి చెప్పదగిన అంశాలు

**తుల** ఒకటి రెండు విషయాలలో మీ మాట నెగ్గి తీరుతుంది చాల మందికి దూర దేశ ప్రయాణంగాని, విదేశ ప్రయాణంగాని చెప్పదగిన అంశం మిత్ర సహాయం లభ్యం కావటం ఒక విశేషం స్త్రీలకు అవసరానికి దనం అందటం అప్పులు తీర్చుకొనే నైపుణ్యం లబించటం గమనింపదగిన అంశాలు

**వృశ్చికం** వ్యాపారానుకూలత, అధిక రాబడికి అవకాశం విలువగల వస్తు సేకరణకు అవకాశం ప్రయాణావకాశం లభ్యం కాగలదని గ్రహించాలి చాల మంది వినోద కార్యక్రమాలలో పాల్గొనే అవకాశమున్నది స్త్రీలకు నూతనాంశాలు గ్రహించటం, నూతనోద్యోగ ప్రాప్తికి అవకాశం గల వారం

**ధనుస్సు** ఒకటి రెండు రంగాలలో మీ స్థితి పెరుగుతుంది వ్యాపారంలో నూతన మార్గం అవలంబించే అవకాశమున్నది చాల మందికి ప్రయాణం చెప్పదగిన ముఖ్యాంశం అప్రయత్నంగా దనాదాయం కొందరకు లభ్యం కాగలదు స్త్రీలకు వస్తు వాహన సేకరణ, నూతన వస్త్ర సేకరణ

**మకరం** నల్లని వస్తు విక్రయంలో చాల మందికి అనుకూలత చెప్పదగిన అంశం అప్రయత్నంగా మీ స్థితి యందు పెంపు కనిపిస్తుంది దూర బంధువులు యింటికి రాగలరు శుబ కార్యం నిమిత్తంగా బాగా ఖర్చు చేయగలుగుతారు స్త్రీలకు స్థితి యందు మార్పు, ఉద్యోగమందు మార్పు చెప్పదగిన అంశాలు

**కుంభం** ఆదాయంలో అభివృద్ధి, వ్యాపారమందు కూడ వృద్ధి, దూర ప్రాంతాల నుండి బంధు మిత్రులు యింటికి రాగలుగుట గ్రహింపగలరు ఉద్యోగ మందు, రచనా విదానమందు, లలిత కళల యందు మీకు ప్రావీణ్యముంటే సదవకాశాలు లభ్యం కాగలవని గ్రహింప నున్నారు ధనలబ్ధికి అవకాశమున్నది స్త్రీలకు సర్వ రంగాలలో ఆశయ సిద్ధి, వృత్తియందబివృద్ధి

**మీనం** ఆహార విహారాలందు జాగరూకత అవసరం వ్యవసాయపు పనులు సానుకూలమవుతాయి ఇంట గాని ప్రయాణ సమయమందుగాని డబ్బు గాని, ముఖ్య కాగితాలు గాని పోగొట్టుకొంటారేమో జాగ్రత్త! ప్రమాద సూచన కూడ గల వారం స్త్రీలకు గాయనీ గాయకులకు నాట్య కోవిదులకు, రచయితలకు చక్కని అవకాశాలుంటాయి

–విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి

# రాధా మాధవీయం

సింహం




"రా ! అమ్మా రా!"

పరంధామయ్యగారు కూతుర్ని సాదరంగా ఆ గదిలోకి తీసుకువచ్చారు

రాధ పాలపిట్టరంగు కొత్తచీర కట్టుకుని మెళ్ళో నెక్లెసు తళతళ లాడుతూ వుండగా, సిగలో పువ్వులు ఘుమఘుమలాడుతూ వుండగా ఒక ప్రక్క తల్లి ఇంకో ప్రక్క తండ్రి నెమ్మదిగా నడిపించుకు రాగా తలవొంచుకుని వచ్చి అక్కడున్న చాపమీద కూర్చుంది ఆ చాపమీద ఇంకా ఇద్దరు ముగ్గురు ఆడవాళ్ళు కూర్చుని వున్నారు.

ఎంత చదువుకున్నా సాంప్రదాయకమైన కుటుంబంనుండి వచ్చిన రాధ తన పెళ్ళిచూపుల సందర్భంగా నలుగురిలో తలెత్తుకుని కూర్చోలేక పోయింది

రాధకి ఎదురుగా సోఫామీద ఒక ముసలాయన, వయసు అరవైదాకా వుండొచ్చు, కూర్చుని వున్నాడు అతని ప్రక్కన పెళ్ళికొడుకు ఫుల్ సూటులో కూర్చుని వున్నాడు పెళ్ళి కొడుకు ప్రక్కనవున్న మరో సోఫాలో అతని స్నేహితుడు కిరణ్ కూర్చొని వున్నాడు కిరణ్ కెదురుగా వున్న సోఫాలో పరంధామయ్యగారు పైమీద కండువా సర్దుకుంటూ వినయంగా కూర్చొని వున్నారు

గతంలో ఆయన కాలేజీ ప్రిన్సిపాల్‌గా చేస్తున్నప్పుడు చాలామందికి చాలారకాల పరీక్షలు నిర్వహించారు కాని ఇప్పుడాయనే ఒక పరీక్ష నెదుర్కోబోతున్నారు తన గారాల పట్టి రాధకి ఈ పెళ్ళయిపోతే అతని గుండెలమీద భారం దిగిపోతుంది. ఎందుకంటే అతనికి ముగ్గురాడ పిల్లలు. పెద్దవాళ్ళిద్దరికీ తను వుద్యోగం చేస్తున్న సమయంలోనే పెళ్ళిళ్ళు చేసి పంపించేసారు. తన అంతస్తుకు తగ్గట్లుగా కలిగిన వాళ్ళ ఇళ్ళల్లోనే పడేసారు పెద్దాడ పిల్లలిద్దర్నీ. ఆ తరువాత వాడు నారాయణ.

నారాయణ విషయంలో ఆయన నమ్మకాలు ఆచారాలు దెబ్బతిన్నాయి

చిన్నప్పట్నుండి పరువు, మర్యాద, సాంప్రదాయం గల కుటుంబంలో పుట్టి పెరిగిన పరంధామయ్యగారికి తన జీవిత కాలంలో వాటికి భంగం కలిగితే సహించలేని మనస్తత్వం ఏర్పడింది.

బయట ప్రపంచంలో ఆయన ఛాందసుడిగా పేరుపడ్డారు.

ఇప్పటికీ ఆయన మూడు పూట్లా సంధ్యా వందనం చేస్తారు పగలూ రాత్రీ కూడా మడి పంచ కట్టుకునే భోం చేస్తారు ఒక్కగానొక్క కొడుకు నారాయణ కూడా అలాగే చెయ్యాలనీ ఆంక్షలు పెట్టేవారు. వయసు పెరుగుతున్న కొద్దీ నారాయణ ఆ చాదస్తాలకి విసుక్కొనేవాడు

చదువు పూర్తయాక చెప్పా పెట్టకుండా



కిన్నెర ఆర్ట్ థియేటర్స్ (హైదరాబాదు) వారు ఏర్పాటుచేసిన శ్రీశ్రీ ప్రథమ వర్ధంతి సభలో శ్రీశ్రీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న సినీ నిర్మాత శ్రీ యం యస్ రెడ్డి.

ఒక రోజు మరో కులం అమ్మాయిని పెళ్ళి చేసుకుని దిగబడ్డాడు నారాయణ

నిప్పుల మీద గుగ్గిలం జల్లినట్లు భగ్గుమన్నారు పరంధామయ్యగారు

మొదటిసారిగా జీవితంలో విపరీతమయిన కోపం వచ్చింది పరంధామయ్యగారికి

కాని చెట్టంత కొడుకుని ఏమనలేక ఒక్కగానొక్క కొడుకని కూడా ఆలోచించకుండా ఇంట్లోంచి తరిమేసారు తను బ్రతికుండగా కులభ్రష్టత్వం సహించ లేనన్నారు తన కొడుకు చచ్చిపోయాడనుకున్నారు గుండె రాయి చేసుకున్నారు

ఆ తరువాత పరంధామయ్యగారు రిటైరయారు

అప్పటికి రాధ గియ్యెస్సిలోకి వచ్చింది

కాలేజిలో చేరిన రాధ కూడా ఎవరో అబ్బాయితో తిరుగుతోందని చూచాయగా వార్తలందేయి పరంధామయ్యగారికి

ఆయన గుండెల్లో గునపం దిగినట్లయింది కొడుకలా చేసాడు. తన గారాల కూతురు కూడా తనను మోసం చేస్తుందా! ఏమో!!

అయినా ఆయనకి అంతకు మించిన వివరాలు రాధ విషయంలో దొరకలేదు. అయినా ఒక కన్ను రాధ మీద వేసే వుంచేరాయన. కానీ రాధ ప్రవర్తనలో ఎక్కడా ఆయనకి ఏ విధమైన అనుమానం కలగలేదు

అయినా ఎందుకైనా మంచిదని రాధకి తొందరగా పెళ్లి చేసేయ్యాలని వేగిరపడసాగారాయన,

# రాధా మాధవీయం

రెండేళ్ళ నుండి ప్రయత్నిస్తూ వుంటే ఇంత కాలానికి మంచి సంబంధం దొరికింది

పెళ్లికొడుకు కృష్ణ బాగా చదువుకున్నవాడు. ఏదో పెద్ద ఫరమ్‌లో ఆఫీసరుద్యోగం చేస్తున్నాడు పెళ్లికొడుకు తండ్రి చలపతిరావు పరంధామయ్యగారి బాల్యస్నేహితుడు. అంతస్తు హోదాలో పరంధామయ్యగారికి తగినవాడు. కులం గోత్రం మాటా మంతీ అన్నీ కలిసాయి — ఈ సంబంధం సెటిలయిపోతే చాలని మనసులోనే వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంటున్నారు పరంధామయ్యగారు

"అమ్మా! ఓసారి తలెత్తి చూడమ్మా!"

పెళ్లి వారికి తన కూతురి అందమైన ముఖం కనబడాలని కాబోలు తలెత్తమన్నారు పరంధామయ్యగారు

"ఎందుకురా పరం? అమ్మాయిని ఇబ్బంది పెడతావు! నీ కూతుర్ని మేము వేరే చూడాలా!"

ఆత్మీయత ధ్వనించింది చలపతిరావుగారి గొంతుకలో

రాధ నెమ్మదిగా తలెత్తి చూసింది, అదే సమయానికి పెళ్ళికొడుకు కృష్ణ కూడా రాధని చూసేడు

ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.

కృష్ణని చూసిన రాధ గతుక్కుమంది

గుండె వేగంగా కొట్టుకుంది మొహం అంతా చెమటలు పట్టేసింది గొంతులో ఏదో అడ్డం పడినట్లయింది

ఎవరితను?

నిజంగా చలపతిరావు గారబ్బాయ్ కృష్ణేనా! లేకపోతే పిరికితనంతో తననుండి పారిపోయిన మాధవా!

## స్త్రీ హృదయం

యుగయుగాలుగా
బాధలు సహిస్తూ సహిస్తూ—
తర తరాలుగా
కష్టాలు పడుతూ పడుతూ —
కఠిన శిలగా మారిపోయింది
స్త్రీ హృదయం!
కాని—
అంతటి కఠిన శిలమూ
వెన్నలా కరిగించడానికి —
ఓ చిరు ప్రేమజల్లు
చాలు!

— కోనే నాగవెంకటఆంజనేయులు.

అవును ఇతను మాధవ్ కాదు ఇతను మాధవ్‌కాడని ఆ చిరునవ్వే చెబుతోంది. మాధవ్ నవ్వినంత చక్కగా సమ్మోహనకరంగా నవ్వేవాళ్లు ఈ భూమ్మీదే వుండరేమో!

మరి ఆ పోలిక!!

ముమ్మూర్తులా మాధవ్‌లాగే వున్నాడే!!

తికమక పడిపోసాగింది రాధ.

"జానకీ! అమ్మాయిని లోపలికి తీసుకెళ్ళు"

భార్యకి చెప్పేసి పరంధామయ్యగారు పెళ్ళివారితో మాటలకి దిగేరు

గదిలో కొచ్చేసిన రాధకి కాస్త ఊపిరి తీసుకోడానికి అవకాశం దొరికింది

ఎంతాశ్చర్యం?!

తన మాధవ్‌కి ఈ కృష్ణకి ఎంత దగ్గర పోలికలున్నాయి!?

పక్కన చలపతిరావుగారు వారి కుటుంబం లేకపోతే తను కృష్ణని చూసి మాధవే ననుకుని పొరబడి వుండేది!

మాధవ్!!

రాధ మనసు గతాన్ని నెమరువేసింది

* * *

"మాధవ్! మనిద్దరివీ కులాలు వేరు. మన పెళ్ళికి మా నాన్నగారు చస్తే ఒప్పుకోరు"

"అయితే ఏం చేద్దాం?"

"చేసేదేముంది? మా అన్నయ్యలాగే మనంకూడా చెప్పపెట్టకుండా ఏ గుళ్ళోనో పెళ్ళి చేసేసుకోవడం, ఇక్కడినుండి ఎగిరిపోవడం."

"వద్దు రాధా! నువ్వంత సాహసం చెయ్యగలవేమోకాని నేనంత ధైర్యం చెయ్యలేను. మనిద్దరిదీ ఒకే కులం కాకపోవచ్చు. నిన్ను నేను లేవదీసుకువెళ్తే నా కులంలో వున్న నా చెల్లెలికి పెళ్ళవదు అంతేగాదు, నాకు ఇంకా స్థిరమైన ఉద్యోగం లేదు నా కుటుంబాన్ని పోషించుకోడానికే నాకు గగనమైపోతోంది కలిగిన ఇంట్లోంచి వచ్చిన నిన్ను ఏ లోటూ లేకుండా చూసుకోవాలంటే నాకు ఏదైనా మంచి ఉద్యోగం దొరకాలి ఈలోగా నా చెల్లెలి పెళ్ళవ్వాలి. అంతదాకా మనం ఆగాలి తప్పదు"

ఆ మాటలకి నీరుగారిపోయింది రాధ

"ఈ మాటలు చెప్పడానికా నన్ను ప్రేమించానన్నావు అంత ధైర్యంలేనివాడివి నా వెంట ఎందుకు పడ్డావు? నన్నెందుకు ఆశపెట్టావు?"

ఆవేశపడిపోయింది రాధ

"ఆవేశం కాదు రాధా! వాస్తవాన్ని కాస్త ఆలోచించు నిన్ను ఈపళంగా పెళ్ళి చేసుకుంటే నా కుటుంబంలో వచ్చే ఇబ్బందులు చెప్పాను అలాగే మీ కుటుంబంలో కూడా మీ నాన్నగారు సాంప్రదాయం, ఆచారాలు పాటించే మనిషి, ఇంత హఠాత్తుగా మనం పెళ్ళి చేసుకున్నామని తెలిస్తే ఆయన గుండె ఆగిపోవచ్చు అందుకని మనం కొంతకాలం ఓపిక పడదాం ఈలోగా అన్నీ సర్దుకుంటాయి మీ నాన్నగారికి కూడా

నచ్చజెప్పవచ్చు అంతగా కాదూకూడదూ అంటే ఈ నిర్ణయాన్ని ఆవేళే అమలు చేద్దాం ఏమంటావు ?''

ఆ మాటలు విన్న రాధకు రోషంతో ముఖం ఎరుపెక్కింది .

''ఛ ! ఈ నీతి వాక్యాలు చెప్పడానికా ఇన్నాళ్ళూ ప్రేమించానని నావెంటపడ్డావు నీకులం పేరు చెబితే మా నాన్నగారు చస్తే ఒప్పుకోరు. ఏనాటికైనా మనం సాహసం చెయ్యక తప్పదు. రోజుకొకరు పెళ్ళిచూపుల కొస్తున్నారు. వాళ్ళ ముందు కూర్చోలేక సిగ్గుతో చస్తున్నాను. పోనీ ఉన్న విషయం మా నాన్నగారికి చెబుదామన్నా అది విని అర్థం చేసుకునేటంత విశాల హృదయం ఆయనకి లేదు పైగా వెంటనే ఎవడో ఒకడ్ని తెచ్చి నా మెళ్ళో ఆ మూడుముళ్ళూ వేయించేస్తారు అందుకనే సిగ్గువిడిచి నీతో వచ్చేస్తానని చెప్పేను. కానీ నువ్వింత పిరికివాడివను కోలేదు. నీకు వారం రోజులు గడువిస్తున్నాను. వచ్చేవారం ఇదే టైముకి ఇక్కడికి వస్తాను నువ్విక్కడికివచ్చి నన్ను స్వీకరించేవో సరేసరి లేదా నీకూ,నాకూ సరి ''

చరచరా నాగుపాములా నడుచుకు వెళ్ళిపోయింది రాధ.

అవనతవదనుడై ఆలోచిస్తూ చాలాసేపు ఆ పార్కులోనే వుండిపోయాడు మాధవ్

మరుసటి వారం –

అదే టైముకి అదే పార్కుకి మాధవ్ కోసం వెళ్ళింది రాధ చాలాసేపు ఎదురు చూసింది

కానీ అతను రాలేదు

''పిరికి గొడ్డు'' కసిగా తిట్టుకుంది రాధ

కానీ ప్రేమించిన మనసు అతనితో తెగ తెంపులు చేసుకోడానికి ఒప్పుకోలేదు ఉండబట్ట లేక అతని ఆఫీసుకు వెళ్ళి కనుక్కుంది మాధవ్ కేదో మంచి ఉద్యోగం వచ్చి మరో వూరు వెళ్ళిపోయాడని చెప్పారు అక్కడి వాళ్ళు.

ఆ వార్త విన్న రాధ ఉస్సురని కూలబడి పోయింది.

ఎంత పని చేసేడు మాధవ్?

ఒట్టి పిరికివాడే కాదు మోసగాడు కూడానా?

అలా అనుకోవడానికి మనసొప్పడం లేదు.

అతనికోసం మరో మూడు నెలలు ఎదురు చూసింది. అతను రాలేదు అతని వద్దనుండి ఎటువంటి జాబు కూడా రాలేదు

ఇంతలో పరంధామయ్య గారు సంబంధాలు చూడ్డం ఎక్కువ చేశారు

* * *

ఇదిగో ఇప్పుడొచ్చిన సంబంధం పరంధామయ్య దంపతులకు బాగా నచ్చిన సంబంధం

రాధ మరి ఆలోచించదలచుకోలేదు. తన మనసు ఏనాడో పరాధీనమయిపోయింది. పెళ్ళి తన శరీరానికే జరుగుతుంది. ఈ పెళ్ళి తన తల్లిదండ్రులను సంతోష పెట్టడానికి చేసుకుంటుంది ఆ మాటలే తన డైరీలో రాసుకుంది.

ఆ మాటలనే మరో విధంగా తండ్రికి చెప్పింది.

అందులోని రాధ అంగీకారమే ఆ తండ్రికి అర్థమయింది

పెళ్ళి సశాస్త్రీయంగా జరిగిపోయింది.

పెళ్ళి తంతు జరుగుతున్నంతసేపూ పెళ్ళి కొడుకు ఏదో నెపంతో రాధని తాకుతూనే వున్నాడు. అయినా రాధలో ఎటువంటి స్పందనా కలుగలేదు.

అది రాధ తొలిరేయి

ప్రతి కన్నెకూ పండగ రోజైన ఆ తొలి రేయి రాధకి మాత్రం నిస్సారంగా కనిపించింది.

మనసు లేని రాధ ఇప్పుడు కృష్ణ భార్య

తను మనసు లేని రాయినని తన భర్తకి చెప్పడం భావ్యమనిపించింది రాధకి

గదిలో పట్టెమంచంమీద దిండుకానుకుని ఒక్కపక్కగా వాలి కూర్చున్నాడు కృష్ణ.

ప్రక్కనే బల్లమీద పెట్టిన అగరొత్తుల వాసన గదంతా వ్యాపించింది.

పైన సీలింగు ఫ్యాను చప్పుడు చెయ్యకుండా తిరుగుతోంది

రాధ రెండడుగులు ముందుకువేసి కృష్ణకి అభిముఖంగా తలవంచుకుని నిలబడింది

''ఏమిటి'' అన్నట్లుగా చూసేడు కృష్ణ

''మీరు నన్ను సరిగా అర్థం చేసుకుంటా నంటే మీకొక ముఖ్యమైన విషయం చెప్పాలి.''

తలవంచుకుని కుడికాలి బొటనవేలు నేలకి రాస్తూ అన్నది రాధ

''నేను మాధవ్ అనే అతన్ని ప్రేమించాను. కాని అతను పిరికితనంతో నన్ను వదిలేసి వెళ్ళి పోయాడు నా మనసతనితోనే వెళ్ళిపోయింది కట్టె మాత్రం మీ ముందుంది— అనేనా !''

ఆశ్చర్యంతో తల పైకెత్తింది రాధ

అదే చిరునవ్వు. తనని సమ్మోహపరచి మాధవ్‌కి చేరువ చేసిన చిరునవ్వు

''మాధవ్ !''

అవునన్నట్లు తల పంకించేడు మాధవ్

సుడిగాలిలా వెళ్ళి అతన్ని చుట్టుకుపోయింది రాధ

''మాధవ్ ! నువ్వు నువ్వు నన్ను మోసం చేసేవేమో ననుకున్నాను ''

ఆనందంలో మాటలు తడబడసాగాయి రాధకి

కొంచెంసేపు గడిచాక ఇహ లోకంలోకి వచ్చింది రాధ

''మరి పెళ్ళిపీటల మీద నా ప్రక్కన కూర్చున్నది ఎవరు ?''

అనుమానంగా అడిగింది మాధవ్‌కి దూరంగా జరుగుతూ.

''నేనే''

అదే చిరునవ్వు.

''మరయితే పెళ్ళిచూపులనాడు వచ్చింది?''


''నా ఫ్రెండు కృష్ణ ''

''నాకేం అర్థం గావడం లేదు ''

అంతా అయోమయమై పోయింది రాధకి

''జరిగిందంతా చెబితేగాని నీ కర్థం గాదులే'' అంటూ చెప్పడాని కుపక్రమించాడు మాధవ్

''నేను చలపతిరావుగారి కొడుకు కృష్ణ ప్రాణ స్నేహితులం మా ఇద్దరికీ రూపంలో చాలా దగ్గర పోలికలున్నాయి ఆ రోజు నాకు వార్నింగిచ్చి వెళ్లిపోయాక చాలా సేపటికి నేను ఇల్లు చేరుకున్నాను ఇంటి దగ్గర అప్పటికే నాకు ఒక పెద్ద కంపెనీలో ఉద్యోగం ఇస్తున్నట్లూ వెంటనే వచ్చి జాయినయి పొమ్మంటూ ఆర్డర్సు వచ్చి వున్నాయి నీతో చెప్పడానికి కూడా నాకు కుదరలేదు కానీ అప్పట్నించి నీ వివరాలు తెలుసుకుంటూనే వున్నాను. ఇంతలో మీ నాన్న గారు చలపతిరావుగారింటికి పెళ్లి సంబంధం



# 'నా జీవితంలో భగవాన్ ఎలా ప్రవేశించారు?'



**— భూపతిరాజు వెంకట లక్ష్మి నరసింహరాజు**

నేను పశ్చిమ గోదావరి జిల్లా జిన్నూరు గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించాను నాకున్న తాత్విక చింతన వంశపారపర్యంగా వచ్చినది మా పూర్వీకులు ఆస్తిక్య బుద్ధి కలవారు

నాకు సాంఘిక సేవపట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది నేనొక సోషల్ వర్కర్‌గా మిగిలిపోవాలని ఉండేది కష్టాలను సుఖాలుగా మార్చుకోవటానికి అలవాటు పడ్డాను జీవితముపట్ల విరుద్ధ వైఖరి లేదు.

ఒకరోజు రాత్రి నాకు ఒక స్వప్నము వచ్చినది ఆ స్వప్నములో ఒక ముసలి వ్యక్తి చేతిలో కర్రతోవచ్చి నన్ను మంచం మీదనుంచి లేవతీసారు నేనెంత వారిస్తున్నా వినకుండా మూడుసార్లు కుడి బుగ్గమీద ముద్దుపెట్టుకున్నారు ఆ సమయంలో నా తలగడ జారి క్రిందపడిపోతే తానే స్వయముగా దానినితీసి జాగ్రత్తగా నన్ను మంచం మీద పడుకోబెట్టినారు ఆయన ఎవరో ఎందుకు నన్నావిధంగా ముద్దుపెట్టుకోనడానికి వచ్చారో నాకా సమయంలో తెలీలేదు నావంక జాలిగా ఒకసారి చూసి ప్రస్తుతానికి సరిపోతుందిలే అనిచెప్పి నెమ్మదిగా వెళ్లిపోయినారు మూడురోజులు ఆ ముసలాయన ముద్దు పెట్టుకొన్న కుడి బుగ్గమీద చెమ్మగానే ఉన్నది చెరిపినా చెరగలేదు

నా స్వప్నంలో దర్శనమిచ్చిన వ్యక్తిని గురించి తెలుసుకొనుటకు తపిస్తూనే ఉన్నాను. ఒకరోజున మా ఊరి లైబ్రరీలో కూర్చొని "ది హిందూ" అను ఆంగ్ల దినపత్రికలో 'గ్రేట్‌మెన్ ఆఫ్ ఇండియా' అను అడ్వర్‌టైజ్‌మెంటు చూసాను భారత దేశములో జన్మించిన పదిమంది మహాత్ముల గురించి ఆంగ్లభాషలో ప్రచురించారు వారు ప్రచురించిన పేర్ల క్రమములో ఏడవ పేరైన "శ్రీ రమణ మహర్షి" పేరు చదివేసరికి నా శరీరం జలదరించింది ఆ వ్యక్తి ఎవరో నా మనస్సును పక్వము చేయుటకు వచ్చినట్లుగా స్ఫురించింది వెంటనే మద్రాసు బుక్ పబ్లిషింగ్ హౌస్‌వారికి రాసి "శ్రీ రమణ మహర్షి" అను పుస్తకం తెప్పించినాను ఆ పుస్తకంలో ముద్రించి ఉన్న ఆయన పటమును చూచినంతనే నాకు స్వప్నములో దర్శనమిచ్చి ఆశీర్వదించిన అవతార పురుషుడు ఈ పటములో ఉన్న 'శ్రీ రమణ మహర్షి"లవారు అని తెలిసినది

శ్రీ రమణ మహర్షి తమిళనాడులో 'అరుణచలము' అను పుణ్యక్షేత్రమందు "శ్రీ రమణాశ్రమంలో జీవించి భగవాన్ శ్రీ రమణ మహర్షి"గా ప్రపంచ ప్రఖ్యాతిగాంచి తన 70వ సంవత్సరములో మహా నిర్వాణము చెందినారు. ఆయనకు వ్యక్తిగతమైన జీవితం లేదు ఆయన దర్శన మాత్రము చేతనే ప్రపంచంలో అనేక మంది జీవితంలో కృతార్థులైనారు ఆయన మహాత్ములకు మహాత్ముడు ఆయన సందేశం మానవజాతికి వెలుగు

నేను 1959వ సంవత్సరం జనవరిలో మొట్టమొదటిసారిగా తిరువణ్ణామలైలో ఉన్న రమణాశ్రమం దర్శించినాను ఆనాటినుండి ఈనాటి వరకు రమణ సందేశం వ్యాప్తి చేయుటకు నా జీవితం అంకితం చేసాను నేను కావాలని ఆయనను నా జీవితంలోకి తెచ్చుకొనలేదు ఆయనే నన్ను కావాలని తీసుకొని జీవితంలో కృతార్థుడిని చేసినారు ★

# రాధా మాధవీయం

కోసం వచ్చారు అప్పుడు నాకీ ఆయిడియా వచ్చింది నేను కృష్ణ ఒకేలాగ వుంటాము కాబట్టి కృష్ణ స్థానంలో నేనే వచ్చి నిన్ను దక్కించుకోవాలనిపించింది. ఆ విషయమే కృష్ణతో మాట్లాడేను వాడు వెంటనే ఒప్పుకున్నాడు ఇద్దరమూ కలసి ఉన్నది ఉన్నట్లు చలపతిరావుగారికి చెప్పాము ఆయన చాలాసేపు ఆలోచించాక చివరికి నాకు సాయం చెయ్యడానికి అంగీకరించారు ఫలితం పెళ్లి చూపుల్లో మాత్రమే వాడు వున్నాడు తక్కిన పెళ్లి తంతులో నీ ప్రక్కన కూర్చున్నది నేనే ఇప్పటికైనా నీ అయోమయం తగ్గిందా!"

రాధని దగ్గరికి తీసుకుని పెదవులపై చుంబించాడు మాధవ్

రాధకి ఆనందంలో తలమునకలయింది ఏం మాట్లాడాలో తెలీక మాధవ్‌కి హత్తుకుపోయింది.

ఇంతలో సడెన్‌గా ఆలోచన వచ్చింది.

"అమ్మో! ఈ మోసం మా నాన్నగారికి తెలిస్తే ఆయన ఏం అఘాయిత్యం చేసుకుంటారో! మాధవ్!"

కళ్ళనీళ్ళ పర్యంతంకాగా అక్కడున్న కుర్చీలో నిస్పృహగా కూలబడిపోయింది రాధ

నెమ్మదిగా రాధని లేవదీసి పరంధామయ్యగారి గది దగ్గరకి తీసుకువెళ్ళాడు మాధవ్

లోపల పరంధామయ్యగారు, చలపతిరావుగారు మాట్లాడుకుంటున్నారు

"ఒరేయ్! పరం! నువ్వింత విశాల హృదయంతో అర్థం చేసుకుని సహకరిస్తావనుకోలేదురా"

వీళ్ళు వెళ్ళేసరికి అంటున్నారు చలపతిరావుగారు

"నీ కోసమేమిటిరా! నా కూతురు కోసం ఒప్పుకుంటున్నాను ఇంతకు ముందు చాదస్తానికి పోయి కొడుకుని దూరం చేసుకున్నాను. ఇప్పుడు పట్టుదలకి మూర్ఖత్వానికి పోయి కూతుర్ని దూరం చేసుకోలేక రాజీపడ్డాను అంతేగాదు దాని డైరీ చదివాను "మనసులేని కట్టె ఈ నా శరీరం" అని అది రాసుకున్న మాటలు నా గుండెల్ని పిండేసాయి రాధ తల్లిదండ్రులను సంతోషపెట్టడానికి ఈ పెళ్ళి చేసుకుంటున్నట్లు రాసుకుందా డైరీలో నా సంతోషం కోసం ఇష్టంలేనివాడిని పెళ్ళి చేసుకోడానికి సిద్ధపడిన నా చిట్టితల్లి కోసం ఆ మాత్రం సర్దుకోలేనా! వీటన్నింటినీ మించి మాధవ్, ఏ కులం వాడైతేనేం, ఉత్తముడు సహృదయుడు, ఎదుటివాళ్ళని నొప్పించలేని మనస్తత్వం కలవాడు అటువంటివాని ఆదరణలో నా తల్లి సుఖపడుతుందనిపించింది."


"అంటే! మాధవ్ నీకింతకు ముందే తెలుసా!"

ఆశ్చర్యంతో నోరు తెరిచారు చలపతిరావుగారు

"తెలీదు. పెళ్ళి రెండు రోజులుందనగా అతనే వచ్చి జరుగుతున్న నాటకమంతా చెప్పి పెద్దవాళ్లని మోసం చెయ్యలేనని తనని క్షమించమని వేడుకున్నాడు"

"అమ్మ దొంగా !!"

అల్లరిగా మాధవ్‌ని పెనవేసుకుంది రాధ. ★




(గత సంచిక తరువాయి)

కృష్ణ ఆ నాలుగు రోజులూ ఇంట్లోనే గడిపాడు

ఆ నాలుగు రోజులూ సావిత్రి తనకోసం ఇంటికి రాదని తెలుసు

కనుక ఇంట్లో ఇంకెవరితో గడిపినా ఫరవా లేదు

సెంటిమెంట్స్ పెంచుకున్న సావిత్రిలాంటి వాళ్లను వదిలించుకోవాలంటే క్రమేపీ వాళ్ళను దూరంగా ఉంచడమే మార్గం

ముందు రెండురోజులు కనబడకూడదు

తరువాత నాలుగు రోజులు—

ఆ తరువాత నెల—

ఆ తరువాత ఆరునెలలు—

సంవత్సరం—

అంతే! అక్కడితోవారు ఆకాశం నుంచి భూమిమీదకు దిగిపోతారు అప్పుడు నీతిబోధలు—చేయాలి

దాంతో దారికొచ్చేస్తారు

ఈలోగా, ఇంట్లో వాళ్ళు పెళ్ళి ప్రయత్నాలు చేయడం — లేదా మరొకరెవరో ఆమెను ప్రేమించడం, ముగ్గులోకి దింపడం—అక్కడితో ఆ కథ సుఖాంతమయిపోతుంది

నాలుగురోజుల తర్వాత సావిత్రి తన ఫోన్ కోసం ఎదురుచూస్తోంది.

ఆ రోజు తను ఫోన్ చేయాల్సిందే!

లేపోతే ఇంటికొచ్చేసే ప్రమాదం ఉంది

మర్నాడు ఆమెకు ఫోన్ చేశాడతను

ముందు బాకరలీ మాట్లాడాడు

"ఎలా పని చేస్తుందిరా సావిత్రి?" నవ్వుతూ అడిగాడతను.

"పనుంటేకదా చేయడానికి!"

"పోనీ జీతం ఇస్తున్నావా లేదా ?"

"ఇవ్వకేం జేస్తాను? నువ్విచ్చిన రెండు వేలూ వచ్చేనెలతో అయిపోతాయ్ "

"అంటే అప్పటికి ఉద్యోగం కూడా అయి పోతుందంటావా?"

"నీ యిష్టం—నాదేముందీ?"

"సరే అప్పటిసంగతి అప్పుడు ఆలోచిద్దాం గానీ—ఓసారి సావిత్రితో మాట్లాడాలి—"

"కనెక్ట్ చేస్తాను—మాట్లాడు "

మరో నిమిషం తర్వాత సావిత్రి ఫోన్లో కొచ్చింది

"హలో " అంది ఆత్రుతగా

"అబ్బ! నీ గొంతు విని ఎన్నాళ్ళయి పోయింది సావిత్రీ!"

"మీరు అబద్ధాలు చెప్తున్నారు వినాలనుంటే ఈ నాలుగు రోజుల్లో ఒక్కసారి ఫోన్ చేసేందుకు కూడా తీరిక లేకపోయిందా ?"

"చాలా కోపంగా ఉన్నట్లున్నావ్ కదూ ?"

"నాకెందుకు కోపం ?"

"లేకపోతే ఇలా ఎప్పుడేనా మాట్లాడావా?"

"మీరెప్పుడేనా ఇలా చేశారా ?"

అతను నవ్వాడు

"ఇంతకూ ఇప్పటికయినా మీ పనులన్నీ పూర్తయ్యాయా ?"

"ఇంకాలేదు సావిత్రీ!"

"ఇంకో నాలుగు రోజులు కనిపించ వద్దంటారా ?"

"నో—నో— అదేం లేదు రేపు ఆదివారం వచ్చేసెయ్ —"

"           "

"హలో    "

"ఊ!"

"వినబడుతోందా ?"

"ఆ!"

"మరి మాట్లాడవేం ?"

"సరే —"

"ఇంక ఫోన్ పెట్టేయనా మరి ?"

"ఊ!"

ఫోన్ పెట్టేశాడతను

ఆదివారం ఆమె వస్తుంది

రాగానే ఆమెను సినిమాకు తీసుకెళ్ళి, హోటల్లో భోజనం చేశాక మళ్ళీ అర్జంటు పనుందని చెప్పి పంపించేయాలి

ఆ తరువాత మళ్ళీ ఆదివారం వరకూ కలుసుకోకూడదు

అప్పటికి ఆమె మానసికంగా కొంత అడ్జస్ట్ అవుతుంది

ఆదివారం ఉదయమే అతనికోసం వచ్చింది సావిత్రి

అమాంతం ఆమె కౌగిట్లోకి తీసుకుని ముద్దులవర్షం కురిపించాడతను

"నిన్ను చూడకుండా ఉండడం నావల్ల కావటంలేదూ సావిత్రీ!" అన్నాడు ఆప్యాయంగా

ఇంతవరకూ ఆమెను మనసులో అతనిమీద పేరుకపోయిన కోపమంతా ఇట్టే కరిగిపోయింది

ఇద్దరూ సినిమాకెళ్ళారు

ఆ తరువాత హోటల్లో భోజనం చేస్తుండగా అన్నాడతను

"నిజానికి ఇవాళంతాకూడా లాయర్ దగ్గర కెళ్ళి మాట్లాడాల్సిన పని ఉంది సావిత్రీ! కానీ నువ్వు కోపగించుకుంటావేమోనని నీకోసం ఆగి పోయాను "

"ఏమిటాపని ?" అడిగిందామె

"మా అన్నయ్య బిజినెస్ వ్యవహారాలు ఏవో కేసులు గొడవలూ ఉంటాయిగా— అవన్నీ నన్ను చూడమని నాకప్పగించాడాయన "

**జరిగిన కథ—5 :** కృష్ణ, ప్రసాదు స్నేహితులు కృష్ణ తనో డాక్టరుగా ఆ హాస్పిటల్ సిస్టర్‌కు చెప్పి తన పేషంటు ఒకామెకు ఇంజక్షన్ చేయడానికి ఆమెను రమ్మని వేడుకుంటాడు కృష్ణ అన్న సీతారామయ్య వస్తున్నట్లు టెలిగ్రాం ఇస్తాడు సిస్టర్ కృష్ణ ఇంటికి వస్తుంది కృష్ణ విచ్చలవిడి ప్రవర్తనకు ప్రసాద్ చికాకు చెందుతాడు తమ్ముడు అనుభవిస్తున్న ఆడంబరమైన జీవితాన్ని చూసి సీతారామయ్య ఆనందిస్తారు ఎలాగయితేనేం తను వేస్తున్న వెధవ వేషాలేమీ తన అన్న కంటబడకుండా మేనేజ్‌చేసి అతన్ని బస్ ఎక్కించేస్తాడు కృష్ణ. తనకు పెళ్లి కుదిరిందని, ఆ తర్వాత నీ దగ్గరకు రానని ఖచ్చితంగా చెప్పేస్తుంది, చంద్రకళ కృష్ణతో నిదానంగా మార్గరేట్‌ను తన సహజ వాక్చాతుర్యంతో తన దారిలోకి తెచ్చుకుంటాడు ఆ తర్వాత తన పాత స్నేహితురాలు రాజేశ్వరి వచ్చి తన దాహం తీర్చుకొంటుంది ఆమె వెళ్లిన తర్వాత సావిత్రి దర్శనం సావిత్రికి తన స్నేహితుడి ఇండస్ట్రీలో అతనిద్వారా తనే జీతం ఇచ్చే మాట మీద ఉద్యోగం ఇప్పిస్తాడు కృష్ణ కృష్ణ సావిత్రిని ప్రేమిస్తున్నానని చెపుతాడు అతని తత్వం తెలీని సావిత్రి తనూ అతనిని ప్రేమిస్తున్నట్లు చెపుతుంది ప్రసాద్ ఉద్యోగంలో చేరను హైదరాబాదు వెళ్లిపోతాడు కృష్ణ తన మాయమాటలతో సావిత్రిని లొంగతీసుకొని మొహం చాటువేస్తాడు

తనకోసం ఆ మాత్రం ప్రాముఖ్యత ఇవ్వడం సంతోషం కలిగించిందామెకి

''అయితే నేను ఇంటికెళ్ళిపోతాను మీరు మీ పని చూసుకోండి —''

''కోపమేమీలేదుగా ?''

''కనీసం రెండు మూడు రోజులకోసా రయినా — ఇలా కాసేపు మీతో గడిపే అవకాశం ఇస్తే చాలు కృష్ణా !''

''నాకు మాత్రం నీతో గడపడం ఆనందం కాదా ?'' నవ్వుతూ అన్నాడతను.

''అయితే నేనిక వెళ్ళిరానా ?''అడిగిందామె

''మరో రెండు మూడు రోజుల తర్వాత నేను ఫోన్ చేస్తాను ''

''సరే —''

ఆమె వెళ్ళిపోయింది

ఆనందంగా ఇంటికి చేరుకున్నాడు కృష్ణ

రెండు మూడు రోజులన్నాడుగానీ నిజానికి వారం రోజులవరకూ ఆమెకు ఫోన్ చేయటం జరగదు

కానీ రెండోరోజే సావిత్రి ఫోన్ చేసేసరికి ఆశ్చర్యపోయాడతను

''ఏమిటి సావిత్రీ ? ''అన్నాడు ఆశ్చర్యంగా

''ఏ విషయం సావిత్రీ ? ''

''ఫోన్లో ఎందుకు ? వచ్చి చెప్తానుగా !''

''సరే ! అయితే ఇప్పుడే వచ్చేసెయ్ ''

''ఇంటిదగ్గరే ఉండండి !''

''ఓ కే ''

ఆమె ఫోన్ పెట్టేసింది

ఆమెకోసం ఎదుర్చూస్తూ కూర్చున్నాడతను

మనసు మాత్రం పరిపరి విధాలుగా ఆలోచిస్తూనే ఉంది. ఎంత ఆలోచించినా ఆమె ఏం మాట్లాడబోతూంది అనేది ఊహించడం సాధ్యం కావడం లేదు

మరి కాసేపట్లో సావిత్రి వచ్చేసింది. ఆమె మొఖంలో ఆందోళన చిహ్నాలు కనబడుతూనే ఉన్నాయ్

''ఏమిటి సంగతి ?'' అడిగాడతను


''నిన్న మామయ్య వచ్చాడు ఊరినుంచి ''

''ఏమిటి విషయం ?''

''నాకు ఓ సంబంధం తీసుకొచ్చాడు ''

''కంగ్రాచ్యులేషన్స్'' నవ్వుతూ అన్నాడతను

ఆమె కోపంగా అతని వంక చూసింది



''అర్జంటుగా మీతో మాట్లాడాలి !''

అతనిలో ఆందోళన ప్రారంభమయింది

ఏమిటంత అర్జంటుగా మాట్లాడాల్సిన విషయం ?

ఏంజరిగి వుంటుంది ?

ఒకవేళ ఆమె గర్భవతా ?

నో ! అలా ఎప్పటికీ జరగదు

ఇంతవరకూ ఏ ఒక్కరికీ అలా జరగలేదు

అలాంటి గొడవ రాకుండా, ఎలా మానేజ్ చేయాలో తనకు బాగా తెలుసు

''అయితే నేనేం మాట్లాడను ''

''సరదాకి అన్నాన్లే — చెప్పు — ఏం జరిగింది ?''

''అమ్మకు ఆ సంబంధం నచ్చింది నాకు ఎంత త్వరగా పెళ్ళి చేస్తే అంత త్వరగా పెద్ద బాధ్యత వదలిపోతుందని అమ్మ చూస్తోంది. ''

''ఓహో . '' అన్నాడతను

అతనికి అర్థమయిపోయింది.

ఆ మాటలకు సావిత్రి భాషలో అర్థం

తనను త్వరగా వివాహం చేసుకోవాలని. నాలుగు రోజులు ఆమెను భార్యలా చూసినంత మాత్రాన జీవితాంతం బర్తగా ఉండమనడం చాలా హాస్యాస్పదంగా కనిపిస్తుంది తనకు.

"ఓకే – ఈ మాత్రంకే అంత బెంబేలు పడిపోతున్నావా ?" నవ్వుతూ అన్నాడతను.

సావిత్రి కలవరపాటుతో చూసింది.

"మామయ్య అమ్మ అంగీకారం తీసుకుని వెళ్ళిపోయాడు. మరోవారం పదిరోజుల్లోవాళ్ళు వచ్చినన్ను చూసుకోవడం, నచ్చితే వెంటనే లగ్నాలు పెట్టుకోవడం జరిగిపోతుంది – ఇంత ప్రాణంమీదకొస్తే మీరంత తేలికగా తీసుకుంటారేం ?"

"అవన్నీ జరగడానికి చాలా టైమ్ పడుతుంది సావిత్రీ! అప్పుడు ఆలోచించుకోవచ్చు. నువ్విలా ఖంగారు పడితే ఎలా ?"

"ఏమో ! నా కెందుకో భయం వేసింది."

ఆమెను దగ్గరకు లాక్కున్నాడతను.

"ఎందుకు భయం ! నేనున్నానుగా..."

ఆమెలో కలవరపాటు తగ్గింది.

"సరే ! అయితే నేను వెళ్ళానిక..."

"ఓకే! రెండు రోజుల్తరువాత నేనే ఫోన్ చేస్తాను."

ఆమె వెళ్ళిపోయింది.

ఆమెను చూస్తుంటే కృష్ణకు చికాకు ఎక్కువయిపోతోంది. తను ఆమెను కలుసుకోవడం ఇంకా తగ్గించాలి. అప్పుడుగానీ ఆమెకు తన మనసులోని విషయం కొంతయినా అర్థం కాదు.

వారం రోజులపాటు ఉదయం సాయంత్రం ఇంట్లో లేకుండా బయటే గడిపాడతను.

తను ఇంట్లో ఉన్నప్పుడు ఫోన్ మోగినా మాట్లాడడం మానేశాడు.

సావిత్రి పరిస్థితి మళ్ళీ ఆందోళనకరంగా తయారయింది.

రోజా అతనికోసం సాయంత్రం ఇంటి కెళ్ళడం, తాళం ఉండడం చూచి నిరాశతో వెనక్కు తిరగడం, రోజా ఆఫీసునుంచి అతని కోసం ఫోన్ చేయడం, ఫోన్ ఎవరూ ఎత్తక పోవడం— అశాంతి పేరుకుపోసాగిందామెలో. మరో పది రోజులు కూడా అతని జాడ లేక పోయేసరికి ఆమెకు మరీ పిచ్చెక్కినట్లయి పోయింది.

ఆ రోజు తెలవుపెట్టి అతనింటికి ఉదయమే చేరుకుంది.

అప్పుడే ఎక్కడికో వెళ్ళడానికి డ్రస్ చేసుకుంటున్నాడతను ఆమెను చూడగానే చిరునవ్వు నవ్వాడు.

"నాకు తెలుసు– ఏదోకరోజు ఆఫీసు ఎగ్గొట్టి వచ్చేస్తావని..."

"రాకేంచేస్తాను ? మీరు మర్చిపోయినంత



తేలిగ్గా నేను మర్చిపోలేను..." కోపంగా అందామె.

"నీకు చెప్పాను కదోయ్ – కోర్టు గొడవల్లో బిజీగా ఉన్నాననీ – కొద్ది రోజులు ఓపిక పట్టలేవా ?"

"ఎలాగండీ ! నేను భయంతో ఛస్తున్నానోపక్క..."

"ఎందుకు ?"

"వాళ్ళు మొన్న నన్ను చూడ్డాని కొచ్చారు..."

"రానీ ! వస్తే ఏం ?"

"వాళ్ళకి నేను నచ్చానట..."

"అయితే ఏమిటి ?"

"ఇంక త్వరలో ముహూర్తాలు పెట్టేసుకుంటారు."

"అప్పటి సంగతి అప్పుడు చూద్దాంలే సావిత్రీ !"

"అన్నీ సిద్ధం చేసుకున్నాక అప్పుడు 'నేను చేసుకోను' అని చెప్పడంకంటె ముందే చెప్పేయడం మంచిదికదూ ?"

"అబ్బా – ఇప్పుడు నన్ను ఇబ్బంది పెట్టకు సావిత్రీ !" చిరాకుగా అన్నాడతను. సావిత్రి మొఖం పాలిపోయింది.

## అర్ఘ్యం

సుఖ సంపద అందరికీ
సమానముగ లభింపగా
పాటుపడే వ్యవస్థకే
సామ్యవాద మనే పేరు !

ఎన్నిక వర్షాఋతువున
వాగ్దానపు మబ్బులందు
మనోహరంగా మెరిసెను
సామ్యవాద తటిల్లతిక

శాశ్వతమని సత్యమ్మని
తంపాలత భ్రమలు కొలువు;
కాదు నిజం, కాదు నిత్య
మత్యంతం క్షణికం !

ఆ మబ్బులు వర్షించవు
మెరుపు వెలుగు ఫలహీనం;
మళ్ళీ అయిదేళ్ల నాడు
మనకవి సాక్షాత్కారం !

వర్షించని మబ్బులేల ?
నిష్ఫలమౌ మెఋపులేల ?
సామ్యవాద ప్రభాకరుని
కర్తవ్యమొసగ లెండు ! రండు !

— లతిక

అతనీ విషయం ఎందుకంత తేలికగా తీసుకుంటున్నాడో, ఎందుకిలా తనమీద చిరాకుపడుతున్నాడో అర్థం కావటంలేదు; అతనినుంచి తనాశించింది ఇలాంటి ప్రవర్తన కాదు.

"సరె – ఇబ్బంది పెట్టను లెండి! వెళ్తున్నాను."

కోపంగా అని అక్కడినుంచి వెళ్ళిపోబోయిందామె.

అతను చటుక్కున ఆమె చేయి పట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు.

"పరిస్థితులు అర్థం చేసుకోకుండా కోపగించుకుంటే ఏం లాభం సావిత్రీ !"

"పోండి ! మీరే అర్థంచేసుకోవటంలేదు నా బాధ !"

"అలా అని నువ్వనుకుంటున్నావ్... అంతే !"

"మీ ఇష్టం ! మీరేమయినా చేయండి ! అంతా మీకు స్పష్టంగా చెప్పానుకదా ! ఇంక నేను ఈ విషయం గురించి ఏమీ ఆలోచించను."

"గుడ్ ! అదీ నాక్కావలసింది ..."

"మరి నేవెళ్తాను."

"ఓకే –"

"మళ్ళీ ఎప్పుడు రావచ్చు ?"

"నేనే మీ ఆఫీస్ కొస్తాను."

ఆమె బయటికొచ్చేసింది.

అతని మనసులోని ఆలోచన లేమిటో ఎంత ప్రయత్నించినా అవగాహన చేసుకోవడానికి కుదరడం లేదు.

అతను మనసు విప్పి మాట్లాడడమూ లేదు.

మరో వారం రోజులు గడిచినా అతడి జాడ లేకపోయేసరికి మళ్ళీ మనసులో అశాంతి పెరిగిపోసాగింది.

మరో పది రోజుల్లో వాళ్ళ మిగతా విషయాలన్నీ మాట్లాడి అప్పుడే ముహూర్తం కూడా నిశ్చయిస్తారని మళ్ళీ ఉత్తరం వచ్చేసరికి ఆమె పూర్తిగా కృంగిపోయింది. అతని దగ్గర కెళ్తే అతనికి చిరాకు –

వెళ్ళకపోతే ఇక్కడ పరిస్థితి విషమించిపోతోంది—

ఎటూ తేల్చుకోలేకపోతోందామె.

పెళ్ళి గొడవ కంటె కూడా అతని నిరక్ష్యం తనను కాల్చివేస్తోంది. అతను ఏ మాత్రం తీరిక లేని కోర్టు వ్యవహారాల్లో ఇరుక్కున్నాడని సరిపెట్టుకుంటే గానీ మనసుకి ప్రశాంతత లభించడం లేదు.

ఆ రోజు మళ్ళీ అతనింటికి వెళ్ళడానికే నిశ్చయించుకుందామె.

తీరా వెళ్ళేసరికి అప్పుడే అతను ఎక్కడికో బయల్దేరుతూ కనిపించాడు.

ఆమెను చూసేసరికి ఒక్కసారిగా కోపం ముంచుకొచ్చిందతనికి. కానీ అతి కష్టం మీద అణచుకున్నాడు. క్రమేపీ తామిద్దరకూ పెళ్ళి

జరగడం కష్టమని ఆమె తెలుసుకుంటుందనీ, అప్పుడు తనను తాను సమాధానపర్చుకుని ఆ విషయం ఆలోచించడం మానివేస్తుందనీ అనుకున్నాడతను. కానీ ఆమె అందుకు భిన్నంగా వ్యవరించడం అతనికి కోపం కలిగిస్తోంది.

"ఎక్కడికో వెళ్తున్నట్లున్నారు ?" చిరునవ్వుతో పలకరించిందామె.

"అవును సావిత్రీ ! అర్జంటు పని ఉంది."

ఆమె మనసు చివుక్కుమంది.

అంటే తనతో మాట్లాడడం కుదరదనేగా అర్థం ?

"సావిత్రీ! నాకు నీ కంటె ఈ ప్రపంచంలో ఎక్కువవింకేముందీ ?" అని అతనన్న రోజులు అతను మర్చిపోయాడు కాబోలు.

కానీ తనెలా మర్చిపోగలదు ?

ఆ మాటల్నీ, ఆ అనుభూతుల్నీ మనసులో శాశ్వతంగా భద్రపరచుకుంది తను.

కాలానికీ, పరిస్థితులకూ చెరిగిపోకుండా జాగ్రత్త పడింది.

"మీతో కాసేపు మాట్లాడాలని వచ్చాను."

"పోనీ రేపు రాకూడదూ ?"

"మీ ఇష్టం మీకంతగా తీరికలేదంటే అలాగే వస్తాను."

"మరి నే వెళ్ళనా ?"

"రేపు ఎన్నిగంటలకొస్తే నాతో మాట్లాడేందుకు తీరిక దొరుకుతుందో చెప్తారా ?"

"ఉదయం పదకొండు గంటలకు రా..."

"సరే ..."

అతను వెళ్ళిపోయాడు

మర్నాడు ఆమె పదకొండు గంటలకొచ్చే సరికి ఇంటికి తాళం వేసి ఉంది.

ఆమెకు కళ్ళవెంబడి నీళ్ళు తిరిగినయ్ !

ఏమిటీ దారుణం ?

ఎందుకిలా అబద్ధం చెప్పాడతను ?

రమ్మని చెప్పి ఎందుకు వెళ్ళిపోయాడు ?

తనను కలుసుకోకుండా ఉండాలని ప్రయత్నిస్తున్నాడా ? తనతో పెళ్ళి ఇష్టంలేక ప్రవర్తిస్తున్నాడా ?

ఆ ఆలోచనలు ఆమెకు నచ్చలేదు.

అతను తననెంతగా ప్రేమించాడో తనకు తెలుసు.

అతనికి మనస్ఫూర్తిగా తనూ ప్రేమించింది. నమ్మింది.

ఇంతవరకూ అతని ప్రేమ గురించి ఎలాంటి సందేహమూ తనకులేదు. అతను తననెంతగా కోరుకునేవాడో, ప్రతిక్షణం తనతోనే గడపాలని ఎంతగా వాంఛించేవాడో, తనను ఎంతగా ఆరాధించేవాడో—ఇవన్నీ తల్చుకుంటేనే చాలు—ఆనందంతో, పరవశంతో శరీరం గగుర్పొడుస్తుంది.

మరో రెండురోజుల తర్వాత మళ్ళీ అతనింటికి వచ్చిందామె.

సాయంత్రం అయిదవుతోందప్పుడు.

అతను నిద్రకళ్ళతో తలుపు తెరచాడు.

"హలో—నువ్వా! రా!" ఆహ్వానించాడతను.

"నేను ఇంకా గుర్తున్నాననన్నమాట," చిరుకోపంతో అందామె.

"నిజానికి మీరెవరో నాకు గుర్తులేదు. ఎవరు మీరు? మీకెవరు కావాలి?" సీరియస్‌గా అడిగాడతను.

ఆమె నవ్వేసింది.

"ఇప్పుడయినా మాట్లాడేందుకు తీరికుందా?, మరోసారి రమ్మంటారా ?"

అతనామెను కౌగలించుకుని పెదాలమీద ముద్దు పెట్టుకున్నాడు.

"సారీ! ఇన్ని రోజులూ నిజంగానే క్షణం తీరిక లేకపోయింది."

"పోనీలెండి! ఇవాళయినా మాట్లాడ్డానికి వప్పుకున్నారు..."

తను సోఫాలో కూర్చుని ఆమెని వళ్ళో కూర్చోబెట్టుకున్నాడతను.

"ఎలావుంది మీ ఇంట్లో గొడవ?" అడిగాడతను.

"వాళ్ళు లగ్నాలు పెట్టుకోడానికి వస్తామన్నారు..."

"ఇంతే కదా!"

"ఈ విషయం మీకు చాలా చిన్న విషయంగా కనబడుతోంది, కదూ?"

"అలా అని నేననలేదే!"

"'ఇంతేకదా' అని అంటే అర్థం ఇంకేమిటి మరి?"

"లగ్నాలు పెట్టుకుంటే మాత్రం మునిగిపోయేదేముందీ?"

"ఏముందీ ఏమిటి? తాంబూలాలు పుచ్చుకుంటారన్న విషయం మీకు తెలీదా ?"

"పుచ్చుకుంటే ఏమిటి నష్టం ?"

"మీరేం మాట్లాడుతున్నారో మీకే తెలీటంలేదు. ఆ రోజు నుంచీ నేను ఆ ఇంటి కోడల్నయినట్లే లెక్క !"

అతను నవ్వేశాడు.

"అయినట్లు లెక్క ! అంతేకదా— నిజంగా అవవు కదా !"

"మీకు పరిహాసంగా ఉన్నయ్ నా మాటలు కదూ ?" కోపంగా అందామె.

"బాగుంది— ఇందులో పరిహాసమేముందీ ? నేను ప్రాక్టికల్ సైడ్ ఆలోచించి మాట్లాడతా నెప్పుడూ."

"అయితే తాంబూలాలు పుచ్చుకున్నా మీకేమీ ఫరవాలేదన్నమాట !"

"మునిగిపోయిందేమీ కనిపించడంలేదు నాకు."

"మీకు ఫరవాలేదేమోగాని, నేను ఎప్పటికీ అలాంటి దానికి వప్పుకోను..."

"ఎందుకని ?"

"అవతలి వాళ్లనలా ఫూల్స్ చేయడం నాకిష్టంలేదు. అంతేకాకుండా సైకలాజికల్‌గా నేను ఇంకొకరి సొత్తు అయినట్లు అన్పిస్తుంది."

"అయితే ఏంచేద్దామంటావో చెప్పు."

"అన్నీ నేనే చెప్పాలా ? మీకు తెలీదా ?"

"ఎలా తెలుస్తుంది—నువ్వు చెప్పందే."

ఆమె కోపం అణచుకొంది.

"సర్లే — అదీ నేనే చెప్తాను — వెంటనే మా ఇంటికొచ్చి మా అమ్మతో మన పెళ్లి విషయం మాట్లాడండి."

అతను నవ్వాడు.

"అది చాలా తేలికయిన విషయంలాగా మాట్లాడుతున్నావే !"

"అందులో కష్టమేమిటి ?"

"నేను అడగ్గానే మీ అమ్మ, మీమావయ్య వప్పేసుకుంటారా ?"

ఆమె సిగ్గుపడింది.

"ఆ విషయం నా కొదిలేయండి..."

"అంటే ?"



"మన విషయం నేను మా అమ్మతో రాత్రే చెప్పేశాను"

అతను అదిరిపడ్డాడు

"నిజంగానా ?"

"అవును ! ఏం ?"

"ఎంత ధైర్యం నీకు ?"

"అవసరమైనప్పుడు చూపకపోతే ఇంక ధైర్యం ఎందుకు ?"

అతను కొద్ది క్షణాలు మౌనంగా ఉండి పోయాడు

"మరి మీ మదరేమంది ?"

"ముందు కోపంతో నానా చివాట్లూ వేసింది నేను ఏడుస్తూ కూర్చున్నాను రాత్రి ఇద్దరం భోజనం చేయలేదు ఉదయం మళ్ళీ తనే నా దగ్గరకొచ్చి అన్నీ వివరంగా అడిగింది చెప్పాను! తనే మామయ్యను పిలిపించి అన్నీ మాట్లాడతానంది"

కృష్ణకు ఒక్కసారిగా ఎక్కడలేని చిరాకూ కలిగిందామెమీద తను ఇక కొంచెం గట్టిగా వ్యవహరించాలి లేకపోతే పరిస్థితులు విషమించేలా ఉన్నాయ్

"మీరేమీ ఆలోచించనక్కర్లేదు మా ఇంటికి రండి! మీ కెలాంటి అవమానం కలగదు"

'కళారంజని' విజయవాడ వారు ఇటీవల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన నృత్య కార్యక్రమంలో నాట్య ప్రదర్శన ఇచ్చిన కుమారి వై వి హేమమాలిని ఈమె శ్రీ బి వి శర్మ శిష్యురాలు




# జీవితం - సెంటిమెంట్

అతను మాట్లాడలేదు

హఠాత్తుగా ఎదురయిన ఈ పరిస్థితి నుంచి ఎలా తప్పించుకోవడమా అని ఆలోచించ సాగాడు

"మా అమ్మతో మాట్లాడ్డానికే భయంగా ఉందా ఏమిటి ?" నవ్వుతూ అడిగిందామె

అతను ఆ మాటకూ జవాబివ్వలేదు

అతనలా మౌనంగా ఉన్నకొద్దీ ఆమెకు ఆందోళన అధికమయిపోతోంది

"ఒకవేళ మా అమ్మగానీ, మావయ్య గానీ మిమ్మల్ని అవమానపరచే విధంగా మాట్లాడినా, ప్రవర్తించినా నేనూ వాళ్ళకు ఎదురు తిరిగి మీతోపాటు ఆ ఇంట్లోంచి శాశ్వతంగా బయటి కొచ్చేస్తాను సరా ?"

అడిగిందామె ఆవేశంగా

"నేనాలోచిస్తోంది అదికాదు సావిత్రీ !"

"మరి ?"

"అసలు నువ్వీ సమస్యను ఒకవేపు నుంచే చూస్తున్నావ్ !"

అతని మాటలు ఆమెకు అర్థం కాలేదు

"అంటే ?" అడిగింది అతని కళ్ళల్లోకి చూస్తూ

"ముందు ఒప్పుకోవలసింది మా పెద్దాళ్ళు కదా !"

ఆమె గుండెలు ఝల్లుమన్నాయ్

శరీరంలో రక్తం సముద్ర కెరటాల్లా ఎగిసిపడుతున్నట్లు అనిపిస్తోంది

అంతవరకూ తను అతని మీద నిలుపుకున్న నమ్మకమంతా ఒక్కసారిగా మాయమయిపోయి నట్లనిపించింది

అంతవరకూ అతనిలో కనిపించిన ఆరాధనా భావం, ధైర్యం, పట్టుదల అన్నీ క్రమక్రమంగా మసకబారినట్లు కనిపించసాగినయ్

అయినా అతనన్నమాటల్లో కూడా నిజం లేకపోలేదు తనింతవరకూ తన తల్లి, తన మామయ్య తేలికగా ఒప్పుకుంటారా లేదా అనే ఆలోచించిందిగానీ, అతని తల్లిదండ్రుల అంగీకారం గురించి ఆలోచించనేలేదు అసలు అతని తల్లిదండ్రుల అంగీకారమే ముఖ్యమన్న విషయం ఇప్పుడు గుర్తుకొస్తోంది

"నిజమే కృష్ణా ! అయామ్ సారీ ! ఆ విషయం నేనెప్పుడూ ఆలోచించనేలేదు –"

అతనికి కొంత ధైర్యం వచ్చింది

చిన్నగా నవ్వాడు

"నాకు తెలుసు ! ఆలోచిస్తే నువ్వింత తొందరపడి మాట్లాడవ్ ? కదూ ?"

ఆమె తలూపింది

"కానీ మీ వాళ్ళు కాదంటారంటావా ?" కలవరపాటుతో అడిగిందామె.

"ఏమో! ఇలాంటి విషయాల్లో ఎవరయినా అంత తేలిగ్గా అంగీకరించరు కదా !" ఆ జవాబుతో ఆమె మొఖం పాలిపోయింది

"కృష్ణా ! ఒకవేళ వాళ్ళు కాదన్నా మీరు నన్ను చేసుకుంటారు కదూ ?"

"ఇలాంటి విషయాలు చాలా నెమ్మదిగా మూవ్ అవాలి సావిత్రీ ! తొందర పడకూడదని అందుకే అంటున్నాను నేను జరిగే దానిని గురించి ఆలోచించడం, వాళ్ళు కాదంటారేమో నని ముందే ఊహించుకోవడం మన ఫూలిష్‌నెస్!"

"కానీ మన విషయం మా అమ్మతో చెప్పే శానుకదా కృష్ణా ! రేపో ఎల్లుండో మామయ్య కూడా వస్తున్నాడు ఈ విషయం నేను చెప్పిన క్షణంనుంచీ అమ్మ ఆందోళన అంతా ఇంతా కాదు మనం ఇప్పుడు వారికి నమ్మకం కలిగిం చకపోతే నాకు ఆ సంబంధమే సెటిల్‌చేసినా చేసేస్తారు"

"మనం అన్నిటికీ సిద్ధంగా ఉండాలి సావిత్రీ !"

అతని జవాబుతో ఆమె ఉలిక్కిపడింది

"ఏమిటన్నారు ?"

"అవును సావిత్రీ ! నువ్వూ తాపీగా, స్థిమితంగా ఆలోచించు ! మనం ప్రేమించు కున్నాం ! పెళ్ళి చేసుకోవాలనుకున్నాం ! పెళ్ళి చేసుకోడానికే ఇద్దరం ప్రయత్నిస్తాం ! కానీ ఒకవేళ ఏ కారణం చేతనయినా–మనసామర్థ్యాన్ని మించిన పరిస్థితుల్లో – మనం కోరుకున్నట్లు జరుగకపోవచ్చు అలాంటప్పుడు మనకు వివాహం కాకపోయినా మనం బాధ పడకూడదు శారీరకంగా కలసి జీవించలేకపోయినంత మాత్రాన మనప్రేమ అంతరించిపోతుందా ? మనం నిరాశ, నిస్పృహల్లో పడిపోవాలా?"

ఆమెకు అతని మాటలు విచిత్రంగా తోచినయ్


అంతకు ముందువరకూ అతను చెప్పిన మాటలకూ, ఇప్పుడు అతను మాట్లాడుతున్న మాటలకూ ఎంతో భేదం ! తనూహించలేనంత భేదం ! తన మనసు చెల్లా చెదురయిపోయేంత తేడా !

"ఏ పరిస్థితుల్లోనూ మనం విడిపోము పెళ్ళి చేసుకుని తీరతాం" అన్నది ఇతనేనా అనే అనుమానం కలుగుతోంది

ఒకవేళ అతనే అయినట్లయితే మరిప్పుడీ అపశ్రుతి ఏమిటి ?

"మీరు నాకో ప్రామిస్ చేశారు గుర్తుందా ?" వణుకుతున్న స్వరంతో అడిగిం దామె అతను ఆమెను గుండెలకు హత్తుకుని గట్టిగా నవ్వేశాడు

"సావిత్రీ ! ఏమిటిది ? ఎందుకిలా మాట్లాడుతున్నావివాళ ? ఇప్పుడేం జరిగిందని ఇలా బాధపడుతున్నావ్ ?" సౌమ్యంగా అడిగా డతను




వ్యాపార మరియు వర్తక వివరములకు
ప్రగతి ఏజన్సీస్, పో బా 162, విజయవాడ-1, రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం మరియు గుంటూరు జిల్లాలకు

# జీవితం—సెంటిమెంట్

అతని మాటలు ఆమెకు కొంత ఊరట కలిగించాయ్

''నాకెందుకో భయంగా ఉంది కృష్ణా! మీరు అదివరలా మాట్లాడడంలేదు ''

''నీకలా అనిపిస్తోంది ! అంతే !''

''ఎందుకలా అనిపిస్తోందో మీరే ఆలోచించండి ! ఆ రోజు మీ దగ్గర ఆ ప్రామిస్ ఎందుకు తీసుకున్నానో తెలుసా ? ఈ భయింవల్లే ! ఏ పరిస్థితిలోనూ, మనం విడిపోమనీ, ఎన్నిఅడ్డంకులొచ్చినా మనం ఒకటవగలమనీ నమ్మకం కలిగాకే నేను మీ దాన్నయాను ఎందుకోతెలుసా? తునువొ చోట, మనసొకచోటగా గడపడం నాకేమాత్రం సాధ్యంకాని విషయం అలా జీవించడం కాదుగదా—అసలా ఊహే నాకు నచ్చదు నన్ను నేను మీకు పూర్తిగా అర్పించుకున్నాక ఇంకొకరిని వివాహం చేసుకోవడం—అన్న ఆలోచనే భరించలేను అందుకే ఆ క్షణంలో మిమ్మల్ని ఆ కోరిక కోరి మాట తీసుకున్నాను దయచేసి ఇంకెప్పుడూ అలా మాట్లాడవద్దు కృష్ణా!'' ఆవేదన నిండిన స్వరంతో అందామె

కృష్ణ ఆమెను గాఢంగా గుండెలకు హత్తుకున్నాడు

''ఇప్పుడు నేను కాదన్నానా సావిత్రీ! ఎందుకలా బాధపడతావ్! నేను మా ఊరువెళ్ళి మా వాళ్ళతో ముందు మాట్లాడి వస్తాను సరేనా?''

''ఎప్పుడు వెళ్తున్నారు?''

''ఇదిగో—ఈ కోర్టు పని అవగానే!''

''ఎప్పటికవుతుందది?''

''మరో రెండునెలలు పట్టవచ్చు—''

''అమ్మో! అన్ని రోజులే?''

''ఏం ?''

''అన్నిరోజులు మా వాళ్ళకు ఏమని చెప్పను?''

''అసలు నువ్వు ఇప్పుడే వాళ్ళకి ఈ విషయం చెప్పడం నీ తప్పు!''

ఆమె మాట్లాడలేదు

అతనలా తనని నిందించడం బాధాకరంగా ఉంది ఏ పరిస్థితుల్లో ఆ విషయం తన తల్లితో చెప్పిందో అర్థం చేసుకోడేం ?

''సరే! తప్పు చేశాను! ఇప్పుడు ఏం చేయను?''

అతను కొద్ది క్షణాలు ఆలోచనలో పడ్డాడు

ఆమెనెలా త్వరగా వదిలించుకోవాలో తెలీటం లేదు

''పోనీ నన్నేం చేయమంటావో చెప్పు!''

''మీరు మా ఇంటికొచ్చి మనం పెళ్ళి చేసుకోవడం ఖాయమని చెప్పండి చాలు! కొంత వరకు శాంతిస్తారు—''

''సావిత్రీ ! నువ్వు నన్ను ఇరకాటంలో పెట్టేస్తున్నావ్ ! ''

''లేపోతే నాకోసం ఓపని చేయకూడదూ?''

దీనంగా అడిగిందామె

''ఏమిటది ? ''

''ఇప్పుడే వీలు చూసుకుని మీ ఇంటికెళ్లి మాట్లాడివస్తే సమస్య పరిష్కారమయి పోతుంది కదా ?''

అతను మళ్లీ మౌనం వహించాడు

అతని మౌనం ఆమె మనసులో అనేక ఆలోచనలు కలిగిస్తున్నాయి

''ఒకవేళ మీ వాళ్లకు కట్నం విషయంలో పట్టింపులుంటే ఎంతో కొంతమావాళ్లు ఇస్తారని కూడా చెప్పండి ''

''అబ్బా—కట్నంగొడవ ఎవరెత్తారిప్పుడు?''

''ఏమోనండీ ! నా భయం కొద్దీ ఏమిటేమిటో మాట్లాడేస్తున్నాను ''

ఇంక గత్యంతరం కనిపించటంలేదతనికి

''సరే ! వీలు చూసుకుని మా ఊరెళ్లి మాట్లాడి వస్తాను కానీ ఇంత సడెన్‌గా వెళ్లడం సాధ్యంకాదు ''

ఆమెను వదిలించుకోడానికని అంగీకరిస్తూ అన్నాడతను

సావిత్రికి మనసు కుదుటపడింది

అతని కౌగిలి నుండి విడివడి లేచి నిలబడింది

అతని మాటలు పూర్తిగా విశ్వాసాన్ని కలుగజేయకపోయినా కొంతవరకూ మనసుని తేలికపరచినయ్ !

ఆమె వెళ్లిపోయాక తేలికగా గాలి పీల్చుకున్నాడతను

ఓ వారం, పదిరోజుల తర్వాత ఆమెను కలుసుకుని ''సారీ సావిత్రీ ! మా వాళ్లు ఒప్పుకోవడంలేదు'' అని చెప్పేస్తే ఆమె గొడవ శాశ్వతంగా వదిలిపోతుంది

వారంరోజులపాటు సావిత్రి బాధ తప్పిపోయిందతనికి


మార్గరెట్, చంద్రకళలతో ఆనందంగా గడచిపోతున్నాయ్ రోజులు శీతారామయ్య నుంచి ఉత్తరం వచ్చిందోరోజు పెళ్లికొడుకు అతని తల్లిదండ్రులు వచ్చి రుక్మిణిని చూచుకుని వెళ్లారట మరో నెలరోజుల్లో ముహూర్తం కూడా నిశ్చయమయిపోయింది కృష్ణ తేలిగ్గా గాలి పీల్చుకున్నాడు ఆరోజు రుక్మిణినీ, ఆ ఎదుటి మేడ కుర్రాడినీ చూసి లేనిపోని ఆందోళన పడ్డాడు తను


ఓరోజు తను మధ్యాహ్నం ఎక్కడెక్కడో తిరిగి ఇంటికి చేరుకునేసరికి తనకోసం ఎదురు చూస్తూ కనిపించింది సావిత్రి

''నేనూ ఇప్పుడే వచ్చాను'' అందామె ఆనందంగా

''రా'' అంటూ తలుపు తాళం తీసి లోపలకు నడిచాడు తను

(ఇంకా ఉంది)



# అతీంద్రియశక్తిని అణుశక్తితో పోల్చిన డాక్టర్ వాసిలీవ్



అద్భుత వ్యక్తులు

బి. వి. పట్టాభిరామ్

మెజీషియన్—హిప్నాటిస్ట్

**అ**తీంద్రియ విజ్ఞాన శాస్త్రంలో ప్రముఖంగా చెప్పబడే టెలీపతీ, క్లయర్ వాయన్స్, ప్రీకాగ్నిషన్, సైకోకెనసిస్ వంటి శక్తులు కేవలం మూఢ నమ్మకాలనీ, పనీపాట లేనివారు చేసే ప్రయోగాలనీ, కొంతమంది రష్యా దేశపు ప్రముఖులు కొట్టివేసిన సమయంలో రష్యా దేశానికి చెందిన సుప్రసిద్ధ వైద్యుడు, అత్యంత ప్రతిష్ఠాకరమైన "లెనిన్ అవార్డు"ను పొందిన మహా జ్ఞాని డాక్టర్ లెనిడ్ ఎల్ వాసిలీవ్ అతీంద్రియ శక్తులు, అణుశక్తితో సమానమైనవనీ అణుశక్తితో ఎన్ని కార్యాలు చేయవచ్చునో, అతీంద్రియ శక్తితో అన్ని ఉపయోగాలు పొందవచ్చునని బహిరంగంగా ప్రకటించాడు.

1960 వ, సంవత్సరంలో లెనిన్‌గ్రాడ్ నగరంలో నావికాదళానికి చెందిన ప్రముఖ శాస్త్రజ్ఞులు ఏర్పాటు చేసుకున్న సభలో డాక్టర్ వాసిలీవ్ మొట్టమొదటిసారిగా ఈ విషయాన్ని బహిరంగంగా ప్రకటించాడు. అంతవరకు ఇటువంటి శక్తులపై చాలా చులకన భావం ఉన్న శాస్త్రజ్ఞులు ఈ ప్రకటన విని అవాక్కయ్యారు. డాక్టర్ వాసిలీవ్ మాట్లాడుతూ "రష్యాలో ఈ శక్తులపై అధ్యయనం గత ముప్ఫై సంవత్సరాల నుంచి చాలా తీవ్రంగా జరుగుతూంది. దీనికి సంబంధించిన పరిశోధనా నిలయాలు ఉన్నాయి. కానీ ప్రభుత్వం వీటిని అంగీకరించాలంటే తగిన ఋజువులు కావాలి, అందువలన ఇంతకాలం ఆగవలసి వచ్చింది. ఇపుడు నేను ఎటువంటి పరీక్షకైనా సిద్ధంగా ఉన్నాను. నాకున్న టెలీపతీ శక్తి ద్వారా, ఎదురుగా ఉన్నవారి మనసుకి ఎటువంటి సందేశాలనయినా అతి సునాయాసంగా పంపగలను. నేను అనుకున్నది, వారిచేత అనిపించగలను, ఈ శక్తిని మనదేశంలో పోలీసుశాఖలోనూ, గూఢచారి శాఖలోనూ, దేశరక్షణ శాఖలోనూ ఉపయోగించుకుంటే మనం ఊహించినంత అద్భుత కార్యాలను చేయవచ్చు అని" ప్రకటించాడు. "అమెరికాలో ఈ శాస్త్రంపై ఎందరో మేధావులు అధ్యయనం చేసి ఎన్నో కొత్త ప్రయోగాలు చేస్తున్నారు. జలాంతర్గాములలో పయనిస్తున్న నావికాదళం వారికి టెలీపతీ ద్వారా సందేశాలను పంపి సత్ఫలితాలను పొందుతున్నారు. మనదేశం కూడా కొన్ని కట్టుబాట్లను సడలించి, అనవసర అనుమానాలను తొలగించుకుని, ఈ శాస్త్ర అధ్యయానికి కృషిచేస్తున్న వారిని ప్రోత్సాహమివ్వాలని" కూడా కోరారు.

ఆ మరు సంవత్సరమే అరవైతొమ్మిది సంవత్సరాల వయసుగల వాసిలీవ్‌ను లెనిన్‌గ్రాడ్ యూనివర్శిటీలోని పేరా సైకాలజీ శాఖ అధ్వర్యంలో 'స్పెషల్ లేబరటరీ' స్థాపించి దానికి అధిపతిగా నియమించారు. దానికి కారణం వాసిలీవ్‌కుగల కీర్తి ప్రతిష్ఠలే. ప్రముఖ డాక్టరుగా, సోవియట్ అకాడమీ ఆఫ్ మెడిసిన్‌లో ముఖ్య సభ్యుడిగా, లెనిన్‌గ్రాడ్ యూనివర్శిటీ, ఫిజియాలజీ శాఖకు ఛైర్‌మెన్‌గా, రష్యా దేశపు కీర్తిని పెంపొందించడానికి కృషి చేసిన దేశ భక్తుడిగా, అత్యంత ప్రతిష్ఠాకరమైన "లెనిన్ అవార్డు"ను పొందిన ప్రముఖుడిగా గుర్తించబడిన వాసిలీవ్ అతీంద్రియ శక్తులపై ఎన్నో ప్రయోగాలుచేసి ఒక ఖచ్చితమైన అభిప్రాయానికి వచ్చి, ఘంటాపథంగా ఈ శక్తులున్నాయని ఋజువు చేయటంతో అతను కోరిన ప్రకారం లేబరటరీని స్థాపించారు. ప్రపంచ దేశాలన్నిటిలోనూ ప్రభుత్వ ఆధీనంలో అతీంద్రియ శక్తులు అధ్యయనం చేయడానికి స్థాపించిన రెండు ప్రయోగశాలల్లో ఇదొకటి.

వాసిలీవ్ ప్రయోగాలు ప్రారంభించిన తరువాత, సిక్స్త్ సెన్స్, ఈ. ఎస్. పి. (ఎక్స్‌ట్రాసెన్సరీ పెర్‌సెప్షన్) అనబడే ఈ అతీంద్రియ శక్తులు కలిగి ఉన్న వారెందరో ముందుకువచ్చి తమలో దాగి ఉన్న శక్తులను కనుగొన్నారు. వాసిలీవ్ ఈ శక్తులున్న ఎందరినో కనుగొని వారిచేత అత్యంత ఆశ్చర్యకరమైన కార్యాలు చేయించి అందరికీ చూపించాడు. అతని పరిశోధనలలో ఎంతో మంది చక్కని టెలిపతిస్ట్‌లు (ఎదురుగా లేదా దూరంగా ఉన్న వారి మనసుకి సందేశాలు పంపటంలో సిద్ధహస్తులు), క్లయర్ వాయంట్లు (ఒక ప్రదేశంలో జరుగుతున్నవి కళ్ళకు కట్టినట్లుగా చెప్పగల సమర్థులు) డౌజర్లు (ఒక చిన్న కర్రసాయంతో నేలను పరీక్షించి ఎక్కడ నీళ్ళు పడతాయో చెప్పగలిగే శక్తి గలవారు) సైకోకెనసిన్ ఎక్స్‌పర్ట్స్ (కళ్ళతో చూస్తూ వస్తువులలో కదలిక కల్పించేవారు) ఎందరో తేలారు.

చేతులతో ముట్టుకోకుండా కేవలం కళ్ళతో చూస్తూ వస్తువులలో కదలిక కల్పించడంలో అందెవేసిన చెయ్యిగా ప్రపంచమంతా గుర్తించిన ప్రముఖ రష్యా మహిళ నెల్యామిఖాయిలోనా పై కూడా డాక్టర్ వాసిలీవ్ ఎన్నో పరిశోధనలు, పరీక్షలు సలిపి ఆమెను ఒక అద్భుత మహిళగా వర్ణించారు. ఆమెపై వాసిలీవ్ పరీక్షలు పరిశోధనలు చేసినపుడు కొందరు అవి ఫిల్మ్‌తీసి చిత్రాలుగా ప్రదర్శించారు. ఆ చిత్రాలకు రష్యాలోనేకాక అమెరికా, ఇంగ్లండు దేశాలలో ఎంతో క్రేజ్ ఇప్పటికీ ఉంది. నెల్యా అద్భుతశక్తి గురించి రష్యాలోని "మాస్కో ప్రావ్‌ద" పత్రిక విశేషంగా ప్రచురించింది.

డాక్టర్ వాసిలీవ్ తాను 1930 నుంచి కొనసాగిస్తున్న పరిశోధనలన్నిటినీ క్రోడీకరించి 1962లో "ది ఎక్స్‌పెరిమెంట్స్ ఇన్ మెంటల్ సజెషన్" అనే పుస్తక రూపంలో వివరించారు. రష్యాలో ఈనాటికీ పారాసైకాలజీ శాస్త్రజ్ఞులు ఈ గ్రంధాన్ని ఒక ముఖ్యమైన రిఫరెన్సు పుస్తకంగా పరిగణిస్తున్నారు. అలాగే వాసిలీవ్ రచించిన "ది మిస్టీరియస్ ఫినోమినా ఆఫ్ ది హ్యూమన్ మైండ్" అనే పుస్తకంలో మనిషికి పంచేంద్రియాలే కాకుండా మరో అదృశ్యమైన ఇంద్రియశక్తి ఉందని, అదే అతీంద్రియశక్తి అనీ, ఆ శక్తితో మనవాతీత కార్యాలను ఎన్నో చేయవచ్చునని రాసారు.

డాక్టర్ వాసిలీవ్ ప్రయోగాలు విజయవంతమవటంతో ప్రభుత్వం కూడా ఆ శాస్త్రాన్ని

[66 వ పేజీ చూడండి]



'కోడలు దిద్దిన కాపురం'లో నళిని

# సినిమా విశేషాలు

-జి. వి. జి.

## "మహానగరంలో మాయగాడు"లో పదవుల తారుమారు ప్రహసనం

ఎస్ ఐ లింగం (అల్లు రామలింగయ్య) స్టేషన్‌లోకి వస్తూండగా హెడ్ కానిస్టేబుల్ గోపాలం (రావు గోపాలరావు) సెల్యూట్‌చేశాడు ఆ సెల్యూట్‌ను లింగం నిర్లక్ష్యంగా అందుకుని, "మన టూ టౌన్ ఏరియాలో శాంతి భద్రతలు ఎలా ఉన్నవి ?" అని ప్రశ్నించాడు

"బాగానే ఉన్నాయి మూడు దొంగతనాలు, ఆరు యాక్సిడెంట్లు, ఒకే ఒక మర్డర్ కేసూ " గోపాలం జవాబు

"షటప్ ! నే నడిగింది కేసులు గురించి కాదు, నేను ఏం చెప్పినా 'ఎస్సార్' అనటం నీ డ్యూటీ "

'ఎస్సార్ "

"నేను ఏమన్నా చవటననుకుంటున్నావా?"

"ఎస్సార్ "

"ఆఁ !"

"మీరే అనమన్నారుకదా, సార్ ?"

"షటప్ ! నా పేరు చెబితే పశువులు వాల్ పోస్టర్లు కూడా తినడం మానేస్తాయి తెలుసుకో !" అంటూ లింగం రీవిగా టేబుల్ దగ్గరికెళ్లి, "ఏమిటి ఈ దుమ్ము ? ఈ వేళ తుడిచావా ?" హూంకరించాడు

"ఎస్సార్ రెండుసార్లు దులిపాను, సార్ !"

"నేను థర్డ్ డిగ్రీ ఆర్డరువేస్తున్నాను తుడిచెయ్ ఇవాళ నీ డ్యూటీ ఏమిటో

[illegible] లో విజయశాంతి





దీప "మరావా రౌడి"



"ఈ తీర్పు ఇల్లాలిది"లో భానుప్రియ

తెలుసా ?'

"మార్కెట్ సెంటర్లో బీటు కాయటం

"కాదు, ఆ డ్యూటీ ఇంకొకడికి వేస్తాను నువ్వు మా ఇంటికెళ్ళి, నా బట్టలుతికేసి, ఇస్త్రీ చేసి వచ్చేయ్"

"చీకటితోనే లేగిసేసి ఆ పని చేసేసి, డ్యూటీకి వస్తాను, సార్! మరీ పట్టపగలు నలుగురు చూస్తూంటే బట్టలుతకడం "

"అలా సిగ్గుపడితె జీవితంలో ఎలా పైకి వస్తావయ్యా? కుదరదు ఇవ్వాళే వెళ్ళి, ఆ పని చేసేయ్ ఆ తర్వాత మార్కెట్‌కి వెళ్ళి బజారు చేసుకొచ్చేయి ?"

"డబ్బులివ్వండి, సార్ రోజూ ఫ్రీగా అడుగుతూంటే చేపల బజారులో మొహంమీద ఉమ్మేసు న్నారు "

"తుడిచేసుకోవయ్యా, అది చేతకాకపోతే, నీ జేబులో డబ్బులెట్టి పట్టుకురా !"

"నా దగ్గర డబ్బులు " నీళ్ళు నమిలాడు గోపాలం

లింగం గుడ్లురిమాడు "అధిక ప్రసంగం చేశావంటే ప్రమోషన్ లిస్ట్‌లోంచి నీ పేరు తీయించేస్తాను గో!"

గత్యంతరం లేక ఏడ్పు ముఖం పెట్టి వెళ్ళి పోయాడు గోపాలం

కొంత కాలానికి ఎస్ ఐ లింగం డ్యూటీని నిర్లక్ష్యం చేసి హాస్పిటల్ నుండి హంతకుడు పారిపోవడానికి కారకుడయ్యాడని కానిస్టేబుల్‌గా రివర్ట్ చేయబడ్డాడు ఇంతలో కానిస్టేబుల్ నుండి ఎస్ ఐ గా ప్రమోట్ చెయ్యబడ్డాడు గోపాలం

స్టేషన్‌లో కొచ్చిన గోపాలంను చూసి లింగం ప్రయాసతో సెల్యూట్ చేశాడ

"ఏమిటా సెల్యూట్ చేయడం? జవాన్ అనేవాడు జెండాకొయ్యలాగా తిన్నగా నిలబడి జబర్దస్తీగా సెల్యూట్ చేయాలి "

"రివర్షన్ కదా, గోపాలం! ఆ షాకుతో భోం చేయటం లేదు "

"గోపాలం! ముందా పిలుపు మార్చు! నేనెవర్ని? నేనిప్పుడు సబ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసు నువ్వు ఆర్డినరీ కానిస్టేబుల్‌వి అండర్‌స్టాండ్? ఇవ్వాళ నా టేబుల్ తుడిచావా?"

ఏదో ఘనకార్యం చేసినట్లు తల ఊపుతూ, "మూడుసార్లు తుడిచాను, సార్!" అన్నాడు లింగం

"ఎందుకు తుడిచావ్? నువ్వు కానిస్టేబుల్‌వా లేక పోలీసు స్టేషన్ స్వీపర్‌వా? ఇక ముందెప్పుడూ టేబుల్స్ తుడవ్వొద్దు ఇవాళ నువ్వు చేయవలసిన డ్యూటీ ఏమిటో తెలుసా?'


"తెలుస్సార్ మీ ఇంటికెళ్ళడం, మీ బట్టలుతకడం, ఇస్త్రీ చేయడం, తర్వాత మార్కెట్‌కు వెళ్ళి బజార్ చేసుకురావడం "

"నోర్మూయ్! ఇలాంటి తప్పుడు పనుల నువ్వు చెప్పినట్టు నేను చెప్తాననుకున్నావా?"

'అయితే, మార్కెట్ కెళ్ళి, బీటు కాయమంటారా, సార్?"

"వద్దు వచ్చేపోయే బళ్ళ దగ్గర లంచాలు గిల్లేయ్యడానికా? అసలు నువ్వు సబ్ ఇన్‌స్పెక్టర్ అయిననాటి మంచి లెఫ్ట్‌రైట్‌లే మరచి

'రారాజు' కృష్ణంరాజు





జయసుధ 'మహా సంగ్రామం'

పోయావు ఒకసారి నీ రైట్‌హాండ్ చూపించు

లింగం తనరెండు చేతులువంక చూసుకుని తికమకలు పడుతూ, ఎడమ చేతిని చూపించాడు

గోపాలం కస్సుమన్నాడు 'అది రైట్ హాండా? చెయ్యిదించు మన స్టేషన్‌కు ఎదురుగా ఉన్న మైదానంలోకెళ్లి, సాయంకాలం వరకు లెఫ్ట్‌రైట్ కొట్టు ''

''ఎండలు మండిపోతున్నాయి, సార్!''

''ఏం? కూడా నన్ను గొడుగు పట్టుకుని తిరగమంటావా? డూ అండ్ డై గో!''

ఏడ్పు ముఖంతో సెల్యూట్ చేస్తూ లింగం బయటకు వెళ్లాడు

# సినిమా

చిరంజీవి హీరోగా విజయ బాపినీడు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మించే శ్యాం ప్రసాద్ ఆర్ట్స్ ''మహానగరంలో మాయగాడు'' చిత్రానికి జంధ్యాల సంభాషణల కర్త

## "దేశంలో దొంగలు పడ్డారు" చివరి షెడ్యూల్

''అవినీతికి, అన్యాయానికి అడ్డంపడుతూ అందుకు పాల్పడేవారి నెత్తిమీద మొట్టికాయ కొట్టినట్లు బుద్ధిగరపే చిత్రం,'' అన్నారు కృష్ణ ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే ఈ తరం పిక్చర్స్‌వారి పై చిత్రంలో సుమన్, విజయశాంతి, ఈశ్వరరావు, ప్రసాద్‌బాబు ఎ పిల్ నారాయణ రాజేంద్ర ప్రసాద్, సాక్షి రంగారావు, వేలు, వీరభద్రరావు, భీమరాజు నారాయణమూర్తి, శివరామరెడ్డి, గ ర గ, పి జె శర్మ, కృష్ణ చైతన్య మల్లికార్జునరావు, రాజ్యలక్ష్మి, వేజెళ్ళ రాజేశ్వరి, లక్ష్మీప్రియ, మాస్టర్ సంజయ్ వగైరా నట వర్గం ఎం వి ఎస్ హరనాధరావు మాటలు, చక్రవర్తి స్వరకల్పనలో అదృష్టదీపక్, లక్ష్మీ నారాయణ గీతాలు రాశారు ఆర్ రామారావు ఛాయ, రంగారావు శిల్పం, చౌదుల సుబ్బారావు కూర్పు, ముత్యాల సుబ్బయ్య సహ దర్శకత్వంతో ఈ చిత్రాన్ని నిర్మించే పోకూరి వెంకటేశ్వరరావు 'మే 5 నుంచి 15 వరకు ఒంగోలులో, మే 20 నుంచి 30 వరకు మద్రాసులో మొత్తం షూటింగ్‌ను ముగించాం,'' అన్నారు వీరి ''వేట భారతం'' కన్నడ చిత్రం కర్నాటక రాష్ట్రంలో త్వరలో విడుదల కానున్నది

'అభిమన్యుడు'లో శోభన్‌బాబు, సిల్క్‌స్మిత





'మంగమ్మగారి మనవడు'లో సుహాసిని

## కళామాధురి క్రియేషన్స్ పతాకంలో దర్శక నిర్మాత జనార్థన్ చిత్రాలు

''కాలేజ్ బాక్‌గ్రవుండ్‌తో 'కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళు!' అనే చిత్రానికి ఆగస్ట్‌లో పాటలు రికార్డ్ చేస్తాను సెప్టెంబర్ చివరి వారం నుంచి అక్టోబర్ ఆఖరివారం వరకు వైజాగ్ గరివిడి, విజయనగరం ప్రాంతాలలో ఒకే షెడ్యూల్‌లో షూటింగ్‌కు సన్నాహాలు చేస్తున్నాను ఇందులో నరేష్, రాజేష్, బాలాజీ, శుభలేఖ సుధాకర్‌తో పాటు ఇద్దరు కొత్త హీరో లుంటారు హీరోయిన్‌లు కూడా కొత్త వారినే పరిచయం చేయాలనుకుంటున్నాను ఒక ప్రత్యేక తరహా లెక్చరర్ పాత్రను నేను నిర్వహిస్తున్నాను ఈ ఎక్చర్‌కు సత్యామూర్తి డైలాగ్స్ రాస్తున్నారు దీనికి ముందుగా జూలై–ఆగస్టులలో ఒక ఫుల్ లెంగ్త్ కామెడీని చంద్ర మోహన్ హీరోగా ఎం ఎస్ కోటారెడ్డి డైరెక్షన్‌లో నిర్మిస్తున్నాను,'' అని తెలియ జేశారు జనార్దన్

## "గూండాలకు గూండా"

చెల్లెలికి అనురాగాన్ని పంచి ఇచ్చే అన్నగా, ఖిస్టర్ మిరండాగా రజనీకాంత్ ద్విపాత్రాభినయం హైలైట్. రాధ నాయిక. చెల్లెలుగా నళిత మొత్తం ఎన్నెండున్నర వేల అడుగుల నిడివిగల ఈ చిత్రంలో రెండే రెండు మాటలు మాట్లాడుతూ హావభావాలతో ఆకట్టుకుంటుంది. సుదర్శన్ విలన్. చిత్రం క్లైమాక్స్ టైటిల్ మాస్‌ను ఆకర్షించేది అయినప్పటికీ మహిళలకు కావల్సిన సెంటిమెంట్స్, కడుపుబ్బ నవ్వించే హాస్యం, సిల్క్ స్మిత నృత్యాలు ఇతర ఆకర్షణలు. ఎం. ఎస్. విశ్వనాథన్ సంగీత దర్శకత్వంలో రాజశ్రీ రాసిన నాలుగు పాటలు రికార్డులుగా త్వరలో విడుదల కానున్నాయి. ఎక్కువ జూన్‌లో రిలీజ్ అన్నారు మన సత్యం. ఈయన సమర్పించే అజయ్ ఆర్ట్ క్రియేషన్స్ మూడవ చిత్రం "గూండాలకు గూండా"కి ముక్తా వి. శ్రీనివాస్ దర్శకుడు. సంజయ్ వంశీ నిర్మాతలు.

## ఊటీలో "ముక్కోపి"

మే 16 నుంచి 22 వరకూ ఊటీలో జరిగిన రెండవ షెడ్యూల్‌లో నరేష్ రాధలపై రెండు పాటలు ఎక్స్పోజ్ చేశాం. జూన్ జూలై నెలల్లో జరిగే షెడ్యూల్స్‌తో మొత్తం షూటింగ్ పూర్తయి పోతుంది అన్నారు విజయనిర్మల. ఈమె స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఎన్. రమానంద్ నిర్మాతగా కృష్ణ సమర్పించే శ్రీ విజయకృష్ణా మూవీస్ "ముక్కోపి" చిత్రంలో సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య, సుధాకర్, రమాప్రభ, అన్నపూర్ణ తక్కిన నటవర్గం. సత్యానంద్ మాటలు, చక్రవర్తి సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, తోట యాదు శిల్పం, ఆదుర్తి హరనాథ్ కూర్పు, ఎస్. రవికుమార్ నిర్వహణతో ఎస్. రఘువార్ సహ నిర్మాత.



గూండాలకు గూండా లో రజనీకాంత్, రాధ

## "గడుసుపిండం"గా సుమన్

రాజా అనే కుక్క ఎంతో విస్మయం కల్గిస్తుంది. సుమన్‌కు జతగా సురేఖ నటించింది. ఇంకా భానుచందర్, మనోరమ, అనూరాధ, తేంగా శ్రీనివాసన్, సుందరరాజన్ నటించారు అన్నారు నిర్మాత స్వర్ణాంబిక. మాటలు పాటలు గోపీ రాశారు. ఇళయరాజా సంగీతం, రాజరాజన్ ఛాయ, గౌతమ్ కూర్పుతో కె. నారాయణన్ కథ సమకూర్చి దర్శకత్వం నెఱపిన స్వర్ణాంబికా మూవీస్ "గడుసుపిండం" చిత్రం జూలై మొదటి వారంలో విడుదలవుతుంది.

ముక్కోపి లో నరేష్, రాధ



## భాగ్యరాజ్ రచన, దర్శకత్వంతో పాటు నాయిక పాత్ర నిర్వహించే "అమ్మాయిలూ! ప్రేమించండి!"

రహస్యంగా ప్రేమిస్తే ఎల్లలు వెడిపోయే ప్రమాదముందని తల్లిదండ్రులు హెచ్చరించడం సహజమే. ఐతే పెద్దలకు వరాన్వేషణ భారాన్ని తప్పించి చక్కని జీవితభాగస్వామిని ఎన్నుకుని ప్రేమించి పెళ్ళి చేసుకోండి — అనే సందేశం ఇవ్వాలని నా సంకల్పం. నేల విడిచి సాము చేసే అమ్మాయిల ఆశల చూట్టూ అల్లిన ఈ కథలో నిరుద్యోగ, అధిక జనాభా సమస్యలను గూర్చి కూడా చర్చించడం జరిగింది అన్నారు కె. భాగ్యరాజ్. ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంతో పాటు నాయక పాత్ర నిర్వహించే "అమ్మాయిలూ! ప్రేమించండి!" చిత్రం షూటింగ్ కోయంబత్తూరుకు దగ్గరున్న ఈయన స్వస్థలం గోపిచెట్టిపాళెంలో నెల రోజుల పాటు జరిగి జూన్ 20కి పూర్తయింది. మాజీ మేజర్ పాత్ర ధరించే శివాజీగణేశన్‌తో పాటు భాగ్యరాజ్ గురువు భారతీరాజా తార

ఊర్వశి గౌరవ పాత్రల్లో కనిపించడం ఓ విశేషం నాయికలుగా రాధిక పూర్ణిమ నవ వటి యువరాణి హీరో అయిదుగురు చెల్లెళ్ళుగా ఉమ సంయుక్త భవాని ఆదిగాగల వారు పాల్గొన్నారు ఇళయరాజా సంగీతం వి రామకృష్ణ ఛాయ సోమయ్య శిల్పం వెల్వానాథన్ కూర్పు చిన్న నృత్య దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రం ఆగస్టు 10న విడుదలవుంది

## "ముద్దుల మల్లిక"

తెనాలి తాలూకా ఎడ్లపల్లిలో జూలై 2 నుంచి ఆగస్టు 10 వరకు ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తిచేస్తాం అన్నారు బొబ్బిలి ప్రకాశరావు ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో మెహబూబ్ బేగం నిర్మించే మెహబూబ్ ప్రొడక్షన్స్‌వారి పై చిత్రంలో రామకృష్ణ నరసింహరాజు సంగీత విజయచాముండేశ్వరి మల్లిక కె వి లక్ష్మి జయవాణి ఎం విజయలక్ష్మి ఎ హెచ్ కృష్ణమూర్తి భీమేశ్వరరావు వై వి రాజు కొండలరావు పాత్రధారులు హరిబాబు మాటలు మాధవరావు సంగీతం ఎ హెచ్ యజ్ఞనారాయణ ఛాయ శేషు నృత్యాలు టి వి నరసింహారావు సహకార దర్శకత్వం మెహబూబ్ సుభాన్‌ఖాన్ నిర్వహణతో పళని సహనిర్మాత

చిన్నారి ఊహలు (ఫోటో డా యలమంచిలి శివాజీ)






"ఇదంతా 'న్యూస్‌రీల్'గా తీస్తున్నారు కాస్త బాగా నటించు!"

## చిరంజీవి హీరోగా ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మాత కె ఎస్ రామారావు "ఛాలెంజ్"

కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని చిరంజీవి తాపత్రయమైతే కేవలం ధనార్జనే ప్రధానం రావు గోపాలరావుకి వీరిద్దరి మధ్య జరిగే సంఘర్షణే చివరికి ఛాలెంజ్‌గా మారుతుంది యండమూరి వీరేంద్రనాథ్ నవల డబ్బు టు ది పవర్ ఆఫ్ డబ్బు ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం అన్నారు డైరెక్టర్ ఎ కోదండరామిరెడ్డి చిరంజీవి విజయశాంతి సుహాసిని సిల్క్‌స్మిత రావు గోపాలరావు గొల్లపూడి మారుతీరావు రాజేంద్ర ప్రసాద్ ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు శాయినాథ్ చిత్రానువాదం సత్యమూర్తి సంభాషణలు ఇళయరాజా సంగీతం లోక్‌సింగ్ ఛాయ భాస్కరరాజు శిల్పం తార నృత్యాలు కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు అజయ్ సహకార దర్శకత్వం ఎం కృష్ణమోహన్‌రెడ్డి సహ దర్శకత్వంతో ఎ శాయి ప్రసాద్ — మోహన్ నిర్మాణ సారధ్యం వహిస్తున్నారు ఏప్రిల్ 16 నుండి మే 10 వరకు 25 రోజులపాటు ఏకబిగిన విశాఖపట్నం శ్రీకాకుళం వంశధార ప్రాజెక్టు వగైరా నవలలోని 60 వివిధ పరిసరాలలో షూట్ చేశాం జూలై నెలాఖరు రిలీజ్ చేయాలనుకుంటున్నాం అని ఈ చిత్ర నిర్మాత క్రియేటివ్ కమర్షియల్ అధినేత కె ఎస్ రామారావు వివరించారు ★


వల్లభనేని శ్వేతలానా సమర్పించు శ్వేతచిత్ర ఇంటర్నేషనల్
శ్రీమతి కావాలి
భార్య+భర్త × ఆశయాలు ఆవేశాలు
అనుభవాలు, అనుభూతులు
=శ్రీమతి కావాలి
A
లక్ష్మీ ఫిలింస్
జనార్దన్ ❀ శివశంకర్
DIMPLE


విజయ బాపినీడు
LAKSHMI PUBS
శ్యాంప్రసాద్ ఆర్ట్స్
మహానగరంలో
మాయగాడు
నిర్మాత మాగంటి రవీంద్రనాథ్ చౌదరి

# ఉపాయంతో నాటకం

బి.వి.యస్.నాగవర్ధని

**ఆ**రోజు పేపరులో "ఇల్లు అమ్మబడును" ప్రకటన చూసాడు రాఘవరావు వివరాలు నోట్ చేసుకుని, ఆదివారం వెళ్లి యిల్లుచూసి— యజమానితో మాట్లాడి వచ్చాడు ఆరుగదుల యిల్లు మూడువందల గజాల స్థలం ఇరుగు—పొరుగు బాగుంది పెద్ద ఉద్యోగస్తులే అందరూ బస్‌డిపో వుండటం వల్ల, నగరంలో అన్ని చోట్లకూ బస్సు సౌకర్యం వుంది

పదేళ్ళక్రితం రాఘవరావు, ఏడువేలు పెట్టి స్థలం కొన్నాడు దాని విలువ ప్రస్తుతం లక్ష దాకా వుంది ఇంటి నిర్మాణం ఈ రోజుల్లో యిల్లు కట్టడం అంటే మాటలుకాదు అందుకని కట్టిన ఇల్లే కొనాలనుకొన్నాడు అందుకు స్థలం అమ్మితే లక్ష ఆఫీసులో యింటికోసం డెబ్భై వేలదాకా అప్పు దొరుకుతుంది ప్రావిడెంటు ఫండు, బాంకు, స్నేహితుల దగ్గర దాదాపు ఏభై వేలు దాకా ముడుతుంది

తను చూసిన యింటి ఖరీదు రెండు లక్షలు

ఈ పద్దతే బాగుందనిపించింది రాఘవరావుకు

'మీరు యిల్లు ఎందుకు అమ్ముతున్నట్లు?' మాట వరసకు అడిగాడు

"నాకు పెళ్ళికెదిగిన కూతుళ్ళిద్దరున్నారు కట్నాలు ఎలా పలుకుతున్నాయో చూస్తున్నారుగా ! మా అబ్బాయి యింజనీరింగ్ కోర్సు సీటుకోసం నలభై వేలు డొనేషను కట్టాలి నాకింక రెండేళ్ళు సర్వీసుంది రిటైరయ్యాక మావూరు వెళ్ళి స్థిరపడాలనుకొంటున్నాను" చెప్పాడు యింటి యజమాని

రాఘవరావు అడ్వాన్సుగా యిరవై వేలు యిచ్చాడు అగ్రిమెంటు రాసుకొన్నారు తన స్థలం అమ్మకానికి పేపరు ప్రకటన యిచ్చాడు

నెలరోజుల్లో రాఘవరావు స్థలం అమ్మటం, తను యింటి యజమాని అవడం జరిగిపోయింది కొత్తయింటికి సున్నం వేయించాడు అప్పటికే ఆ యింటిలో ఒకతను అద్దెకుంటున్నాడు తనని ఖాళీ చేయించి ఇమ్మని రాఘవరావు అడగలేదు ఎటూ తను ఒక భాగం అద్దెకివ్వాలి కనుక అంగీకరించాడు పాతయింటి యజమాని యిల్లు అప్పగించాడు పదిహేనురోజుల తరువాత రాఘవరావుకో విషయం తెలిసింది—తన యింట్లో అద్దెకుంటున్న వెంకట్రావు పేచీకోరువాడని అతనితో గెలవలేకే యిల్లు అమ్ముకున్నాడని కాని అద్దె విషయంలో చాలా నిక్కచ్చిమనిషని అయితే తనూ గమనించకపోలేదు, వెంకట్రావు రాత్రిళ్ళు తాగి భార్యను కొట్టటం అరవటం

ప్రస్తుతం రాఘవరావుకు మనశ్శాంతి లోపించింది ఇంటి యజమానిగా నాలుగైదు సార్లు చెప్పి చూసాడు వెంకట్రావు వినకపోగా, ఎదిరించాడు "నా యిష్టం నువ్వెవడివి చెప్పేందుకు?" అన్నాడు

రాఘవరావు ఇంజనీరు ఓ మామూలు ఉద్యోగిచేత అలా అనిపించుకోవటం బాధగానే వుంది మవునం ఒక్కొక్కసారి అనేక విధాలుగా మంచి చేస్తుందని అతని విశ్వాసం

అయితే వెంకట్రావుని ఏ విధంగా ఖాళీ చేయించాలి? ఓ సమస్య అయింది రాఘవరావుకు రాజారావు గుర్తుకొచ్చాడు

*　　*　　*

రాజారావు మద్రాసు డెపుటేషను మీద బదిలీ అయి వెళ్ళినప్పుడు, రాఘవరావు ఆ యింట్లో అద్దెకు దిగాడు మూడుగదుల యిల్లు, మూడేళ్ళ కాలపరిమితి, నాలుగు వందల అద్దె ఒప్పందం నెల తరువాత అతను ఓ కారు కొన్నాడు భార్య ఉద్యోగం చేస్తోంది పిల్లలు ఎక్కడో దూరంగా వున్న పెద్ద స్కూల్లో చదువుకుంటున్నారు— రెండు బస్సులు మారివెళ్ళాలి తన ఆఫీసు కూడా చాలాదూరం డబ్బు ఖర్చు, కాలయాపన, రాఘవరావుచేత కారు కొనిపించింది

కాని రాఘవరావుకు ఓ కొత్త సమస్య వచ్చిపడింది కారు లోపల పెట్టేందుకు లోపల గారేజి సౌకర్యంలేదు పోనీ, లోపల పెట్టాలన్నా కారు లోపలికి ప్రవేశించలేదు, దారి చాలా చిన్నది కావటం వల్ల ప్రహరీగోడ కారు ప్రవేశించినంతమేర పగుల కొట్టిస్తే ఆలోచన బాగానే వుంది ఆచరణవల్లే ఎన్నో ఇబ్బందులు అనేక షరతులమీద యజమాని తనకీ యిల్లు యిచ్చాడు ఎలాగ?

నిజానికి ఆ కాలనీ ఒకప్పుడు పల్లపు ప్రాంతం వర్షంనీళ్ళు వారం పదిరోజులైనా ఎక్కడికీ పోయేవికావు పక్క కాలనీవాళ్ళు అక్కడ మట్టిని తవ్వి తమ యిళ్ళల్లో పోసుకోవటంవల్ల, వానాకాలంలో అది చెరువుగా కనిపించేది ఆ తరువాత యీ కాలనీ వెలిసింది

పదిహేనురోజులపాటు భారీ వర్షాలు కురవటంవల్ల, ఆ కాలనీ యీసారి చెరువు కాలేదు సముద్రం అయింది ఫలితంగా రాఘవరావు వుంటున్న ప్రహరీగోడ పడిపోయింది ఈ విధంగా కారు లోపల పెట్టేందుకు అవకాశం ఏర్పడింది అయితే యింటి యజమాని రాజారావుకు, కొందరు అభిమానులు రాఘవరావే గోడ పడగొట్టించాడని తెలిపారు

రాజారావు కోపం హిమాలయాల కెగిసింది పెరట్లో నాటించిన చెట్లు, మొక్కల విషయం కూడా తెలిసేసరికి మరింతగా బాధపడిపోయాడు ఆ ఖాళీ స్థలంలో రెండు గదులువేసి, అద్దెకివ్వాలనుకున్న ఆలోచనని రాఘవరావు పాడు చేసాడు ఇంటి యజమాని పక్కన లేకపోతే అద్దెవాళ్ళ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు అడ్డు వుండదు ఎవరిచ్చారీ అధికారం తనకు? — అంటూ నిద్ర పాడు చేసుకోసాగాడు ఈ డెపుటేషను వల్ల రెండు వందలు లాభం అదే అక్కడే వుంటూ, యినస్పెక్షనులో వుండటం వల్ల నాలుగు వందల మిగుల్చుకోవచ్చు, సొంత యింటిలో వుంటూ — కొత్త ఆలోచన చోటు చేసుకుంది ఈ ఆలోచన వెంటనే కాగితంమీద పెట్టేసాడు ఈ విషయాన్ని రాఘవరావుకు తెలిపాడు — రెండు నెలల్లో యిల్లు ఖాళీ చేయవలసిందని ఆరోగ్య కారణాలవల్ల డెపుటేషను రద్దు చేయించుకోవలసి వచ్చిందని అప్పటికి రాఘవరావు ఆ యింటిలోకొచ్చి పదిహేను నెలలయింది ఇంత హఠాత్తుగా ఈ నగరంలో యిల్లు దొరుకుతుందా? సరిగ్గా మూడునెలల తరువాత రాజారావు తిరిగివచ్చేసాడు — ఫామిలీ, సామానులతో — లారీమీద అప్పుడు రాఘవరావు, తండ్రిని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్ళే ప్రయత్నంలో వున్నాడు

"మీకు వారంరోజులు వ్యవధి ఇస్తున్నాను ముందరగదిలో నా సామానులు పెట్టుకుంటాను మేము మా చెల్లెలుగారింట్లో వుంటాము మీకు యిదివరకే ఖాళీ చేయమని ఉత్తరం రాస్తే ఇంకా, యిల్లు దొరకలేదనడం బాగోలేదు" అంటూ సామానులు లోపల సర్దేసాడు రాజారావు

రెండు గంటలకు రాఘవరావు ఆసుపత్రి నుండి తిరిగొచ్చాడు

''ఇంత హఠాత్తుగా ఖాళీ చేయమంటే ఎలాగ ?'' అడిగాడు రాఘవరావు తాను రాసిన ఉత్తరం గురించి గుర్తు చేసాడు రాజారావు

''మీరు మూడేళ్ళవరకూ యిల్లు ఖాళీ చేయనవసరం లేదని చెప్పారుకదా !''

''నిజమే అది అప్పటి పరిస్థితి ''

ఇద్దరి మధ్యా ఘర్షణ పెరుగుతోంది చేతులు కలుపుకొనే పరిస్థితి రాబోతుందని గుర్తించారు కొందరు కాని రాఘవరావు అందుకు వెనుకంజ వేస్తున్నాడు

అప్పుడు, రాజారావు పక్కింటి యజమాని కల్పించుకున్నాడు

''మా అవుట్ హౌస్ ఖాళీగానే వుంది రాఘవరావుగారు ఖాళీ చేసేవరకు అందులో వుండచ్చు మీకు సరిపోతుంది '' చెప్పాడు రాజారావుతో

''ఆ విషయం ఆయనకు చెప్పు'' అన్నాడు రాజారావు

''నేను శాఖాహారులకే యిస్తాను'' పక్కింటి యజమాని చెప్పాడు

''ఇంతకీ మీరు అవుట్ హౌసులోకి వెడుతున్నట్టే కదా !'' రాఘవరావు నుద్దేసించి అడిగాడు రాజారావు

''మీరు మర్యాదగా గదిలో పెట్టిన సామానులు తీయకపోతే, అవి రోడ్డుమీద వుంటాయి '' రాఘవరావు హెచ్చరించాడు

''అనవసరంగా గొడవ దేనికి ఆయన చెప్పేదాన్లో న్యాయం వుంది పదండి మనింటికెడదాం !'' అంటూ రాజారావుని లేవదీసాడు

రాజారావు పక్కింటి అవుట్ హౌసులోకి సామానులు మార్చి, అందులో వుండేందుకు నిశ్చయించుకున్నాడు

రెండు నెలల తరువాత రాఘవరావు యిల్లు ఖాళీ చేసేసాడు

వారం రోజుల తరువాత అవుట్ హౌసు యజమాని రాజారావుని అడిగాడు

''మీరు ఎప్పుడు మీ యింట్లోకి మారుతున్నారు ?'' అని

కాని రాఘవరావు ఖాళీచేసిన రెండు రోజులకే మరొకరికి అద్దె కిచ్చేసిన విషయం ఎలాచెప్పాలాని ఆలోచిస్తున్నాడు రాజారావు ఈ విషయం పక్కింటి యజమానికి తెలియకపోలేదు రాజారావు ఏం చెప్తాడో అని తెలుసుకొనేందుకు మాత్రమే యీ ప్రశ్న

''మీకు ఆరు నెలలు గడువు యిస్తున్నాను ఈలోగా ఖాళీ చేయకపోతే బాగుండదు మీరిలా చేయడం ఏం బాగోలేదు '' అన్నాడు పక్కింటి యజమాని హెచ్చరిస్తున్న ధోరణిలో

వాళ్ళిద్దరూ సహోద్యోగులే కాని రాజారావు గురించి తెలిసినవాడు కాబట్టి అలా మాట్లాడేడు తను యింకా అవుట్ హౌసులోనే కొనసాగుతున్నాడు తన కిచ్చిన గడువు తీరేందుకు యింక రెండు నెలలు మాత్రమే వుంది అక్కడేవుంటూ కాలక్షేపం చేసి రోజులు గడపాలని రాజారావు భావిస్తున్నాడు తన యింటికి ఎక్కువ అద్దె అవుట్ హౌసుకు వంద అద్దె డెపుటేషను నష్టాన్ని కొంతవరకూ భర్తీ చేసేందుకు వీలవుతోంది ఇనస్పెక్షను వల్ల మరోనాలుగు వందలు లాభం కొత్త యింటికి చేసిన అప్పులు తీర్చేందుకు అవకాశం వుంటోంది—ఈ అవుట్ హౌసు నివాసం

* * *

రాఘవరావు రాజారావు దగ్గరకెళ్ళాడు ఇద్దరి మధ్యా కాసేపు కబుర్లు


''నేను ఎక్క కాలనీలోనే యిల్లు కొన్నాను నేను క్వార్టర్సుకు వెళ్ళి ఆ వాటాని అద్దె కివ్వాలనుకుంటున్నాను మీరు అవుట్ హౌసులోనే వుంటున్నారు కదా, మిమ్మల్ని నా యింటికి ఆహ్వానిస్తున్నాను అద్దె విషయంలో నేనేమీ చెప్పను ప్రస్తుతం వుంటున్నాయన యిస్తున్న అద్దె యిమ్మనీ అడగను మీరు యివ్వాలనుకున్నది యిస్తే చాలు ఏమంటారు ?'' రాఘవరావు చెప్పాడు

ఆ మాటలకు రాజారావు ఎంతో సంతోషించాడు ఇటువంటి మంచి మనిషిని తన యింట్లోనుంచి వెళ్ళగొట్టినందుకు మనసులోనే తిట్టుకున్నాడు అదంతా మరిచిపోయి తిరిగి తనకే యిల్లు యివ్వాలనుకొంటున్నాడు రాఘవరావులోని సహృదయతను అభినందించాడు తను అంగీకారం వెంటనే తెలిపేసాడు అడ్వాన్సు యివ్వబోతుంటే, నిరాకరించాడు రాఘవరావు ఈ యిల్లు ద్వారా ఎక్కువ వసతులు, తక్కువ అద్దె, రెండు రోజుల తరువాత రాజారావు, రాఘవరావు యింటిలో చేరిపోయాడు

* * *

రెండు నెలలు గడిచాయి ప్రస్తుతం రాజారావు, వెంకట్రావు సఖ్యతగా వుండలేకపోతున్నారు రోజూ ఏదో విషయంలో తగాదా






పడుతున్నారు గేటు, బావి, కుళాయి, మొక్కలు, డాబా, బాత్‌రూము విషయాల్లో ఇద్దరూ యిద్దరే! ఎవరికి వారు తమ గొప్పని చాటు కొనేవారే! ఘర్షణ— తగవు— కొట్లాట—చికాకు సరేసరి రివాజుగా అయ్యాయి ఈ మధ్య చేతులు కలుసుకునే పరిస్థితి ఏర్పడింది వాగ్యుద్ధం పతాక స్థాయికి చేరింది

''ఇన్నాళ్ళా యింటి యజమానితో పోట్లాడేను ఇప్పుడు రాజారావుతో సుఖాన్నున్న ప్రాణం దుఖానికి వెళ్ళింది ఇల్లు అమ్ముకుని, ఆ యజమాని బాగనే వున్నాడు ఈ

## ఉపాయంతో నాటకం

రాఘవరావు భలేవాడినే తగిలించాడు'' అనుకోని రోజు లేదు వెంకట్రావుకు

''ఏడి పీడ ఎలా వదిలించుకోవాలి? రాజీ ప్రసక్తి లేనేలేదు, యజమానినీ యిందులో దింపాలి'' అనుకున్నారు రాజారావు, వెంకట్రావు

వేరు వేరుగా యిద్దరూ రాఘవరావుని కలిసారు

''ఏదో విధంగా మీరే సర్దుబాటు చేసుకోండి అనవసరంగా గొడవ పడకండి నేను కల్పించుకునే విషయం కాదు గదా!'' అన్నాడు రాఘవరావు

ఆ సమాధానం నారికి తృప్తికరంగా లేదు తప్పించుకునే ఉద్దేశంతో చెప్పినట్లుగా భావించారు

కొట్టక్కర్లేదు తిట్టక్కర్లేదు ఏదో చేస్తే ఏదో జరిగినట్లు, కొత్త విధంగా సమస్య రూపు దిద్దుకుంది

ఆ యింటికి వెంకట్రావు వాటాకు కుళాయి దిగువ భాగాన వుంది రాజారావుకు రెండడుగులు పైన వుంది మొదటి కుళాయి విప్పితే ప్రెషరు తగ్గటంతో రెండోవైపు నీళ్ళు సరిగారావు ఈ విధంగా రాజారావుకు యిబ్బంది కలుగజేయాలన్న ఉద్దేశంతో, వెంకట్రావు తరచు కుళాయి తెరిచే వుంచేవాడు

అయితే రాజారావు తెలివితక్కువ వాడేం కాదు నేల దిగువ భాగంలో వేరే కుళాయి పెట్టించాడు దాంతో వెంకట్రావుకు అసలు నీళ్ళు వచ్చేవి కావు ఎవరికీ తెలివితేటలు తక్కువగా లేవు!

రాజారావు వాటాకు బాత్‌రూము, లావెట్రీ వెంకట్రావు వాటా వైవున్నాయి దాన్లో లైటు కనెక్షను వెంకట్రావు వాటా నుంచే యివ్వబడింది తరమ లైటు తీయకపోవటం బాత్‌రూములోని కుళాయి కట్టకపోవటం చేసేవాడు రాజారావు వెంకట్రావుకు యిబ్బంది మాట దేవుడెరుగు కరెంటు ఖర్చు పెరుగుతోంది ఈ విషయంలో మళ్ళీ తగాదా


ఈ తగాదాలు, కోట్లాటలు గాలివానగా తయారవసాగాయి ఇద్దరు బలప్రయోగానికి తలపడ్డారు రోడ్డెక్కారు బూతు పంచాంగం విప్పారు గొంతులు ఆకాశ స్థాయికి పెరిగాయి జుట్టు పుచ్చుకున్నారు నీ లెక్కెంత అంటే నీ లెక్కెంత అనుకున్నారు రోడ్డుమీద వెళ్ళే వారికి వినోదంగా వుంది కాని ఎవరూ విడదీసే ప్రయత్నం చేయలేదు పోలీసు కంప్లయింటు యిస్తే? కాని ప్రయోజనం ఏమిటి? ఎవరికీ ఆ యిల్లు వదులుకోవాలనిలేదు అద్దె తక్కువ సౌకర్యాలు ఎక్కువ ఒకరిని మించినవారొకరు

మరొకసారి యిద్దరూ యజమానిని కలిసారు వేరువేరుగా రాఘవరావు దీర్ఘంగా ఆలోచించాడు తనక్కూడా యిరకాటంగానే వుంది తను ఎలా న్యాయం చేయగలడు? అసలు న్యాయమూర్తిగా వ్యవహరించగలడా? ఒకరికి న్యాయం మరొకరికి అన్యాయంగా తోచవచ్చు ఇద్దరూ హేమాహేమీలే!

''మిమ్మల్ని ఖాళీ చేయించేందుకు నోటీసు యిస్తాను మీరు ఖాళీ చేయకండి తరువాత కోర్టునుంచి సమన్లు వస్తాయి కోర్టుకు హాజరు కాకండి కొన్నాళ్ళు కోర్టు వాయిదాలు వేస్తుంది మీరు హాజరవటంవలన కాలయాపన జరుగుతుంది తప్ప లాభం ఉండదు చివరికి కోర్టు 'ఎక్స్‌పార్టె డెసిషను' యిస్తుంది తరువాత కోర్టు అమీనా పోలీసుల సాయంతో సామానులు బయటపారేస్తాడు ఎక్కడో



కె వెంకట్రామరాజు
సమర్పించు
ఎ.ఆర్.ఆర్. పిక్చర్స్
ఈ తీర్పు ఇల్లాలిది
తాతినేని ప్రసాద్
నిర్మాత కె యల్ యస్ యస్ రామచంద్రరాజు

ఉషోదయా క్రియేషన్స్
తెల్ల గులాబీలు
నరసింహారావు రేలంగి
రావిళ్ళ తులసీకుమార్
ఆర్.యస్.రామరాజు
ఎమ్ వి రఘు శంకర్ గణేష్
లక్ష్మీ ఫిలింస్

# ధర్మపథం

–బులుసు వేంకటరమణయ్య



## కవి–పండితుడు

కవిత్వం సహజంగా అలవడాలేకాని, గురువు వద్ద నేర్చుకుంటే వచ్చేదికాదు అది అప్రయత్నంగా రావాలి అలాటి కవిత్వమే సమాజాన్ని ఆకర్షిస్తుంది పాండిత్యం గురువు వద్ద విద్య నేర్చుకుంటే అలవడేది ఈ విషయాన్ని భామహుడే తన కావ్యలక్షణ గ్రంధమైన కావ్యాలంకారంలో "మందబుద్ధి కూడా గురువుల ఉపదేశం వల్ల శాస్త్ర పాండిత్యం సంపాదించవచ్చునుగాని, ఎంతో ప్రతిభాశాలి అయితేగాని చక్కని కవిత్వం వ్రాయడం సాధ్యంకాదు అట్టి సహజ కవి కూడా ఎప్పుడోకాని చక్కని కవిత్వం వ్రాయలేడు" అని తెలియజేశాడు అయినా, కవికి శాస్త్రజ్ఞానమూ, పండితునికి కవితాశక్తి కొంత అవసరమే! కాని అవి అంత ముఖ్యమైనవికావు శాస్త్రజ్ఞానం లేకుండా చక్కని కవిత్వం చెప్పేకవులూ, కవిత్వ సంపర్కంలేని మహాపండితులూ లేకపోలేదు

కవులకంటే పండితులే గొప్పవారని అనుకొనేవారూ, పండితుల కంటే కవులే గొప్పవారని అనుకొనేవారూ ఉన్నారు కాని, అలా అనుకోవడం పొరపాటు గౌరవం పొందడంలో కవి పండితులు ఇరువురూ సమానులే! కవుల నభిమానించేవారు, వారే గొప్పవారని అనుకోవచ్చును పండితులను గౌరవించేవారు పండితులే అధికులని భావించవచ్చును ధారాధీశ్వరుడగు భోజరాజు కవులకి అక్షర లక్షలిచ్చేవాడని ప్రసిద్ధి అభినవ భోజుడు ఆనందగజపతి ప్రభువు పండిత పక్షపాతి, అయినా, వీరికి పండితుల పైని, కవులపైని నిరసనభావం లేదు అయితే, కవుల పాండిత్య పరీక్షా పండితుల కవిత్వ పరీక్ష మాత్రం సముచితమైనవికావు

చంద్రగిరి పాలకుడు వెంకటపతిరాయల ఆస్థానంలో అప్పయదీక్షితులనే మహావిద్వాంసుడూ, మహాకవి ఒక పిళ్ల ఉండేవారట! ఆయన ఒకరోజు వారితోకూడా దేవాలయానికి వచ్చి, తాను ప్రదక్షిణంచేసి వచ్చేసరికి దేవునిపై ఒక పద్యం చెప్పాలని ఇద్దరితోనూ చెప్పాడట! ఆయన ప్రదక్షిణంచేసి వచ్చేసరికి కవియైన పిళ్ల కమ్మని శ్లోకం చెప్పాడట! దీక్షితపండితుడు పద్యం చెప్పలేదు రాజు, ఆయనవైపు ప్రశ్నపూర్వకంగా చూడగా, ఆయన "పిళ్లః కవి, రహం విద్వాన్" (పిళ్లగారు కవి, నేను పండితుడను) అని సమాధానమిచ్చాడట! రాయలు తన తప్పు గ్రహించి క్షమాపణ వేడుకొన్నాడట! ★

## ఉపాయంతో నాటకం

కొన్నాళ్ళు మీరు వుండవలసి వస్తుంది ఒకనెల యింటిని ఖాళీగా వుంచుతాను నాకు అద్దెనష్టం కోర్టు ఖర్చులు చికాకులు ఫరవాలేదు, మీకోసం చేస్తున్నానన్న తృప్తి మిగులుతుంది కదా! అయితే మీకు అమీనా వచ్చే రోజు ముందుగా తెలుపుతాను మీ సామానులు మీరే జాగ్రత్త పరచుకోవచ్చు మరి కొన్నాళ్ళు మీరీ బాధలు అనుభవించక తప్పదు ఆ తరువాత యిల్లు మళ్ళీ మీకే యిస్తాను మీరు మాత్రం అవతల వ్యక్తితోగాని, వేరెవరికీ చెప్పద్దు రహస్యంగా జరగాలీ వ్యవహారం లేదంటారా, మీ యిష్టం వచ్చినట్లు చేసుకోండి" చెప్పాడు రాఘవరావు సలహాను – హెచ్చరికను ధ్వనిస్తూ

—రికీ సలహా, పథకం బాగానే వుందని పించింది ఇటువంటివి ఎప్పుడూ వినకపోవటం ఎల్ల, అవతలవాడి పీడ కానీ ఖర్చు లేకుండా తొలగిపోతుందనుకోవటంవల్ల రాఘవరావుకు సహకరించాలనుకున్నారు కాలం కదులుతోంది రాఘవరావు నోటీసులు యివ్వటం, వారు లెక్కచేయకపోవటం, సమన్లు రావటం, కోర్టుకు హాజరు కాకపోవటం జరిగింది నాలుగు నెలలు యిలా జరిగిన ఓ రోజు కోర్టు ఎక్స్‌పార్టె డెసిషను యిచ్చింది

ఓ శుభముహూర్తాన కోర్టు అమీనా, పోలీసులను తీసుకువచ్చేసాడు, రాఘవరావు దగ్గరకు సరిగ్గా పావుగంట ముందర వెంకట్రావుకు, రాజారావుకు తెలియపరచాడు అప్పటికే వారి జాగ్రత్తల్లో వుండటంవల్ల అంతగా పట్టించుకోలేదు ఎవరూ

సామానులు యింకా సర్దుతూనే వున్నారు అమీనా, పోలీసులు ఆ యింటి కొచ్చేసారు రాఘవరావు బయట కారులో కూర్చున్నాడు ఠీవిగా పోలీసులు సామానులు బయటకు విసిరేస్తున్నారు నిర్లక్ష్యంగా రైల్లోనుంచి అప్పుడే దింపిన పార్సెళ్ళతో నిండిన ప్లాట్‌ఫారంలావుంది–యింటిముందర రోడ్డు

"ఇల్లు చూసుకోండి అంతా సరిగా వుందోలేదో ఓసారి చూడటం మంచిది" అన్నాడు అమీనా

"ఏం ఫరవాలేదు నాకు వారిమీద పూర్తిగా నమ్మకం వుంది" రాఘవరావు కారులో కూర్చునే చెప్పాడు

రాజారావు, వెంకట్రావు ముఖాలు పాలిపోయాయి వారివైపు యింటి యజమాని జాలిగా చూసాడు అమీనా యింటి ముందు నిలబడి గట్టిగా కోర్టు భాషలో ఏదో చదివాడు

"సారీ సర్" అన్నాడు రాఘవరావు

"ఫరవాలేదు మీరేం చేస్తారు?" అన్నట్లు చూసారు రాజారావు, వెంకట్రావు వాళ్ళు వెళ్ళిపోగానే, అమీనా యింటికి తాళంవేసి, తాళం చెవి యజమానికి యిచ్చేసి పోలీసులతో వెళ్ళిపోయాడు

జనం ఆశ్చర్యంగా చూస్తుండగానే, కారు ముందుకు కదిలింది

* * *

రాఘవరావు నెలరోజుల ఇల్లు ఖాళీగా వుంచాడు

ఆ రోజు రాజారావు, వెంకట్రావు రాఘవరావుని కలిసారు, అనుకొన్న ఒప్పందం ప్రకారం మాజీ అద్దెవాళ్ళు ఒకరికొకరు అర్థం కానట్లు ముఖాలు చూసుకున్నారు ఎవరెందుకొచ్చారో రెండో వ్యక్తికి బోధపడటంలేదు


ఇద్దరికీ కాఫీలు యిచ్చి మర్యాద చేసాడు యింటి యజమాని

"ఏమిటిలా విచ్చేసారు?" ప్రశ్నించాడు రాఘవరావు

"మీకు తెలుసుకదా!" అన్నట్లు మవునం దాల్చారు వాళ్ళు, తాము వచ్చిన కారణం రెండో వ్యక్తికి తెలుస్తుందన్నట్లుగా

రాఘవరావు వారివైపు పరీక్షగా రెండు క్షణాలు చూసి యిలా అన్నాడు,

"మిమ్మల్ని ఖాళీ చేయించింది తిరిగి మీకిచ్చేందుకుకాదు నాకూ డబ్బంటే ఆశవుంది నేనూ ఓ యింటి యజమానినే వారంక్రితమే నా యింటిని వెయ్యిరూపాయలకు అద్దెకిచ్చేసాను మీలాంటి వారితో మంచితనంగా, ఉపాయంతో నాటకం ఆడితేనే రక్తికడుతుంది మర్యాద, గౌరవంగా వినేవాళ్ళు కాదు మీరిక వెళ్ళవచ్చు" ★




**పి. యస్. ఎ. – కడప**

నా వయస్సు 17 సంవత్సరములు నేను చాలా బలహీనముగా వున్నాను అప్పుడప్పుడూ గుండెల్లో ఎడమ ప్రక్క నెప్పి వస్తున్నది డాక్టర్‌కి చూపించినాను ఎక్స్‌రే తీసి ఏ జబ్బూ లేదని చెప్పారు ఈ నెప్పికి ఏమి చెయ్యాలి ?

★ శరీర బలహీనత వల్ల, కండరాలు శ్రమకి ఓర్వలేక నెప్పి రావటం జరుగుతుంది ఆరోగ్యం బాగుపడటానికి మంచి ఆహారం తీసుకోవటం, క్రమబద్ధంగా శరీర వ్యాయామం చేయటం మినహా ప్రత్యేక చికిత్స అనవసరం

**ఎ. ఎన్. – అబూదాబి**

నా భార్యకు గత 3, 4 సం ల నుండి సన్నగా జ్వరం, కొద్దిగా దగ్గు, మాట్లాడినా, పనిచేసినా నీరసంగా ఉంటుంది ఒకరోజు విడిచి మరొక రోజు ఇంజక్షన్ ఇప్పించకపోతే పడుకొనే ఉంటుంది ఇంజక్షన్ చేసిన రోజున లేచి కూర్చుంటుంది

★ మీ భార్యను సైకియాట్రిస్టుకి చూపించవలసి ఉంటుంది డిప్రెషన్ ఉన్నప్పుడు ఇలా జరగటం సహజం స్థలమార్పు, ఇష్ట బంధువుల ప్రాపు ఈ రోగానికి చికిత్సా విధానాలు

**ఎస్. కె. పి. – రామవరం**

గత కొన్ని దినములుగా నా ఎడమవైపు టెస్టికల్స్ కొంచము లావుగా అయినది అప్పుడప్పుడూ నెప్పి వస్తున్నది ఒక డాక్టరుకి చూపిస్తే మందులు ఇచ్చినారు కాని ఏమీ పనిచేయలేదు హైడ్రోసీల్ అని భయముగా వున్నది

★ హైడ్రోసీల్ అయినంత మాత్రాన భయపడటం ఎందుకు ? బాగా వాపు ఉన్నప్పుడు శస్త్రచికిత్స చేయించుకోవటం మంచిది ఫైలేరియా రోగంవల్ల ఆర్కైటిస్ అనే వాపు ఏర్పడినప్పుడు వైద్యుల సలహా ప్రకారం హెట్రజాన్ మాత్రలు వాడవలసి ఉంటుంది

**జి. వి. డి. పి. – గూడూరు**

నా వయస్సు 45 సంవత్సరములు నా కన్ను ఈ మధ్యనే శుక్లం అయినది అది ఇంకా ముదరలేదు ఈ శుక్లం కరగటానికి ఆపరేషన్ ద్వారా కాక మరేదైనా మార్గం వున్నదా ?

★ శుక్లాలు కరగటానికి మందులేవీ లేవు అవి ముదిరేటంత వరకు అప్పుడప్పుడు కళ్ల అద్దాలు మారుస్తూ రావలసి ఉంటుంది అవి ముదిరిన తర్వాత (మెచూర్ అయిన తర్వాత) ఆపరేషన్ చేసి తీసివేయవలసి ఉంటుంది

**కె. యస్. ఆర్. – మద్రాస్**

తినే ఆహారంలో వెంట్రుకలు వస్తే మనకి హానికరమా ?

★ పొరబాటున ఒక చిన్న వెంట్రుక లోనికి పోయినందువల్ల పెద్దగా హాని జరుగదు ఎక్కువ సంఖ్యలో లోనికి వెళ్ళినప్పుడు వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉంటుంది ★

మంధా వెంకట రమణారావు సీరియల్

# ఉదయసంధ్య

13

(గత సంచిక తరువాయి)

"ఎలా రాసేవు పరీక్షలు ?''

''బాగానే రాసేను ''

అది ప్రశ్న ఇది జవాబు ప్రతివాడూ బాగానే రాస్తాడు కాని ఫలితాలు వచ్చేసరికి కొందరు పాసవుతారు కొందరిది పోతుంది అరవై మార్కులచోట ముప్ఫయే వస్తాయి ఫస్టుక్లాస్ వస్తుందన్నవాడికి సెకండూ, సెకండు వాడికి థర్డు, థర్డువాడికి పోవడమూ జరుగుతుంది.

కాబట్టి, పరీక్షలయిపోయేక లత, ఆది నారాయణ వెంకటేశ్వరులు, రామం అందరూ బాగా రాసేమనే అన్నారు, ఫలితాలువస్తేకాని ఎంత బాగా రాసేరో తెలీదు

పరీక్షలయిపోయేక ఇంటికి వెళిపోదామనుకున్నాడు రామం. కాని కొన్నాళ్లు ఉండక తప్ప లేదు తండ్రి పంపించిన లగ్న ప్రతిక ప్రకారం శుభలేఖలు అచ్చు వేయించేడు సుగుణ ఇంటికి రెండుసార్లు వెళ్లేడు హాస్పిటల్ కి పళ్ళు తీసుకోని రెండుసార్లు వెళ్లేడు

''మీ నాన్నగారికి చేప్పేరా?'' అని అడిగేడు రామం

''చెప్పేను పదిరూపాయలిచ్చి, అవసర ముంటే మళ్లా రమ్మన్నారు '' సుగుణ చెప్పింది.

''అయితే మీకు గడిచేదెలాగ ? ఎన్నో ఖర్చులుంటాయి?''

''కాలం ఆగిపోదు . నాకు డబ్బున్నా లేక పోయినా కాలం ముందుకి పోతుంది . ఉన్నవాళ్లు తింటారు . లేనివాళ్లు పస్తులుంటారు తిన్నవాళ్లు హాయిగా ఉంటారు తిననివాళ్లు ఆకలితో మాడతారు . వాళ్లు ఆలస్యంగా చస్తారు వీళ్లు కొంత వేగం పోతారు. కాలం గడిచిపోతుంది ఆగదు '' సుగుణ అంది విరాగిణిలా కాని సుగుణ చెప్పలేదు రామానికి తను వెళ్ళేసరికీ తండ్రి స్థితి. తాగి ఎక్కడో ఒకమూల పడి ఉన్నాడు ఆవిడ తలుపుతీసింది తను సంగతి చెప్పగా అంది ''ఏంలాభం .? మీ నాన్నని తీసుకవెళ్లి నువ్వేం చేస్తావ్ అతనికి తాగుడుకి డబ్బు నువ్వేతేవాలి అతని తిండికి డబ్బు నువ్వే ఆర్జించాలి నేనేమీ సుఖపడిపోలేదు ఎలాపడి పోయేనా ఈ గోతిలో అని ఏడుస్తూ ఉంటాను నాకన్న పదిహేను ఏళ్లు పెద్ద ఉద్యోగమూ పోయింది నాకొచ్చే నూటయాభైలోనూ అతని కంట్రీ సారాకి యాభై రూపాయలు పోతుంది తీసుకు పో ..నాకేం బాధలేదు నాకు సాయం చేసిన దానివవుతావ్. .కాని నీకు బాధే నీకు వీసమంతమయినా సాయం ఉండదు. '' పది రూపాయలూ, ఒక సంచీనిండా బియ్యమూ ఇచ్చింది అవసరం పడితే మళ్లారా అని చెప్పింది.

రామం, సుగుణా నడుస్తూ హాస్పిటల్ కి వెళ్లేరు ఒక సాయింత్రం దారిలో రామం పళ్లుకొన్నాడు. హాస్పిటల్ చేరుకున్నారు అప్పుడు పాల్ నీ, లిల్లీనీ చూసేడు రామం సుగుణ కనిపించగానే నవ్వుతూ ముందుకు వచ్చింది లిల్లీ ''కంగ్రేట్స్! పరీక్ష ఫస్ట్ క్లాస్ లో పాసయేవు!'' అంటూ పేపరు ఊచింది .

సుగుణ సంతోషానికి పట్టపగ్గాలు లేవు లిల్లీని పట్టుకొని కుదిపేసింది...''థాంక్స్ లిల్లీ! ఏదీ రిజల్టు .!'' కళ్లలో వచ్చిన నీటి తెరగుండా అక్షరాలు కనిపించడం లేదు .

''గాడ్ ఈజ్ గ్రేట్!'' అన్నాడు పాల్. ''కమాన్ లెటజ్ సెల్బ్రేట్!''

అప్పుడు పరిచయం చేసింది సుగుణ ''ఇతను పాల్! ఈమె లిల్లీ ! అన్నాచెల్లెళ్లు చిన్నప్పటినించీ పక్క పక్క ఇళ్లల్లో ఉంటూ పెరిగేం. ఇతను రామం నా కజిన్. యస్ యస్ యల్ సి పరీక్ష ఇచ్చేడు నేకు చెప్పేను కదా ''

''అవును సుగుణ మీ గురించి చెప్పింది హౌ నైస్ ఆఫ్ యూ!'' అంది లిల్లీ

లిల్లీకేసి సిగ్గుపడుతూ చూసేడు రామం. సుగుణ దగ్గరలో అనిపించలేదు కాని లిల్లీని చూడగానే ఒక సంపూర్ణమైన స్త్రీ ముందు నిలుచున్నట్లయింది లిల్లీలోని ఆకర్షణ ముఖం లోనే కాదు, గొంతులోనూ, శరీరపు కదలిక ల్లోనూ, మెరిసే చర్మంలోనూ, నల్లటి ముఖ మలేల్లాటి పొడుగాటి జుత్తులోనూ, చీరకట్టులోనూ ఉంది లిల్లీ స్త్రీగా ఆకర్షించింది రామాన్ని

రామం తనకేసి ఆశ్చర్యంగా చూడడం గమనించింది లిల్లీ . సెడక్టివ్ గా నవ్వుతూ అడిగింది ''ప్యాసయేక చదువుతారా ?''

రామం తడబడ్డాడు ''బహుశా చదవను, నాన్నకి సాయం కావాలి ''

కిల్లీకొట్టు దగ్గర డ్రింక్స్ తాగేరు సుగుణ చాలా సంతోషంగా ఉంది ''పాల్ ! ఇప్పుడు పోర్ట్ లో ఉద్యోగానికి నాకు ఛాన్సుండొచ్చు !''

''తప్పకుండా ఉంటుంది. నేను రేపే కనుకుంటాను'' పాల్ అన్నాడు

''అంటే మీరేం చేస్తారు ? చదువుమానేసి పనిలో చేరతారా ?'' లిల్లీ రామాన్ని అడిగింది

''అదే చెయ్యాలి. 'మే' నెలలో చెల్లి పెళ్లుంది దానికెంతో ఖర్చు ''

''చెల్లెలు పెళ్లా ! ఇంత చిన్న వయసులోనా ?'' లిల్లీ, పాల్ ఇద్దరూ ఆశ్చర్యపోయేరు

''సంబంధం కుదిరిపోయింది. మా ఇంటి పక్కవారే. వాళ్లు తొందరపడుతున్నారు ''

లిల్లీ, పాల్ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు సుగుణ రామం సహాయానికొచ్చింది

''ఒక విధంగా అదీ మంచిదే భార్యభర్తల మధ్య సామరస్యం ఉంటుంది ఆనందంగా ఉంటారు ''

హాస్పిటల్ లోనికి వెళ్లేరు సాయింత్రం విజిటర్స్ టయిమవడాన హాస్పిటలంతా రోగుల బంధుమిత్రులతో నిండి ఉంది రోజల్లా రోగం గురించీ, తన గురించీ ఆలోచిస్తూ, డాక్టర్లనీ నర్సులనీ చూసే రోగులకి తమను చూడడానికి

**జరిగిన కథ—11 :** రామం వారాలు చేసుకుంటూ చదువుకుంటుంటాడు పూర్ణమ్మ ఇంటిలోని వీధి కొట్టులో రామం నివాసం. రామం సెలక్షన్సులో మొదటివాడుగా సెలక్టయ్యాడు రామం తను పుట్టి పెరిగిన అగ్రహారం వెళుతాడు రామం కుటుంబ సభ్యులు రామం రాకతో సంతోషిస్తారు కామయ్యతో రామం చెల్లెలు శారద వివాహం నిశ్చయమవుతుంది పరీక్షలకు రామం విశాఖపట్నం వస్తాడు లత రామం దగ్గర లెక్కలు చెప్పించుకొంటుంది. సుబ్బారావు లిల్లీతో స్నేహం చేస్తుంటాడు జబ్బుతో ఉన్న మేనత్తను చూసి రమ్మని తండ్రి రాసిన ఉత్తరం చూసుకొని రవణమ్మను చూడను వెళుతాడు రామం పాల్ సహాయంతో తన తల్లిని హాస్పిటల్లో చేరుస్తుంది సుగుణ.

ఆప్తులు రాగానే మరో ప్రపంచంలో పడ్డట్టుంటుంది రమణమ్మ బెడ్ దగ్గరికి వెళ్ళేరు ఆవిడ స్థితి కొంత మెరుగు పడ్డట్టే ఉంది పాలూ, రొట్టెలూ ఆహారం, ట్రీట్‌మెంటూ మందులూ ఒంటికి పట్టడం వల్ల ముఖంలోకి జీవం వచ్చింది. అందరినీ పలకరించింది. రామాన్ని అడిగింది వాళ్ల నాన్న ఎప్పుడొస్తారోనని కొంతసేపు అక్కడ కూర్చున్నాక రామం అందరి దగ్గరా శెలవు పుచ్చుకొని ఇంటికి తిరిగి వచ్చేడు. "మా ఇంటికి మీరు తప్పకుండా రావాలి" అని ఆహ్వానించింది లిల్లీ అలాగే వస్తానన్నాడు రామం,

*　　*　　*

శుభలేఖలు అచ్చు వేయించాడు రామం పెళ్లికి కొనవలసిన వస్తువుల లిస్టు పట్టుకొని మరోసారి రావాలి ఇంటికి వెళ్లేక ముఖ్యంగా బట్టలు ఇం. రేపు ఊరికి వెళ్లిపోతాడనగా అందరి ఇళ్లకీ వెళ్ళి చెప్పేడు వాళ్లు అడిగిన ప్రశ్నలకి జవాబు చెప్పేడు అందరూ మరీ మరీ చెప్పేరు చదువు మానీవద్దని కాని అది అయ్యే పని కాదని తెలుసు

ఆదినారాయణ ఇంటికి వెళ్లేడు ఆఖరికి వాళ్ళు సులభంగా వదలరు ఆఖరి రోజు కాబట్టి వాళ్ల ఇంట్లో తినమంది అంకమ్మ. అంతా "మీ వంటే చేస్తా"నంది వంట అయింది . రాత్రి ఎనిమిదయింది. . ఇంక వడ్డిద్దాం అనుకుంటూ ఉండగా వెంకటేశ్వరులు వచ్చేడు "ఒరే రామం పద నీ గురించి ఓ అమ్మాయి వచ్చింది సుగుణ తల్లి చచ్చిపోయిందిట హాస్పిటల్లో గంట కిందట ."

చచ్చిపోయిందా! మూడు రోజుల కిందటే చూసేను బాగానే ఉండేదే" అందోళన పడుతూ లన్నాడు రామం మనస్సంతా విచారంతో నిండిపోయింది. ఇంక సుగుణ గతేమిటి? ఎదిగిన పిల్ల తమ్ముళ్లని, చెల్లెలిని చూస్తూ సంసారం ఎలా ఈదుకవస్తుంది? "ఎవరొచ్చేరు? సుగుణా?"

"కాదు. లిల్లీ అన్న పిల్ల క్రిస్టియన్లట ఆ పిల్లని అక్కడ కూర్చోపెట్టి వచ్చేను ఏం చెయ్యడమో ఎవరికీ తెలీదిపుడు వాళ్లవేపు పెద్ద దిక్కెవరూలేరు క్రిస్టయన్ల పద్ధతులువేరు ఆ పిల్ల నాన్న రానన్నాడుట తాగి ఎక్కడో పడున్నాడు"

అంకమ్మ చాలా విచారించింది "అయ్యయ్యో! చాలా కష్టమొచ్చిందే . మీ బామ్మల్లని ఏంచెయ్యాలో అడుగు తిన్నగా సీతారామయ్య కాడకెళ్లి సెప్పు . ఆయనంతా చూసుకుంటాడు... నీకేటి తెలుసు .కుర్రోడివి . బువ్వతిని ఎళ్లు యెంకట్... నువ్వుకూడా యీడనే తిను.."

ఏం చెయ్యాలో రామానికి తోచలేదు. తండ్రికి తెలియచెయ్యడానికి టైము లేదు సుగుణా, ఆమె తల్లీ ఎవరో సీతారామయ్యగారికి కాని, శాస్త్రిగారికికాని, ఎర్రా మాష్టారికికాని తెలిసినట్టులేదు డబ్బొకటే ఉండాలి కనిసం వంద రూపాయలన్నా ఖర్చయేటట్టుంది "నాకేం తినాలనిలేదు లిల్లీ అక్కడ ఉంది వెళ్లాలి" అన్నాడు రామం

"యెంకట్ నువ్వెళ్లి ఆ పిల్ల నీడకి తీసుకొచ్చి మీరందరూ ఈడనే తినెళ్లాల" అని అంకమ్మ సలహా ఇచ్చింది ఆదినారాయణ అదే మంచిదన్నాడు ఈ రాత్రి చేసేదేమీలేదు చెయ్యవలసిందేదో రేపు ఉదయాన్నే వెంకటేశ్వరులు ఇంటికి బయల్దేరేడు లిల్లీ వీధిలో వరండామీద కూర్చుంది. క్రిస్టియన్ల పిల్ల అని తెలియగానే పూర్ణమ్మ ఆ పిల్లని అక్కడే కూర్చోపెట్టింది. మీకూ ఆ బ్రాహ్మళ్ల పిల్లకీ సంబంధమేమిటీ అన్న చిక్కు ప్రశ్నలు వేసింది. లిల్లీ గురించీ, సుగుణ గురించీ రామం చెప్పేడు కాని లిల్లీని చూడడం ఇదే మొదటిసారి సుగుణని చూడనేలేదు ఈ రామానికి ఇందరి ఆడవాళ్ల పరిచయం ఎలా ఔతోందో తలచుకుంటే వింతగా ఉంటుంది లోభి దగ్గరే డబ్బు పుష్కలంగా ఉంటుంది అలాగే సన్యాసిలాంటి రామంగాడికే ఇంతమంది అమ్మాయిలతో పరిచయం లిల్లీ! ఎంత అందమైన పేరు అంత అందంగానూ ఉంది మనిషి బ్లాక్ లిల్లీ అని పేరు పెడితే? లిల్లీ అందంమీద ఒక పద్యమాలిక రాయాలి . ఇంటికి చేరుకొనేసరికి లిల్లీ ఇబ్బందిగా కూర్చుంది శాస్త్రిగారూ వచ్చేరు. లిల్లీని పలకరించేరు "నువ్వు చదివిన స్కూలు వేరు అయితే ఆహా అయితే నువ్వు జకరయ్య కూతురివా?" అప్పుడే అంత సమాచారం సంగ్రహించేరు లోపలికివెళ్లి పూర్ణమ్మకి చెప్పేరు "జకరయ్య అని వాళ్ల నాన్న మాదిగవాడు క్రిస్టియనయ్యేడు ఆ మాదిగ కూతురు" అని చెవిలో ఆమె నోరు





రాయగడ (ఒరిస్సా)లోని ప్రగతి సాహితీసంస్థ సప్తమ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వేదికనలంకరించిన శ్రీయుతులు వంగపండు అశోక్‌కుమార్ (సంస్థ కార్యదర్శి) సబ్ కలె మహంతి ప్రముఖ గాయకుడు రఘునాధ పాణిగ్రహి, సంస్థ అధ్యక్షుడు వై వి ఎ రావు డా చందు సుబ్బారావు ప్రముఖ కవి కె శివారెడ్డి ప్రముఖ రచయిత ఎన్ ఆర్ నందిగార్లని చిత్రంలో చూడవచ్చు

నొక్కుకుంది వెంటనే పొమ్మనండి ఇదెక్కడి అనాచారం అంది బాగుండదు ఆ అమ్మాయికి ట్యూషన్ చెప్పమని వాళ్ళ నాన్న నెలకి పాతిక రూపాయలిస్తే వెళ్ళి చెప్తానా చెప్పనా ? అది వేరు అంది పూర్ణమ్మ వెంకటేశ్వరులు వాళ్ళ నాన్నని అడిగేడు ఏం చెయ్యడమో పరిస్థితి చెప్పి వాళ్ళ పెద్దవాళ్ళెవరన్నా ఉంటే కబురు చెయ్యడం మంచిది అని సలహా ఇచ్చేడు అతను ఎవరూ లేరండీ ఆ పిల్లకి తండ్రి వదిలిపెట్టేసేడు వీళ్ళని ఇప్పుడెక్కడున్నాడో తెలీదు లిల్లీ చెప్పింది

ఇప్పుడెలాగూ రాత్రి అయిపోయింది చేసేదేదో రేపు ఉదయం చెయ్యాలి నేనొస్తాను నా అభ్యంతరం ఏమీలేదు హాస్పటల్‌నించి స్మశానానికి తీసుకవెళ్ళడానికి ఏర్పాట్లు జరగాలి పొద్దున్న చూద్దాం అని శాస్త్రి అన్నారు

వెంకటేశ్వరులూ లిల్లీ ఇద్దరూ ఆదినారాయణ ఇంటికి వచ్చేరు దారిలో లిల్లీని ఎన్నో ప్రశ్నలు వేసేడు ఎక్కడుంటోంది ఏం చదువుతోంది ఇత్యాది ప్రశ్నలు లిల్లీ నిరుత్సాహంగా జవాబులిచ్చింది అన్న హాస్పటల్‌లో ఉన్నాడు సుగుణతో శవాన్ని ఒక మూల నెక్కడో పెట్టించాలి సుగుణ దుఃఖం తగ్గే మార్గం చూడాలి రేపు వీళ్ళ ఆచారాల ప్రకారం క్రిమేషన్ జరిగేటట్టు చూడాలి

అంకమ్మ లిల్లీ రాగానే ఆప్యాయంగా ఆహ్వానించింది రత్నం వరలక్ష్మి లిల్లీతో కలుపుగోలుగా మాట్లాడేరు లిల్లీ తనేమీ తిననంది కాని అంకమ్మ పట్టుపట్టింది నలుగురూ ఏదో నాలుగు మెతుకులు తిన్నాం అనిపించేరు ఇంతలో ఆదినారాయణ తండ్రి సత్యం వచ్చి సంగతి తెలుసుకున్నాడు

ఒక పని సెయ్యి పంతులూ బామ్మర్దిలే మొయ్యాలంటే సానా కర్చవుద్ది నేను పొద్దున్నే

# ఉదయ సంధ్య

ఒక లారీ ఒట్టుగొస్తాను ఒక బామ్మర్దిన్ని ఎలుద్దాం అడన్నీ చూసుకుంటాడు లారీలో ఒట్టుకపోదాం శ్రముండదు అది మంచి పని అనిపించింది సుగుణ ఏమంటుందో

సీతారామయ్య ఇంటికి వెళ్ళకుండా తిన్నగా హాస్పటల్‌కే వెళ్ళేరు ఆదినారాయణ వచ్చేడు రెండు రిక్షాలలో వెళ్ళేరు రామం లిల్లీ ఒక రిక్షాలో కూర్చున్నారు లిల్లీ ఒళ్ళు తగుల్తోంది ఇబ్బందిగా

సుగుణనీ పిల్లల్ని ఎవరు చూస్తారు ఉద్యోగం కూడా లేదు ' అని లిల్లీ అంది

ఆ ప్రశ్నకి జవాబు లేదు దేవుడే చూస్తాడన్న జవాబు ఉంది పాల్ అయితే ఆ జవాబు చెప్పేవాడు హాస్పటల్‌కి చేరుకున్నారు రిక్షాకి డబ్బులిచ్చేడు రామం నలుగురూ వార్డులోకి నడిచేరు వరండా మీద వీళ్ళకోసం ఎదురు చూస్తున్న పాల్ వాళ్ళు రాగానే అన్నాడు

సుగుణకి మూర్ఛ తిరిగింది నర్సుకి చెప్పి నర్స్ గదిలో పడుకోబెట్టాను

సుగుణ ఏమీ తెగింపు పని చెయ్యకుండా చూడాలి ఎలా ఓదార్చడమో నాకు తెలీకుండా ఉంది ! లిల్లీ అంది విచారంగా

' బాడీని వార్ లోంచి తీసేసేరు ఆ బెడ్‌నే వెనక వరండాలో ఒక మూలకి పెట్టించి పరదా అడ్డు పెట్టించేను పొద్దున్నే ఇక్కడ్నించి తీసుకవెళ్ళాలి ' పాల్ అన్నాడు

అందరూ ముందు సుగుణ ఉన్న గదిలోకి వెళ్ళేరు సుగుణకి తెలివొచ్చింది ఏడ్చి ఏడ్చి కన్నీళ్ళతో ముఖం చారలు కట్టింది జుత్తంతా రేగిపోయి వుంది రామాన్ని చూడగానే ఏడవడం ఆరంభించింది రామం ! అమ్మ మరింకలేదు ! మమ్మల్నొదిలేసి వెళ్ళిపోయింది నేనేంచెయ్యడం నా ప్రాణమన్నా పోయింది కాదు పదిహేనేళ్ళ రామం, ఏభై యేళ్ళ ముసలాడిలా సుగుణని ఓదార్చవలసి వచ్చింది ' ఏంచేస్తాం చావు బతుకులు మనిషి చేతిలో లేవు ఏ క్షణానికి ఎవడికేమౌతుందో చెప్పడం ఎవరి తరం ? మీరే ధైర్యాన్ని పోగొట్టుకుంటే మీ తమ్ముళ్ళూ, చెల్లెలూ ఏమౌతారు మేమంతా ఉన్నాం మీకు సాయంగా'' ఇలా ఎన్నో కబుర్లు చెప్పేడు వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, చూస్తూ నిల్చున్నారు ఒక అందమైన కన్య ఏడుస్తూ ఉంటే, ఆ ప్రగాఢ దుఃఖం, ఆ దుఃఖంతో సంబంధం లేకుండా చూసే మనిషికి సమ్మోహనంగా ఉంటుంది అనుకున్నాడు వెంకటేశ్వరులు ఆ స్త్రీ ఇంత దీనంగా మరే పరిస్థితులలోను ఉండదు ఇంక ఏడవకు ఇలా తన శరీరాన్ని తన అందాన్ని తన ప్రభావాన్ని కూడా మరిచిపోయి బేలగా మరో సమయంలో ప్రవర్తించదు ఏమాత్రం ఏ చిన్న ఊత దొరికినా పట్టుకుందుకి ప్రయత్నిస్తుంది ఈ దుఃఖంలోని ఈ విషాదంలోని మిస్టరీ అదే రేపు సుగుణ దుఃఖం తగ్గిపోతుంది మరికొన్నాళ్ళకి మాయమౌతుంది ఓ జీవిత సంగ్రామంలో చిక్కుకుంటుంది అప్పుడిలా ఏడవదు దృఢంగా వుంటుంది ఆ స్థితిలో ఆమె ప్రవర్తన కృత్రిమంగా ఉంటుంది కాబట్టి దుఃఖంలోనే మనుష్యులు దగ్గరౌతారు మనిషి మనిషిలా ప్రవర్తిస్తాడు దీని మీద ఒక గేయం రాయాలి రేపు అనుకున్నాడు వెంకటేశ్వర్లు ఒక ప్రక్క దుఃఖం నిరాశ చావు వేరొక ప్రక్క ఉత్త కబుర్లు అందం చూసి నాలాటివాడి ఆనందం లిల్లీ కళ్ళను చూస్తున్నాను సుగుణ అందాన్ని చూస్తున్నాను జాలి చూపిస్తూ గర్వపడుతున్నాను గర్వపడుతూ వారికి దగ్గరౌదామని చూస్తున్నాను ఏమిటి స్వభావం మనిషిది ? అనుకున్నాడు వెంకటేశ్వరులు ఈ క్రిష్టియన్ వాడికి సుగుణకీ ఏం సంబంధం వీడెందుకింత శ్రమ తీసుకుంటున్నాడు అన్న ఆలోచనా వచ్చింది ఆ ఆలోచన వచ్చినందుకూ తనలోని మనిషిని తిట్టుకున్నాడు తన మతంవాడు కాదు కులంవాడు కాదు అయినా వచ్చి సాయపడుతున్నాడు నేనేం సాయపడ్డాను ? నాన్న ఏం సాయపడ్డారు తన కులంలోని ఒక్కడూ రాలేదేం ? సుగుణ తండ్రి రాలేదేం ?

ఇంతలో పాల్ తండ్రి జకరయ్య తల్లి మరియమ్మ వచ్చేరు వాళ్ళను చూస్తూనే సుగుణ మళ్ళా ఏడ్చింది మరియమ్మ సుగుణ పక్కన కూర్చొని ఆమెని తన చేతుల్లోకి తీసుకుంది ఎంత కష్టమొచ్చింది తల్లీ నీకు ఇంత చిన్న వయస్సులో అంటూ ఓదార్చిందామె జకరయ్య ఎర్రగా పొడుగ్గా ఉన్నాడు మరియమ్మ పలంగా తెల్లగా ఉంది పిల్లలకి తండ్రియొక్క ఒంటిరంగూ పొడుగూ తల్లియొక్క అందం వచ్చేయి

హాస్పటల్‌లో గట్టిగా ఏడవడానికన్నా ఎ

లేదు తక్కిన పేషంట్లకి డిస్ట్రబేన్స్ అవుతుంది జకరయ్యకి హాస్పిటల్‌లో మంచి పలుకుబడి ఉంది నర్సులు, డాక్టర్‌లూ చాలా మర్యాద చూపుతున్నారు పాల్ మామ వచ్చేడు అతనూ, జకరయ్యా బయటకి వెళ్లి ఏం చెయ్యడమో మాట్లాడుకున్నారు స్పెషలిస్టు చెప్పేడు "సడన్‌గా ఆవిడ కొలేప్స్ అయిపోయేరు ఎవ్వరం అనుకోలేదు "

అందరూ (సుగుణ తప్ప) ఒకసారి శవం దగ్గిరికి వెళ్లేరు ఒక చీకటి మూలకుంది బెడ్ మీద, రమణమ్మ మృతదేహం ముఖం మీది వరకు రగ్గు కప్పబడి ఉంది రగ్గుని తొలగించి చూసేరు ఆ చీకట్లోనే ఉన్న వెలుగులో, ఆమె నిద్రపోతున్నట్టు రామానికి అనిపించింది కాని ఈ నిద్ర శాశ్వతం రమణమ్మ బాధలనించి సులభంగా తప్పుకుంది పెద కూతురు పెళ్లి, కొడుకుల చదువులు, రెండో కూతురు చదువూ పెళ్లీ, ఈ మధ్య బతకడానికి తిండి, తిండికోసం డబ్బు జీవనోపాధి లేకపోవడం ఆర్జించే భర్త లేకపోవడం ఈ సమస్యలన్నీ ఒక్కసారి పరిష్కారమైపోయేయి చచ్చినవాళ్లు సుఖపడతారు బతికి ఉన్నవాళ్లే రోజూ చచ్చిపుడుతూ బతుకుతారు సుగుణమీద బరువంతా పడింది సుగుణ రేపట్నుంచి ఏం చేస్తుంది ? బియ్యం ఎలా కొంటుంది ? దానికి కావల్సిన డబ్బు ఎలా ఆర్జిస్తుంది అదే పెద్ద ప్రశ్న నాకు నాన్న ఆర్జిస్తున్నాడు వేళకి అమ్మ వండిపడేస్తోంది రామానికీ, ఆదికీ, పాల్‌కి, లిల్లీకీ బాధలేదు కాని సుగుణకి ? తన ఇంటికి తీసుకపోగలడా ? అమ్మ వీధి తలుపు గడిపెడుతుంది తనకే ఒక ఉద్యోగం ఉంటే ! ఎంత ట్రాజడీ ఒక నవల రాద్దాం అనిపించింది వెంకటేశ్వరులుకి

జకరయ్య ఒక నిర్ణయం తీసుకున్నాడు "లిల్లీ సుగుణా, మేమూ మన ఇంటికివెళతాం పాల్ నువ్వెళ్లి తక్కిన పిల్లకాయల్ని తీసుకొని మన ఇంటికొచ్చీ రాత్రికి చెయ్యవలసిందేమీ లేదు " అని చెప్పేడు అదే మంచి పని అని అందరూ తలలూచేరు పాల్ మామ తనకారులో అందరినీ తీసుకవెళ్లేడు

పాల్, రామం, ఆది, వెంకటేశ్వరులు మిగిలేరు పాల్ అన్నాడు .. "రామం, నేమూ వెళ్తాం మీ రిద్దరూ ఇంటికి వెళిపోండి పొద్దున్న ఆరుకి ఇక్కడికి రండి "

వెంకటేశ్వరులు, ఆదినారాయణ వెళ్లిపోయేరు

*  *  *

యూనివర్సిటీకి దగ్గరగా కట్టిన జకరయ్య ఇల్లు పెద్దదే డ్రాయింగ్ రూమ్‌తో కలుపుకొని నాలుగు గదులున్నాయి ఒకటి గెస్ట్ రూము ఇంటిముందు లాను, పువ్వులతోట ఉంది. డ్రాయింగ్ రూము పెద్దది దాని గోడలనిండా వివిధ అవస్థలలో ఏసుక్రీస్తు బొమ్మలు, తక్కిన క్రిస్టియన్ పెయింట్ల బొమ్మలు పటాలకు తగిల్చి ఉన్నాయి ఒక టేబిల్‌మీద శిలువకు వ్రేలాడుతున్న క్రీస్తు బొమ్మ కంచు పోతలో ఉంది బాగా పాలిష్ చెయ్యబడి మెరుస్తోంది సెర్మన్లు అచ్చు చేయబడి ఫ్రేములలో గోడలకున్నాయి గది ముప్ఫయిమంది కూర్చొని క్రీస్తు భజన చేసేందుకు అనువుగా కట్టబడింది

సుగుణ తమ్ముళ్లనీ చెల్లెళ్లనీ తీసుక పాల్ వచ్చేసరికి రాత్రి పదయింది వాళ్లని చూడగానే బావురుమన్నది సుగుణ అప్పటివరకూ అసలు సంగతి తెలియని పిల్లలు ఏడవడం ఆరంభించేరు ఇల్లంతా ఏడుపులతో నిండిపోయింది జకరయ్య, మరియమ్మ ఓదార్చడానికి ప్రయత్నించేరు వాళ్ల ఏడుపు ఉపశమించేక, జకరయ్య అన్నాడు "ఆవిడ ఆత్మశాంతి కోసం దేవుణ్ణి ప్రార్థిద్దాం !" అని బైబిల్‌లోని కొన్ని సెర్మన్లని చదివేడు మరియమ్మ పిల్లల కోసం కేకుముక్కలూ, అరటిపళ్లు, ఏపిల్‌ముక్కలూ తినడానికిచ్చింది సుగుణ ఏమీ తినలేదు పిల్లలు అవి తిని, పాలు తాగి నిద్రపోయేరు

రామం వాళ్ల దగ్గిర శెలవు తీసుకొని వెళ్లిపోయేడు ఇంటికి వెళ్లేసరికి వెంకటేశ్వరులు రామం కోసమే ఎదురు చూస్తున్నాడు "ఒరే రామం ఆ పిల్ల ఇంక ఏం చేస్తుందిరా ? ఆ క్రిస్టియన్ వాళ్లకి అప్పగించేస్తామా ? ఇంతమందిమి ఉన్నాం ఒక్కరమూ ఆ పిల్లకి సాయపడలేమా ? ఇదేరా మనలో ఒచ్చిన చిక్కు ఎవరికివారే యమునాతీరే ఎవడి స్వార్థం వాడిది మన పెద్దలెవ్వరూ త్యాగం గురించీ, ఎదుటివాడికి సాయపడడం గురించీ చెప్పి, అమలులో పెట్టరు మన కథలన్నీ రాజా కూతురు రాజు కొడుకుని పెళ్లి చేసుకోడం గురించీ, డబ్బు లేనివాడు డబ్బున్నవాడవడం గురించి, ఇంద్రుడూ, దేవతలు వారి వైభవం గురించీ, లేదా ఎవడికివాడే మోక్షం, కీర్తి సాధించడం గురించే ఉన్నాదు కాని, మనిషి ఉన్నతికి, సమాజ ఉన్నతికి, నీ ఎదుటివాడి ఉన్నతికి త్యాగం చెయ్యమని సాధారణంగా ఎక్కడా చెప్పవ్ తాగుడూ, జూదం, ముండలూ, వజ్ర వైఢూర్యాలూ, రాజ్యం ఇవే నిండి ఉంటాయి మన పురాణాలలో ఇంద్రుడు ఏం చేసేడు స్వర్గాన్ని పాలించేడ వాడికి ఎందరో ఆడవాళ్లు రంభా, మేనకా, ఊర్వశీ ఇత్యాది నర్తకీమణులు దిక్పాలకులు కామధేనువు కల్పవృక్షం వీళ్లంతా ఎవర్రా వీళ్ల 'ది హేవ్స్ ' వీళ్లని చూసి అసూయపడి తమకి లేవని ఏ హిరణ్యకసిపుడో దండెత్తి వాళ్లని తరుముతే అది అన్యాయం హిరణ్యకసిపుడూ, వాడి బృత్యులూ రాక్షసులైపోయేరు వారంతా ది హేవ్ నాట్స్ విష్ణువూ ఈశ్వరుడూ బ్రహ్మదేవతలకే సాయపడుతున్నారు ఎలాగో మాయోపాయాలు పన్ని రాక్షసులని నరకానికి పంపిస్తున్నార్రా నిజానికి ఈ రాక్షసులెవర్రా ? మనం తిండికిలేని బట్టకిలేని 'మనంరా పాతాళం అంటే ఏమిట్రా ? పాతాళం అంటే మనం ఉంటున్న మురికికూపాలురా మన బతుకులురా కలిగి ఉన్నవాళ్లంతా దేవతలు వాళ్లది స్వర్గలోకం వాళ్లకి నారదులూ (మాయోపాయాలతో రాక్షసులని నరకంలోనే ఉంచడానికి), అన్ని శక్తులూ సాయపడుతూనే ఉంటాయి అదే ధర్మసమ్మతం అని మన కథలు చెప్తాయి వాళ్లకి దొరికేది అమృతం మనకి దొరికేది విషం ఇంతేరా నాయనా అదే ఇప్పుడు కూర్చొని రాసేను పెద్ద గేయం " అని వెంకటేశ్వరులు ఏకబిగిని మాట్లాడేడు

రామం వెంకటిని చూసి ఆశ్చర్యపోయేడు వీడు నిజంగా సరైన దారిలో నడుస్తాడా లేక పట్టాలు తప్పతాడా అనిపించింది "నువ్వివాళ ఆవేశంగా మాటాడుతున్నావు "

"నాకే డబ్బుంటే సుగుణని పెళ్ళి చేసుకొని ఉండును "

రామం నవ్వేడు "ఎంత మందిని పెళ్ళి చేసుకుంటావ్ రా వెంకూ లత, సుగుణ ఇంకో సంగతి, నీకు డబ్బుంటే ఆమాట అనవ్ ఆ ఉద్దేశమే నీకు రాదు "

"నేను ఒప్పకోను " వెంకట్ అన్నాడు.

మర్నాడు పొద్దున్నే అయిదుకి లేచి రామం, వెంకటేశ్వరులూ, శాస్త్రిగారూ కలిసి సీతారామయ్య ఇంటికి వెళ్లేరు అయనప్పటికే లేచి ఉన్నాడు అతనికి సంగతి తెలియజేసి బ్రాహ్మణ శవానికి దహన సంస్కారాలు జరిగే ఏర్పాట్లు చెయ్యాలని శాస్త్రి చెప్పేరు "అవును వాళ్ల మాకు దూరపు బంధువులు చాలా కష్టమొచ్చిందే నేను బ్రాహ్మణులని నలుగుర్ని ఏర్పాటు చేస్తాను వాళ్లంతా చూసుకుంటారు లారీ ఏర్పాటయిందని రామం చెపుతున్నాడు అదీ మంచిదే నాకివాళ ఒక ముఖ్యమైన కేసుంది పార్టీలంతా మరో గంటలో వస్తారు కోర్టులో ఏ ప్రశ్నలు వేసే ఏ జవాబులు చెప్పాలో వాళ్లకి నూరిపొయ్యాలి రామం ఇంద ఈ వందా నీ దగ్గర ఉంచు " అని బీరువా తెరిచి రూపాయి కాగితాల నోట్లకట్ట ఒకటి తీసి రామానికిచ్చేరు ఏ ఖర్చవుతుందో చెయ్యి మన

## ఉదయ సంధ్య

పద్ధతి ప్రకారం జరిపించు శాస్త్రిగారూ, మీరూ దగ్గరుండండి డబ్బు ఇంకా అవసరం ఉంటే వచ్చి తీసుకో ఇంక ఆ పిల్ల గురించి ఆలోచిద్దాం నేను మాట్లాడతాను ఆ అమ్మాయితో షార్టుహేండూ, టైప్ రైటింగూ పాసయిందన్నావు కదూ ? జడ్జి కోర్టులో ఏదో టెంపరరీ ఖాళీ ఉందని విన్నాను ట్రయి చేద్దాం " సీతారామయ్య బాధ పడుతూనే మాట్లాడేడు

వెంకటేశ్వరుడికళ్ళు ద్వారం వైపున్నాయి లత వస్తుందేమోనని కాని లత ఎనిమిదయితేనే కాని లేవదని అతడికి తెలీదు ఆ ఇంటి నించి బయటపడ్డాక వెంకటేశ్వరులన్నాడు "నాన్నా! మరి నువ్వెందుకు ఆ బ్రాహ్మళ్ల నెవరినో పంపిస్తే చాలు ' "కోపమొచ్చిందేమిట్రా వెంకూ ?" అన్నాడతను కొడుకు వేపు చూస్తూ ప్రేమగా "కోపం కాదు నీకెందుకు శ్రమ అని నీకు స్కూలుంది మేం చూసుకుంటాం అన్నీ " తండ్రి ఉండడం వెంకటేశ్వరులకి ఎంతో ఇబ్బందిగా ఉంది తండ్రి ముందు ఫ్రీగా తిరగలేడు, మాట్లాడలేడు జేబులోంచి ఇరవై రూపాయలు తీసి రామానికిచ్చేరు శాస్త్రిగారు రామం మాట్లాడకుండా తీసుకున్నాడు

ఆదినారాయణ ఇంటికి వెళ్లేసరికి లారీ ఉంది ఆదినారాయణ తండ్రీ, అన్నా తయారుగా ఉన్నారు లారీ స్టార్టయింది క్రరల అడితి దగ్గరకి వెళ్లి క్రరలు వేయించేరు వెదుళ్ళు కొన్నారు కొత్త బట్టలూ, కావలసిన సరంజామా తీసుకున్నారు దానిలో ఒక అపర కర్మలశాస్త్రిని లారీ ఎక్కించేరు లారీ హాస్పిటల్ చేరుకుంది అప్పటికే సుగుణా, తమ్ముళ్ళూ, చెల్లెలూ వచ్చేరు తల్లిని ఆఖరుసారిగా చూడ డానికి మగపిల్లల్ని లారీ ఎక్కించేరు శవాన్ని వెదురుక్రరలతో కట్టె కట్టి దానిమీద పడుకోబె పెట్టి గుడ్డ కప్పేరు శవాన్నే బాడీలో ఎక్కించి బయలుదేరేరు జకరయ్య, పాల్, రామం, వెంకట్, ఆది, ఆది తండ్రి, అన్న, బ్రాహ్మడు, రమణమ్మ కొడుకులిద్దరూ

దహనం పూర్తయేసరికి పన్నెండయింది రామాన్ని ఒక్క పైసా అన్నా ఖర్చు పెట్టనివ్వ లేదు సత్యం [ఆదినారాయణ తండ్రి] పాయింత్రం ఎవరి డబ్బువారికి వాపసిచ్చేడు రామం సీతారామయ్యగారి వందా బులుసు శాస్త్రిగారి ఇరవై

సుగుణకి జడ్జి కోర్టులో పని అవసరం లేకపోయింది పాల్‌కీ, సుగుణకీ రిజిస్ట్రార్ ఆఫీసులో, జకరయ్య, మరియమ్మ, రామం, వెంకటేశ్వరులూ, ఆదినారాయణా సాక్ష్యులుగా ఉండగా పెళ్లయిపోయింది సుగుణ, తన తమ్ముల తోనూ, చెల్లెలితోనూ జకరయ్య ఇంటికి వెళ్లి పోయింది పాత ఇల్లు ఖాళీచేసి తల్లిపోయిన వారం లోపున ఇది జరిగింది

సుగుణ సమస్యలు అప్పటికలా తీరేయి

వెంకటేశ్వరులు ఏడ్చేడు రామం బాధ పడ్డాడు ఆదినారాయణకి కోపమొచ్చింది బ్రాహ్మణులందరి మీదా "ఇంతమందీ ఉండి ఆ పిల్ల మాదిగోణ్ణి పెళ్లాడితే చూస్తూ ఊరుకుంటారయ్యా "

"ఏం చెయ్యమన్నావ్ ఆదీ ?" అన్నాడు రామం చెయ్యగలిగింది ఏమీలేదు ఇవాళకాపోతే రేపన్నా సుగుణ పాల్‌నే పెళ్లి చేసుకొని ఉండను ఆ నిజం సుగుణ రామానికి చెప్పింది రామం సలహా అడిగింది, "మతమూ పట్టింపూ వాళ్లకి లేదు నేనూ నా దేవుళ్ళూ పూజలూ నేను చేసుకోవచ్చు వాళ్ళు, నా కోసం మాంసం తినడం మానేస్తున్నారు నా తమ్ముళ్ల భారం, చెల్లెలి పెళ్లి చేసే భారం తీసుకున్నారు వాళ్లకి చదువులవతాయి నాకిష్టముండే జాబ్ చేసుకోవచ్చు చేస్తాను వాళ్లమీద అంత బరువూ పడీను ఏమంటావ్ రామం ?" రామం ఆలోచించి అన్నాడు " అదే మంచిదని పిస్తోంది " అన్నాడు

[ఇంకా వుంది]

## ఏ. పి. — బెంగుళూరు

నేను బ్యాంకులో టైపిస్టుగా పని చేస్తున్నాను ఇరవై ఒక్కటి వయస్సు నేను కట్నం లేకుండా పెళ్లి చేసుకుంటాననే మనిషి కనిపించేవరకూ పెళ్ళి చేసుకోనని అన్నాను మా బంధువులు నన్ను విమర్శిస్తున్నారు

★ విమర్శలకేం — ఎవరేనా చేస్తారు ఉద్యోగం ఉంది ధైర్యం వుంది పెళ్లికేం తొందర? నీ ఆదర్శం నెరవేరుతుంది—యువత అంతా కట్నం పిచ్చిలో లేదు ధైర్యంగా నీపని నువ్వు చేసుకుంటూ పోవడమే దారి నచ్చలేదని పిల్లని కాదని అబ్బాయిలు అన్నట్టే—తనకూ నచ్చలేదని అబ్బాయిని కాదనకల ధైర్యం అమ్మాయిలకి వుండాలి 'పిల్ల నచ్చితే చాలు' అనుకునే ధీమా మగపిల్లవాడి తలితండ్రులకి వున్నట్టే—యీ పిల్లాడు నచ్చకపోయినా ఫరవా లేదనుకొనే ధైర్యం ఆడపిల్ల తలితండ్రులకీ వుండాలి పెళ్లి ఇద్దరి మధ్య ఒకరికి నచ్చితే చాలదు 'కట్నానికీ' 'నచ్చడానికీ' వరుని తరపు వారికి దగ్గిర సంబంధం వుంటే—అవి వధువు తరపువాళ్ళు గ్రహించలేని — మూర్ఖులుకారని నిరూపించడం అవసరం నీ ధైర్యం సడలకుండా వుండాలని కోరుకుంటున్నాను

## ఆర్. వి. — హిందూపురం

ఈ మధ్య వచ్చే కథలలో డబ్బులేని మధ్య తరగతి వారందరిని బడిపంతులుగా చిత్రిస్తారెందుకు?

★ ఏళ్ల తరబడి జీతాలు రాకున్నా బ్రతుకు నెట్టుకొస్తున్న యీ జాతి గురించిన వార్తలు పేపర్లలో చదివి చదివి—దరిద్రానికింతకి మించిన దేముందని- అలా చిత్రీకరించడం జరుగుతోందని నా అభిప్రాయం

మీరు తెలుగావిడ తమిళనాడులో వున్నారు నేను తమిళ వనితని తెలుగునాడులో వున్నాను ఇదెప్పిడి ఇరుక్కు?

★ రొంబ నల్లా ఇరుక్కు సమైక్యత అంటే యిదే కద!

## ఆర్. ఎమ్. — గుడివాడ

నేను ఒక నవలలో అన్నిటికంటే ఘోరమైన స్థితి నిర్లిప్తత అని చదివాను కాని కుళ్లు, అన్యాయం, అక్రమం వున్న యీ సమాజంలో బ్రతకాలంటే నిర్లిప్తత మనిషికి వరం అంటాను

★ కాదు వీటిని అనుభవించేసి బ్రతికేయడం అలవాటు చేసుకోవడం నిర్లిప్తత కాదు నిర్లక్ష్యం అవుతుంది, పోరాడి, పోరాటంలో అలసి సొలసి, యిక ఇది యింతేననుకోవడం—నిర్లిప్తత ప్రయత్నమేనా లేకుండా పడివుండ కల్గడం వరం ఎలా అవుతుంది?

# ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

## పి. యు. ఎమ్. కాశీబుగ్గ

మీ వయస్సెంత?

★ శరీరందా? మనస్సుదా? చెప్పకపోతే ఎలా?

## బేబి — ఇచ్ఛాపురం

మనిషికి ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు వుంటే తను బాధపడతాడు సుపీరియారిటీ కాంప్లెక్స్ ఉంటే యితరులను బాధ పెడతాడు ఈ రెండింటిలో ఏది వుంటే మంచిది?

★ అతిగా ఏది వున్నా న్యూసెన్సే మనిషి ఎప్పుడూ తెలివి—అతి తెలివిల కాంబినేషన్‌గానో, తెలివి—తెలివితక్కువల కాంబినేషన్‌గానో, ఉండడం మామూలు అందుకే కొన్నిట ఎంతో ప్రతిభ కల వ్యక్తులు, కొన్నిట పసివాళ్లలాగ ప్రవర్తిస్తారు అదే మూర్ఖుడైతే— సుపీరియారిటీ కాంప్లెక్సు పెంచుకొని — తెలియనిచోట నటిస్తాడు ఈ రెండు ఒక దృష్టితో చూస్తే — మానసిక రోగాలే అనిపిస్తుంది నాకు!

## టి.వి.ఆర్; ఎన్.ఎ.వి.పి.—ఇంకొల్లు

ఈ లోకంలో కామం తప్ప ప్రేమ లేదని నా స్నేహితుడు, ప్రేమ కూడా వున్నదని నేను వాదించుకుంటున్నాం మీరు ఎవరితో ఏకీభవిస్తారు?

★ మీరు చదివే పుస్తకాలేమిటి? మీరు చూసే సినిమాలేమిటి? మీ స్నేహితులెటువంటి వాళ్లు? చెప్తే — మీ సిర్లీ వాదనకి కారణాలు చెప్పకలను!

## బి. ఎఫ్. బి. — దువ్వ


మనిషికి జీవితంలో రత్న ఖచితమైన ప్రాయమేది?

★ ఏ ప్రాయానికా ప్రాయంలో కష్టాలు తప్పవు గడిచి పోయాకనే గతం వర్తమానం కంటే మెరుగనిపిస్తుంది

## ఎ. ఎల్. ఆర్. — కదిరి

ప్రతిస్త్రీ చిన్నప్పటినుంచీ బొట్టుకాటుక పూలు ధరిస్తూనేవుంది పెళ్లయ్యాక పూసలు మట్టెలు ధరిస్తుంది భర్తపోతే అన్నీ ఎందుకు తీసెయ్యాలి?

★ ఎవరేమంటారోనన్న పిరికితనం చేత! అయినా ఆడపుట్టుకకి అర్థం—యీ పూసలూ పువ్వులూ మట్టెలూ మంగళ సూత్రాలేకావు— అని—కనీసం యీతరం స్త్రీలైనా—గ్రహించడం ప్రారంభించితే బాగుండును ★



సీరియల్

# కర్మయోగి

డా॥ కె.వి. కృష్ణకుమారి

(గత సంచిక తరువాయి)

నారాయణా— కల్యాణీ బిక్కుబిక్కుమంటూ ముందే వచ్చేశారు

అడ్డమైన వాళ్ళకూ వండిపెట్టి తన నిష్ఠను పాడుచేసుకోలేనని లలితమ్మా ఇంట్లోంచి వెళ్లి నారాయణా వాళ్ళింట్లో మకాం పెట్టింది

మొదటిసారిగా ఆ ఇంట్లో పొయ్యి వెలిగించిన కల్యాణి గుండె కూడా రగులుతూనే వుంది

ఎటువంటి వంశం? ఎటువంటి సంప్రదాయం? చివరికి వీడి మూలంగా ఏ గతి కొస్తోంది?

సగోత్రాలే పనికిరావనే కుటుంబంలో ఏకంగా కిరస్తానీ పిల్లని తీసుకురావటమా? పూజా— పునస్కారాలతో— నియమనిష్ఠలతో — అగ్నిహోత్రంగా వెలిగే— ఈ ఇంట్లో ఇటువంటి అరాచకం జరగటమా?

లక్ష్మీ, పద్మినీ, కృష్ణప్రియ, ఈ ఇంటికి కోడళ్ళుగా వచ్చారు తులశమ్మగారి అడుగుజాడల్లో నడిచారు కుటుంబానికీ— వంశానికీ కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టారు రేపట్నుంచీ ఈ ఇంటి పరువేమవబోతోంది? నలుగురిలో — ఈ సంఘటన ఎన్ని రకాలుగా రూపులు దిద్దుకోబోతోంది?

భగవాన్!!!

ఇదంతా తన పెంపకంలో వున్న లోపమేనా?

జరిగిన దానికి పూర్వీకులు క్షమించగలరా?

తనూ— నారాయణా— క్షమార్హులా?

కన్నీరాగటం లేదు కల్యాణికి

"కల్యాణీ— ఏమిటలా కూర్చున్నావ్!— వంట పూర్తి కావద్దూ — అవతల వాళ్ళొచ్చే టైమైంది"

కళ్ళు తుడుచుకుంటూ బేలగా చూసింది

"ఏమండీ— ఏమిటిలా ఐంది?"

ఈ ప్రశ్న కొన్ని వందల సార్లడిగింది - కానీ జవాబు నారాయణ దగ్గరలేదు

"వాళ్ళని చూసి ఆయన ఏమైపోతారో నండీ— ఏం చేసుకుంటారోనండీ నాకు భయంగా వుంది"

"మనమే భరించలేకపోతున్నాం — ఎవరూ లేక ఎవరితోనూ చెప్పుకోలేక ఆయనెంత బాధపడిపోతున్నారో నండీ"

నారాయణ కనుకొలకుల్లోంచి నీళ్ళు జారాయి

ఎప్పుడూ చూడని గాంభీర్యంతో వున్నాడు కృష్ణారావు

పర్యవసానాన్ని ఊహించని — ఊహించలేని మార్పది

పెదవి కదల్చకుండా — ఒక్కమాట మాట్లాడకుండా నిశ్చలంగానే వున్నాడు

తన పనులనీ తను యధావిధిగా చేసుకుపోతూనే వున్నాడు

గుమ్మంలో గుర్రబ్బండీ ఆగడంతో — నాలుగిళ్ళవాళ్ళూ ఆత్రంగా బైటకొచ్చి నిలబడ్డారు లలితమ్మ పుణ్యమా అని— జరిగింది చూచాయగా దాదాపు అందరికీ తెల్సిపోయింది

జరగబోయేదాన్నే ఊహించలేకుండా వున్నారందరూ

నారాయణా — కల్యాణీ — హడావుడిగా బైటకు వచ్చారు

ముందుగా వంశీ దిగాడు ఎంతో ఎదిగినట్లు కన్పిస్తున్న ఆ మనిషిలో — ధృఢత్వం, ఆత్మవిశ్వాసం కూడా అలాగే కన్పిస్తున్నాయి

ఆ తరువాత మేరీ— పీటర్‌పాల్ దంపతులు దిగారు

"అంకుల్ -- మన ఇంటికి వెళ్ళొచ్చా — అత్తయ్య మాత్రం వుంది— మీరక్కడ వుంటారనుకున్నా —" జంకుగానే లోపలకు చూస్తూ చిన్నగా అన్నాడు

"నాన్నగారున్నారా?"

"లోపలికి రండి —"

"మామూలు ఇల్లులా లేకుండా — పెద్ద భవంతిలా కన్పిస్తున్న ఆ ఇంటిని చూసి — ఆశ్చర్యంగా మొహా మొహాలు చూసుకున్నారు పీటర్‌పాలూ — మార్గరేటు

లోపలికి అడుగుపెట్టగానే ఆశ్చర్యాన్ని ఆపుకోలేక కళ్ళు పెద్దవయాయి

'జమీందార్ల ఇళ్లను గురించి వినటమేగానీ— ఇలాగే వుంటాయన్నమాట —'

గొంతు తగ్గించి చిన్నగా అన్నాడు పాల్

కల్యాణి మేరీనే ఆ పాద మస్తకం చూస్తూ వుండిపోయింది

ఎర్రగా పొడుగ్గా బలంగా వుంది గీసినట్టున్న కనుబొమ్మలక్రింద కళ్ళు విశాలంగా చక్కగా మెరుస్తున్నాయి సన్నగా సూటిగావున్న ముక్కుక్రింద ఎర్రని పల్చని పెదాలు అందంగా బిగించుకుని వున్నాయి బాగా చదువుకున్న దాన్లా కన్పిస్తున్నా — ఆ కట్టూ తీరూ — బొట్టులేని ఆ మొహం అసంతృప్తిగానే అన్పించింది కల్యాణికి

మార్గరెట్‌నూ — పీటర్‌పాల్‌నూ చూస్తుంటే — ఏదో పూర్వజన్మ పుణ్యాన ఈ

**జరిగిన కథ — 20:** కృష్ణారావు, పద్మినిల వివాహం జరిగిన కొద్ది గంటలకే పద్మిని తల్లి యశోదమ్మ మరణిస్తుంది పద్మిని, కృష్ణప్రియల రాకతో తులశమ్మగారింట్లో చైతన్యం వస్తుంది శోభనం నాటి రాత్రి మూర్ఛ వచ్చి పడిపోయిన పద్మినికి సేవలు చేసి అనునయిస్తాడు కృష్ణ పద్మిని మంటల్లోపడి మరణిస్తుంది కృష్ణ, కృష్ణప్రియల వివాహం జరిగిపోతుంది కృష్ణప్రియ గర్భవతి అవుతుంది గోదావరి పుష్కరాలకు వెళ్లిన సరోజినమ్మ, తులశమ్మ, లక్ష్మిల శవాలు తిరిగివస్తాయి కృష్ణ, కృష్ణప్రియలకు సత్యవతి పుడుతుంది ఆ పిల్లకు వయసుకు మించిన ఆలోచనలు, అనుమానాలు వస్తుంటాయి వాటిని తన తండ్రితో చెప్పి తీర్చుకొంటుంది శ్రీహరిగారితో పూరీ జగన్నాధం వెళ్లిన సత్యవతి అక్కడ ఆ జగన్నాధుడిని చూస్తూనే ప్రాణాలు విడుస్తుంది కృష్ణప్రియ కొడుకుని కని చనిపోతుంది కృష్ణారావు కొడుకు వంశీకృష్ణ ప్రతి పరీక్షల్లో ఫస్టుగా పాస్ అవుతూ డాక్టరవుతాడు తను ఒక క్రిస్టియన్ అమ్మాయిని పెండ్లి చేసుకొన్నానని ఆమెతోకూడ తండ్రిని చూడను వస్తున్నానని ఉత్తరం రాస్తాడు

ఇంటి గడప ఈ విధంగా త్రొక్కిన అదృష్ట వంతుల్లా కన్పిస్తున్నాడు నారాయణ కళ్ళకు

క్రొత్త దంపతులకు దిష్టితియ్యాలనే సంగతే మర్చిపోయింది కల్యాణి

ఐనా ఇది తమ ఇల్లుకాదు కృష్ణారావు ఏమంటాడో — ఏం జరగబోతోందో —

ఎలా మర్యాదలు చెయ్యాలో అర్ధంకావటం లేదు నారాయణకి

ఇంతవరకూ వచ్చాక ఇప్పుడు దిగజారి పోవటంలో అర్ధంలేదన్పించింది వంశీకృష్ణకి

తండ్రి తన పరువు పోయేలా ప్రవర్తించ వచ్చు — దానిని ఎదుర్కొనే ధైర్యం తనకి కావాలి

తండ్రి తను చేసిన పనినీ — తన వాళ్ళనీ హీనంగా మాట్లాడవచ్చు, అలా జరక్కుండా చూడాల్సిన బాధ్యత తనమీదే వుంది

వ్రాతల్లో — మాటల్లో వున్నంత విశాల భావాలూ — సమానతా — చేతల్లో వుండక పోవచ్చు అందులో — ప్రాచీన సాంప్రదాయాల్ని జీర్ణించుకున్న మనిషి నియమ నిష్ఠలలో — ఆచార వ్యవహారాల్లో మునిగి తేలిన మనిషి సనాతనసత్వానికి ప్రతినిధిగా కన్పించే తన తండ్రి లాంటివారు ఇటువంటి వ్యవహారాల్లో సుముఖంగా వుంటారని తను కలగనకూడదు

ఒకడుగు ముందుకు వేసి ఆగిపోయాడు వంశీకృష్ణ

గీతా మందిరంలోనుంచి వస్తున్న తండ్రిని చూడగానే కాళ్ళు చల్లబడినట్టయింది పంచతో పైన కప్పుకున్న తువాలుతో అతి నిరాడంబరంగా వస్తున్న కృష్ణారావు కంటికి ఆనలేదు కృష్ణారావుని ఈ ఇంటికి — ఇంత ఐశ్వర్యానికి అధికారిగా ఊహించలేకపోయారు పీటర్‌పాల్ దంపతులు

''కృష్ణ వచ్చాడు —''

పరధ్యానంగా నారాయణవంక చూశాడు కృష్ణారావు

''నాన్నగారూ --''

వంశీకృష్ణని చూడగానే కనుబొమ్మలు ముళ్ళుపడ్డాయి

మేరీనీ — ఆవిడ తల్లిదండ్రుల్నీ చూడగానే ముళ్ళు విడిపోయాయి

''నిలబడే వున్నారు — కూర్చోండి—''

తండ్రి మొహంలో ప్రశాంతత చెదిరి పోలేదు

కొండంత బలాన్ని పుంజుకున్నట్టుంది వంశీకృష్ణకి

కృష్ణారావు మొహంలో అప్రసన్నత కన్పించలేదు

మనసు కుదుటబడినట్టుంది నారాయణకి

''నాన్నగారూ — మేరీ ''

భర్త సైగ చెయ్యటంతో— అతనితోబాటే కాళ్ళకు నమస్కరించింది

కళ్ళు మూసుకుని గంభీరంగా వుండి పోయాడు కృష్ణారావు

ఏమని ఆశీర్వదిస్తున్నాడో—ఆ భగవంతునికే తెలియాలి

''మేరీకి అమ్మగారూ, నాన్నగారూ, మాకు బయోకెమిస్ట్రీలో ప్రొఫెసర్ ఈయన ''

''నమస్కారం ''

కృష్ణారావుకు సమాధానంగా చేతులు జోడించాడు పాల్

నల్లగా కురచగా లావుగా వున్న పాల్ నల్లని సూట్‌లో వచ్చాడు

ఎవరైనా చెప్తేనే గానీ విద్యార్థికుడనీ అందులో ప్రొఫెసరని తెల్సుకోవటం కష్టం

అతని భార్య మార్గరెట్, పాల్‌కన్నా ఒక గుప్పెడు పొడుగుంటుంది మనిషి ఎర్రగా వుంది చూడ గానే ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌లా అన్పిస్తుంది

వాళ్ళిద్దరికీ భిన్నంగా అందంగా ఆకర్ష ణీయంగానే వుంది మేరీ అందుకే వంశీనీ ఆకర్షించి వుంటుంది

నాలుగు మూలలా చూస్తూ కూర్చున్నారా దంపతులు

ఎక్కడ చూసినా లక్ష్మీ కళ కన్పిస్తూంది ఐశ్వర్యం తాండవిస్తోంది ఏ వస్తువును చూసినా ఖరీదులను అంచనా వెయ్యటం కష్టమన్పిస్తోంది ముందు గదే ఇలా వుంటే ఈ ఇంట్లో వస్తువుల్నీ, సంపదనూ అంచనా వెయ్యటం కష్టమే అవుతుంది

మేరీ అదృష్టవంతురాలనే నిర్ణయాని కొచ్చేశారిద్దరూ

ఎక్కడచూసినా కృష్ణుడే దర్శనమిస్తుంటే చిన్నగా నవ్వుకున్నాడు పాల్

నిర్లిప్తంగా, విరాగిలా, నిశ్చింతగా, నిశ్చలంగా వున్న ఈ పెద్ద మనిషి కోసం అల్లుడు ఎందుకు భయపడ్డాడో — అంత అవసర మేమిటో అర్థం కాలేదతనికి

కోపంతో బుసలు కొడుతూ—కొడుకు మీద ప్రతీకారం తీర్చుకోవాలని బోనులో పులిలా తిరుగుతూ వుంటాడని—కృష్ణారావుని ఊహించు కున్నాడు పాల్



వాతావరణం ఇంత సౌమ్యంగా ఆశాజనకంగా వుండటం సంతోషంగా వుంది

వుండకేంజేస్తూంది ? తన అల్లుడు చాలా ఘాటుగా ఉత్తరం వ్రాసుంటాడు

గర్వంగా తనకు తానే సమాధానం చెప్పుకున్నాడు పాల్

"ఆంటీ — వీళ్లను లోపలికి తీసుకువెళ్ల కూడదూ—"

కల్యాణి అప్పటిక్కాస్త సర్దుకుంది

"లోపలికి వెళ్లండమ్మా"

కృష్ణారావు అనటంతో స్తబ్దత దూరమైంది

"మీరు స్నానమదీ చేస్తారా — భోజనాలకు వేళైంది కదా"

కోటు సర్దుకుంటూ లేచాడు పాల్ — గదులన్నీ పరిశీలిస్తూ నారాయణని అనుసరించాడు

తండ్రీ కొడుకులు మిగిలిపోయారు

తండ్రి కళ్లలోకి సూటిగా చూసే ధైర్యం ఇంకా రాలేదు

గంభీరమైన ఈ ప్రశాంత వాతావరణం— ఏ ప్రళయానికి దారి తీస్తుందోనన్న భయంతో బాటు వాళ్లని ఇంతవరకూ మర్యాదగా చూసి భోజనానిక్కూడా పిలిచారన్న సంతోషం కూడా కలిగింది

"నన్ను క్షమించండి నాన్నా"

నిశితంగా చూశాడు కృష్ణారావు

"నువ్వు తప్పు చేశాననుకుంటున్నావా వంశీ"

"మీ దృష్టిలో తప్పేమోనని"

"నీ దృష్టిలో కానప్పుడు క్షమార్పణ లెందుకూ"

విశ్మయంగా చూశాడు వంశీకృష్ణ

"ఐనా క్షమించటానికి నేనెవర్నినాయనా — నువ్వూ నేనూ — అందరూ — విధి చేతుల్లో కీలుబొమ్మలమే విధిని శాసించటానికీ—క్షమించటానికీ — మనకేమధికారముంది ? నీకా అమ్మాయి వ్రాసిపెట్టివుంది అలా జరగవల్సి వుంది జరిగిపోయింది నేను కోపతాపాలు తెచ్చుకున్నందువల్ల — జరిగింది మారుతుందా? అనవసరమైన కలతలవల్ల ప్రయోజనమేముంది బాబూ"

తండ్రి వ్యక్తిత్వం ముందు పూర్తిగా తల వంచేశాడు కృష్ణారావులో అంతర్లీనమైన తేజస్సును స్పష్టంగా చూడగలుగుతున్న వంశీ మూగవాడైపోయాడు

"నువ్వు చిన్నవాడివికావు నువ్వెన్నుకున్న మార్గం మంచో, చెడో నిర్ణయించుకోగల స్థోమతు నీకుంది కాలక్రమేణా — నువు తప్పటడుగేశానని నీకన్పిస్తే — దాన్ని సౌమ్యంగా సరిదిద్దుకోగల ధైర్యం భగవంతుడు నీకు ప్రసాదించాలి"

వంశీ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

"విధిని అందరూ అర్థంచేసుకోలేకపోవచ్చు సమాజం నీకు సరైన స్థానానిచ్చి గౌరవించలేకపోవచ్చు అంత మాత్రాన అధైర్యపడద్దు వంశీ ఎంతో పవిత్రమైన వృత్తి నీ చేతుల్లో వుంది సర్వం భగవన్మయమే అనుకుని — అందరూ నీలాంటివాళ్ళే అనుకుని నిస్వార్థంగా సేవచెయ్యి బాబూ"

తొణకకుండా — వెడుతున్న, తను అర్థం చేసుకోటానికి ప్రయత్నించలేకపోయిన వ్యక్తిత్వానికి మనసులోనే చేతులు జోడించాడు వంశీ

తను బాధ కల్గించినా — బాధను దిగమింగుకుంటున్నారందరూ

వీళ్ళ ఉదాత్తతను మేరీవాళ్ళు అపార్థం చేసుకోకుండా చూడటం తన విధి

వంటంతా పూర్తయినా — తరువాత కార్యక్రమం ఎలాగో అర్థమవలేదు కల్యాణికి విస్సహాయంగావున్న ఆవిడ్ని చూడగానే పరిస్థితి అర్థం చేసుకున్నాడు వంశీ

"ఆంటీ — నీకూ — అంకుల్‌కీ అభ్యంతరముంటుందనుకుంటాను ఒకవేళ మీరు సర్దుకుపోయి — సహపంక్తిలో కూర్చోవాలనుకున్నా — రేపట్నుంచీ - ఇరుగు పొరుగులు మిమ్మల్ని కాకుల్లా పొడుస్తారు నా మూలాంచి — మీరీ విధంగా కూడా బాధపడటం నా కిష్టంలేదు"

వంశీ వంక అదోలా చూసింది కల్యాణి

"మరేం చెయ్యమంటావురా ? బంధుత్వం కలుపుకుని తీసుకొచ్చాక— విడిగా భోజనం పెడితే బావుంటుందా ?"

బాధగా చూశాడు వంశీ

"మన సమాజంలో మార్పు ఇప్పట్లో రాదు ఆంటీ చూశావా — ఇప్పటికే పనిగట్టుకుని ఇద్దరు ముగ్గురు తొంగిచూసివెళ్ళారు మీరేం చేస్తున్నారోనని నాన్నగారు కూడా కల్సి భోజనం చేస్తున్నారా లేదా అని అలా చేస్తే పరువు ప్రతిష్టలు లేకుండా చెయ్యాలని"

"వంశీ —"

## కాలం

గింటగంటకీ ఇంటింటికీ
గిరగిరా తిరిగే పెద్దముల్లు
కర్షక కార్మికవర్గ ప్రతీక—
రోజుకో రెండు రౌండ్లు
పోజుగాకొట్టే 'హుందాగా
రోజులు మార్చే చిన్నముల్లు
ధనిక స్వామికవర్గ టీక—

—డా॥ అయలసోమయాజుల గోపాలరావు

అప్పుడే వచ్చిన నారాయణ ఆశ్చర్యంగా చూశాడు

"ఇవన్నీ నువ్వు ముందర ఆలోచించలేదా ? ముందర పరిణామాలు ఆలోచించకుండానే తొందరపడ్డావా ?"

నారాయణకి జవాబుగా తలవంచుకున్నాడు వంశీకృష్ణ

"ఆలోచించాను అంకుల్ కానీ ఒక బలహీన క్షణంలో తొందరపడిన కారణంగా పెళ్ళి చేసుకోటం తప్పనిసరైంది చేసుకున్న తరువాత నా చర్యను సమర్థించుకోటం అంతకన్నా తప్పనిసరి కానీ అంకుల్ — ఇక్కడికి వచ్చేదాకా — నాన్నగారి గురించి ఎంత తక్కువగా అంచనాలు వేసుకున్నామో — ఎంత సామాన్యంగా ఆలోచించామో — తల్చుకుంటే ఇప్పటికీ నాకు సిగ్గుగా వుంది"

వంశీ చిన్నగా అంటుంటే కల్యాణి ఆత్రంగా చూసింది

"బలవంతంగా చేసుకున్నావా వంశీ — ఆ పిల్లని కావాలని ఇష్టపడి చేసుకోలేదా ?"

"ఆ అమ్మాయిని ఇష్టపడ్డాను ఐతే ఇంత త్వరలో పెళ్ళి జరుగుతుందనుకోలేదు — నేనూ పాల్‌గారిలాగానే నాన్నగారిని అపార్థం చేసుకున్నాను"

వంశీ గొంతు వొణుకుతోంది

"ఏమని ? ? —"

"ఆస్తిని—ధర్మ సంస్థలకు వ్రాస్తారని—"

నారాయణ మొహం ఎఱ్ఱబడింది

క్షణంలో తమాయించుకున్నాడు

"వాళ్ళ స్నానాలూ అవీ అయాయి భోజనపు ఏర్పాట్లు చెయ్యాలి గదా"

"వాళ్ళకి కింద కూర్చోటం అలవాటులేదు పైన గదిలో టేబుల్‌మీద నేను అరేంజ్ చేస్తాను — వాళ్ళకి కంపెనీ ఇస్తాను మీరూ — నాన్నగారూ ఇక్కడే భోజనం చెయ్యండి అంకుల్"

"కల్యాణీ — వీడేమిటి ? అప్పుడే పాశ్చాత్తాపుడుతున్నాడా ?"

ఆశ్చర్యంనుంచి తేరుకోలేదు నారాయణ

"వాళ్ళూ — వాడూ అనుకున్నవన్నీ తారుమారై వుంటాయి అందుకే మనల్ని బాధపెట్టటం ఇష్టంలేక అలా అంటున్నాడు"

ఒక నిర్ధారణ కొచ్చినట్టుంది కల్యాణి

"కాదు కాదు కృష్ణతో నాలుగు ముక్కలు మాట్లాడాడు కదూ — అందుకే దాని ప్రభావమే ఇది అదైనా వాడి కొడుకు కాబట్టి నాలాంటి దుర్మార్గుడికైతే ఎన్ని సంవత్సరాలు పట్టేదో—"

గతం మబ్బులా కమ్మింది

* * *


పాల్ దంపతులు — పదార్థాలన్నిటినీ మెచ్చుకుంటూ తిన్నారు

"ఎలాగైనా మీ బ్రాహ్మల వంటల్లో వున్న రుచి దేనిలోనూ రాదోయ్ — నువ్వేన్నైనా చెప్పు

మీవాళ్ళు వంటల్లోనూ—రుచులలోనూ పెట్టింది పేరు ''
వంశీ నవ్వి ఊరుకున్నాడు
''అమ్మాయ్ నీ ఇల్లెలా వుంది ? రాజ భవనంలా లేదూ ?''
మేరీ కళ్ళల్లో తృప్తి — సంతోషం పోటీల మీద మెరుస్తున్నాయి
''మీ నాన్నగారింత కామ్‌గా కూల్‌గా వుంటారని కల్లోకూడా అనుకోలేదోయ్ ఐనా వుండకేం చేస్తాడులే — నువ్వు తప్ప మరో దిక్కు లేదుకదా —''
వంశీ మనసు చివుక్కుమంది
తనని క్లాస్ స్టూడెంట్‌గా అభిమానించే వారాయన ఆ అభిమానంతోనే తనని ఇంటికి పిలేవారు తన క్లాస్‌మేటే ఐనా — చదువులో చాలా వెనకబడిన మేరీని తనముందే మందలించే వారు తను ఫైనలియర్‌లోకి వెళ్ళినా — హౌస్‌సర్జెన్సీలోకి వచ్చినా — తన తోటి రిలేషన్ షిప్‌ను ఆత్మీయంగా పెంచుకుంటూనే వచ్చా రాయన ఆ రకంగా తనూ మేరీ ఒకరికొకరు దగ్గరయారు. తన విషయంలో జాగ్రత్తగా మాట్లాడినా — ఇతరుల విషయంలో ఆయన అతిగా మాట్లాడటం — ఎదుటివారు తన వున్నతిని గుర్తించాలని శ్రమపడటం — ఎదుటి మనిషిని తక్కువ చెయ్యాలని ప్రయత్నించటం ఆయనలో తనకు నచ్చని గుణాలు ఐనా— అవి తననెప్పుడూ బాధించలేదు అందుకే, ఆ అను భవం ఎటువంటిదో తెలీదు
''మిస్టర్ కృష్ణా— లంకంత ఇల్లుకదా— మీ ఫాదర్ ఒక్కరే వుండకపోతే— ఓ/నాలుగైదు కుటుంబాలకి అద్దెకిచ్చినా కూడా— బోలెడంత వచ్చేది కదా— ఎంత వేస్టూ—''
''కొన్ని తరాలు తిన్నా తరగని ఆస్తి వుందండీ— అవసరం లేదు—'' అభిమానంగా అన్నాడు వంశీకృష్ణ
''సరే అల్లుడూ— అసలే మీ నాన్న ఇష్టంలేకుండా ఈ పెళ్ళి జరిగింది మీ నాన్న చూస్తే సన్యాసిలా వున్నాడు ఆస్తీపాస్తీ ''
వంశీకృష్ణ మొహం ఎఱ్ఱబడింది
తన తండ్రిని అర్థం చేసుకునే సంస్కారం వీళ్ళకెప్పుడొస్తుంది ?—
అసలు తనకుందా ఆ సంస్కారం !!!—
''మిస్టర్ కృష్ణా— నా వైఫ్ అనుమానం నాకూ బలపడిపోయిందోయ్ ముందుగానే ఫైనలైజ్ చేసుకుంటే?— ఎందుకైనా మంచిది—''
కోతికి కొబ్బరికాయ దొరికినట్టు— ఇంత ఐశ్వర్యం చూశాక వాళ్ళ అమ్మాయికి కాకుండా పోతుందేమోనని బెంగ పట్టుకుంది వాళ్ళకి
సంస్కారం జన్మతః రావాలి చదువుతో మెరుగులు పెట్టుకున్న సంస్కారం, పునాదిలేని గోడ లాంటిదే

ఆ మర్నాడు—
సాయంత్రం కాఫీలయాక అందరూ హాల్లో కూర్చున్నారు
అంతకుముందే పరమేశ్వరశర్మగారూ— ఒక రిద్దరు పెద్దమనుష్యులు కూడా వచ్చారు వాళ్ళు రావటంలో విశేషం లేకపోయినా— ఈ రోజు రాక మటుకు వాళ్ళకే ఆశ్చర్యంగా వుంది—
వంశీకృష్ణ చేసిన పని విన్నాక— పీటర్ పాల్ దంపతుల్ని చూశాక— వాళ్ళ మనసులు ఉడుకుపట్టిన అన్నంలా కుతకుతమంటున్నాయి
కృష్ణారావు మహానుభావుడుకనుక కొడుకుని క్షమించగలిగాడు
ఎవరేం చేసినా తనకు వర్తించనంతగా ఎదిగిన యోగి కనుక— అంత ప్రశాంతంగా ఉండ గలిగాడు —
అదే మరొకరికి సాధ్యమా ?—
సామాన్యులలా వుండగలరా ?
కృష్ణారావుతో సన్నిహితంగా వున్న వాళ్ళందరు అనుకునేదిదే —
అంతగా చదువుకోని కృష్ణారావుని అందరూ అంతగా మన్నిస్తుంటే— అంత నచ్చ లేదు పీటర్ పాల్‌కి
ప్రొఫెసరైనా తననెవరూ పట్టించుకోక పోవటం బాధగానే వుంది
''మాస్టారూ — మీరెంతవరకు చదివారు ?—''
పాల్‌కి సమాధానంగా చిన్నగా నవ్వాడు కృష్ణారావు
''కాలేజీ స్టడీస్ దాకానైనా వచ్చారా ?—''
''లేదండీ— నేను చదువుకున్నది చాలా తక్కువ—'' నెమ్మదిగా అన్నాడు కృష్ణారావు
''ఇంకా చదవాల్సింది కాలేజీ చదువులైనా వుంటేనేగానీ అందరితో కలివిడిగా వుండటం అలవాటు కాదు— ''
పరమేశ్వరశర్మతో వచ్చిన వాళ్ళూ — నారాయణా — వంశీకృష్ణ తెల్లబోయారు

''మీరు బ్రాహ్మలు కదా — సంస్కృతం ఏదో కాస్త నచ్చే వుంటుంది — యామై కరెక్ట్ —''
''ఏదో కొద్దిగా —''
పెదాలు విడీ విడనట్టు నవ్వాడు కృష్ణారావు
''ఇఫ్‌యూ డోంట్ మైండ్ — ఇక్కడ ఇందరున్నారు కాబట్టి నాకేదో చెప్పాలనిపిస్తోంది అసలుగా ప్రొఫెసర్ని కదా — అలవాటు కొంత— మీ హిందువులది మూఢ నమ్మకాలని అను కుంటూ వుంటాను ఊరికొక దేముడూ — ఇంటికొక దేముడేకాదు — ఇంట్లో ఒక్కొక్కరి కొకక్క దేముడు — ఎంత నవ్వులాట ? అందులో, మీరెవరైనా—నియమం తప్పక గుడికి వెడతారా ? వెళ్ళరు — నిష్ఠగా పూజలు చేస్తారా — చెయ్యరు ఏదో గుర్తొచ్చినప్పుడు దీపం వెలిగిస్తారు — ఇంతా చేస్తే— మీరు పూజించేవి బొమ్మలు నమ్మేవి కథలు అయామ్ సారీ — కట్టుకథలు కావచ్చు — లేకపోతే నిదర్శనాలు న్నాయా ? నిజమని తెలిసీ — తనున్నాడని తెల్పిన వాళ్ళకి మా ఏసు ప్రభువు ఏమని చెపుతాడు ? 'నాకు నేనే సాక్షిని— నేను చెప్పనది సర్వమూ యదార్థము నేను వచ్చినది ఎక్కడ నుండియో — పోవునది ఎచ్చటికో తెలియదు—' అంటాడు అంతేకాదు — పాపము చేసిన మనుష్యులను — జాలితో వోదారుస్తూ — దీను లనూ — పతితులనూ ఏదారుస్తూ ఏమని అంటాడు ? 'మీరు నన్ను కోరారా ? — కోర లేదు కేవలమూ నా కోరిక మీదనే వచ్చితిని మీ బాగుకోరి మిమ్మలినొక సక్రమమగు స్థితిలో వుంచితిని నీ పేరును కోరుము మీరు కోరిన వంతయూ ఆ భగవంతుడీయగలడు '' పాల్ ధోరణి అప్రస్తుతంగా — అహంభావంతో — సాగుతుంటే — వంశీకృష్ణలోకూడా అసహనం బుసకొట్టింది
నారాయణ మొహం చిన్నబోయింది



పరమేశ్వర శర్మగారితో వచ్చిన పెద్ద మనుష్యులుకూడా తమ భావాల్ని మింగలేకా కక్క లేకా అవస్థలు పడుతున్నారు

ఎటువంటి అవస్థలూ లేకుండా చిరు నవ్వుతో వింటోంది ఒక్క కృష్ణారావే

అసలు విషయం విడిచి భర్త అనవసర విషయాలను మాట్లాట్టం మార్గరేట్‌కూ అంత రుచించలేదు

"కృష్ణా ఏమిటీ పనుందని కబురు చేశావూ ? — శర్మగారూ వాళ్ళు దానికోసమే వచ్చారు —"

ఇంక లాభంలేదని నారాయణే టాపిక్ మార్చాడు

పీటర్‌పాల్ నోటికి మూత పడింది

"అవును అవసరముండే కబురు చేశాను"

కృష్ణారావు నిక్కచ్చిగానూ దృఢంగానూ చెపుతుంటే — అందరూ కుతూహలంగా చూశారు

"వంశీ వివాహం చేసుకున్నాడు పెద్ద వాడయాడు. రేపో మాపో ప్రయోజకుడైన డాక్టర్ కాబోతున్నాడు అన్నివిధాలా ఈ రోజుతో నా బాధ్యతలకు తిలోదకాలివ్వాలను కుంటు న్నాను —"

వంశీకృష్ణ మోహం చిన్నబోయింది

"తప్పనిసరిగా వీలునామా వ్రాయాల్సి వచ్చింది —"

పాల్ — మార్గరేట్ ఊపిరి బిగఒట్టి చూస్తున్నారు

మేరీ ఉత్కంఠతో వంశీ దగ్గరగా కుర్చీ జరుపుక్కూర్చుంది

అవసరమైతే అతనితో కల్సి ప్రతిఘటిద్దా మని

"కొన్ని తరాలదాకా కూర్చుని తిన్నా తరగని ఆస్తి వుందని, నాకూ ఈ మధ్యే వాటి వివరాలు తెల్సాయి — ఇవాళే వీలునామాకూడా వ్రాయించాను —"

అందరి వంకా సాదాభిప్రాయంగా చూశాడు

"నా పేరనున్న యావదాస్థీ — అన్నయ్య పేరున ఉన్న ఆస్థీ, వంశీకే సంక్ర మిస్తుంది నా తదనంతరం కాకుండా—ఈ రోజు నుంచే ఆస్థి మొత్తాన్నీ — అనుభవించే హక్కు వంశీకి వున్నట్టు విల్లు వ్రాశాను"

పీటర్‌పాల్ దంపతుల మొహం వికసించింది

మేరీ రెప్పల చాటున ఆనందం మెరుస్తోంది

"ఎలా ఎందుకు వ్రాశారు నాన్నా —"

బాధగా అంటూ తల్లదించుకున్నాడు వంశీ

"అలాగే వ్రాయాలి వంశీ ఈ రోజు నుంచి నాకు పూర్తి స్వేచ్ఛ లభించింది-- మరో మాట అమ్మ — పేరుమీద ముప్పై ఎకరాల మాగాణి వుంది దేవాలయాల ధర్మకర్తృత్వం వుంది. అమ్మ విల్లులో తన తదనంతరం — ఆస్తిని— రెండు భాగాలుగా చేసి — ఒక భాగం అన్నయ్యకూ— మంొక భాగం నాకూ చెందాలని వ్రాసివుంది అన్నయ్య వదినా ఇద్దరూ లేరు అందువేత — ఆ ఆస్తిని మటుకు నా ఇష్ట ప్రకారం ఉపయోగింపదల్చుకున్నాను — వంశీ నీకేదైనా అభ్యంతరమా ?"

"అభ్యంతరం నాకెందుకుంటుంది నాన్నా"

అభిమానంతో, ఎప్పుడూ అనుభవంలో లేని ఆత్మయతతో వంశీ కళ్ళు చమర్చాయి

"అలా అంటావని తెలిసె నాటికే విల్లు వ్రాయించాను వంశీ — తల్లిలేని నిన్ను — ఒక విధంగా తండ్రి అనురాగానిక్కూడా నోచుకోని నిన్ను — తల్లీతండ్రీలా పెంచి పెద్ద చేసిన నారాయణ దంపతులకి— పాతిక ఎకరాలనూ — దేవాలయ దర్మకర్తృత్వానికి వారసులుగానూ విల్లు వ్రాశాను మిగిలిన ఐదెకరాలనూ— ఈ ఇంటిని నమ్ముకున్న లలితమ్మగారి పేర వ్రాశాను"

నారాయణ గుండెల్లో దుఃఖం ఒక్కసారి పొంగినట్టైంది

కన్నీళ్ళతో కృష్ణారావు చేతులు పట్టు కున్నాడు

"ఏమిటి కృష్ణా ఇదంతా - ఎవర్నడిగి చేశావు? నేను చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా వంశీ బాధ్యతను స్వీకరించానేగానీ— ఉత్త పుణ్యానికి చేశానా ? నీకు చెందవల్సిన ఆస్థి నాకెందుకు కృష్ణా"

"నా తృప్తి కోసం —"

మరో మాటకు ఆస్కారమివ్వలేదు

ఈ తంతు అంతగా నచ్చనట్టుంది అందుకే గొణుగుతున్నట్టన్నాడు పాల్

" ఇంతకీ అబ్బుడికి ఎన్నెకరాలో "

కృష్ణారావుకి విన్పించింది

"దాదాపు మూడు వందల ఎకరాల పైచిలుకు— ఇంకా "

"చాలు చాలు—"

పాల్ గొంతులో ఆనందం కొట్టుకు పోతోంది

**ఎప్పుడో సూర్యోదయం ....**

జారుకుంటున్నాడు సూర్యుడు
పడమటి కొండల్లోకి
తరిగిపోతున్న రూపాయి విలువలా
కాని
మళ్ళీ !
పొద్దున్నే లేస్తాడు బంగారు కిరణాలతో
మన రూపాయికా
అదృష్టం ఎప్పుడో
జనావళికా సూర్యోదయమెప్పుడో

— పట్నమట్ట మాణిక్యాలరావు

"అంతా ఇచ్చేస్తే— మరి మీకేమట్టిపెట్టు కున్నారు నాన్నా—"

తలయెత్తే ధైర్యం లేద్దు వంశీకి

"ఈ విషయంలో నా స్వార్థం నేను చేసు కున్నాను వంశీ అమూల్యమైన ఆస్తిని నాకోసం అట్టిపెట్టుకొంటమే కాదు — పది మందికీ వంచటానిక్కూడా మిగుల్చుకున్నాను"

ఆ కళ్ళల్లో తృప్తినీ— ఆనందాన్నీ చూసి అందరూ ఆశ్చర్యపోయారు

పాల్ బిక్కచచ్చిపోయాడు

లోపలికి వెడుతున్న కృష్ణారావుని అందరూ ఆశ్చర్యంతో చూస్తూ వుండిపోయారు ఈ మనిషిలో ఇంత ఆనందాన్నీ — ఇంత తృప్తినీ పరాయివారుగా ఎప్పుడూ చూసి వుండలేదు మరి

"మిస్టర్ కృష్ణా— మొదట్నుంచీ నాకను మానంగానే వుంది — మీ నాయన ఏదో నిధి నిక్షేపాలు దాచివుంటాడని— ఇంకేం—అది లోకుల పరం చేస్తాడు లోకులకేం కాకుల్లా ఎగరేనుకు పోతారు తేరగా వస్తుంటే—"

వంశీ చురుగ్గా చూశాడు

పాల్ మాట్లాడలేకపోయాడు

కృష్ణారావు చిన్న సూట్‌కేస్ తెస్తుంటే— అందరి కళ్ళూ అటే నిల్చిపోయాయి

"వంశీ— చిన్న బాధ్యత అప్పచెప్తున్నాను నాయనా—"

బాధ్యతల్నుంచి ఇప్పుడు తప్పుకోబోతునట్టు కన్పిస్తున్నాడాయన

" నా జీవితంలో నాకోసం అట్టిపెట్టు కున్నదీ— ఇతరులికు పంచాలనుకున్నదీ— 'గీతామృతాన్నీ, శ్రీకృష్ణతత్వాన్నీ —' అహో రాత్రులుగా కష్టపడి వ్రాశాను— అదే లక్ష్యంగా శ్రమించాను ఆఖరి వాల్యూమ్ కూడా పుస్తక రూపంలో రాబోతోంది ఆ గ్రంధాన్ని కూడా ఇప్పుడు నేను చేస్తున్నట్టే— కోరుకున్నవాళ్ళకీ- భగవద్భక్తులకీ ఇవ్వటం మర్చిపోనద్దు మూల్యానికి మటుకు ఇవ్వద్దు మరో ఎడిషన్ అవసరమైతే భక్తులు కోరితే పునర్ముద్రిం చటం నీ ఔదార్యంమీద ఆధారపడి ఉంటుంది--- కొనుక్కుని చదివే స్తోమతు లేనివారికి—ఇప్పుడు నేను అందిస్తున్న విధంగానే— పోస్టులో పంపే ఏర్పాటు చెయ్యాలి— వివరాలన్నీ సూట్‌కేస్‌లో వున్నాయి—

వంశీ నా ఆస్థి ఇదే— తప్పనిసరి పరిస్థితుల్లో ఈ బాధ్యత నీ కందిస్తున్నాను—"

సూర్యుడి ముందు దివిటీలా వెలవెల పోయాడు పాల్

కృష్ణారావు వ్యక్తిత్వం ముందు తలలు వంచుకున్నారందరూ,

* * *

అసలు గమ్యం తెల్సినా—

ఆ గమ్యాన్ని చేరేవరకూ— ఆ గమ్యంలోనే జీవన పోరాటంలోనే

జీవితపు విలువలను అర్థం చేసుకోలేని

అజ్ఞానంలోనే— కాలాన్నీ— దాని ప్రాముఖ్యతనూ గుర్తించని అంధకారంలోనే—

కావాలని కల్పించుకున్న బంధాల తాలూకు బలవత్తరపు బంధిఖానాలోనే— నిస్సారమైన స్వార్థపూరిత వాతావరణంలోనే—

ఊపిరి వదిలే సామాన్య మానవ పరిధిలో—

తనని తనుగా గుర్తించి— 'నా' అన్న శబ్దానికీ— భావానికీ— అసలైన అర్థాన్ని తెల్సుకునీ—

నిజమైన ఆత్మ బంధువును గుర్తించగలిగి

అతనిలో ఐక్యమవటానికే— అనుక్షణం పరితపించి— ఇహలోక బంధాలనూ, భోగ భాగ్యాలనూ— తృణప్రాయంగా త్యజించగలవాళ్ళెంతమంది వుంటారు ?—

ఎటువంటి వారైనా కర్మకు బద్ధులే—

ఎంతటివారైనా విధిముందు తలవంచ వల్సిందే—

విధి ననుసరించి అది నడిచినంత దూరం నడవ వల్సిందే

మనసు ప్రేరేపించింది — విధి తీసుకు వచ్చింది

విధి ప్రోత్సహించింది — మనసు దారి చూపించింది

పూరీలో—

జగన్నాధుని సన్నిధిలో సర్వం మరచి — చేతులు జోడించి నిశ్చలంగా నిలబడి వున్నాడు కృష్ణారావు

ఆఫాలభాగం విశాలమై వింత తేజస్సుతో మెరుస్తోంది

ఆ కన్నులు అరమాడ్పులై ఆనంద భాష్పాలను వర్షిస్తున్నాయి

ఆ ఆకృతిలోని పవిత్రత — ఐస్కాంతంలా జగన్నాధునీ అంటుకునే వుంది

'జగన్నాధా —పరమేశ్వరా—పరాత్పరా.'

ఆ పెదాలు తేనెలు కురిపిస్తూనే వున్నాయి

తేరిపార చూడలేకపోతున్న ఆ భగవంతుని మూర్తిలో కన్పిస్తున్నదెవరు ?

రామకృష్ణయ్య !

సుభద్రలో నిల్చి నవ్వుతూ పలకరిస్తున్న దెవరు ?

చిట్టితల్లి సత్యా ?

శూన్యానికి రూపురేఖలు కనపడుతున్నాయా ?

రూపురేఖల్లో మిగిలిన శూన్యమే తనకు కన్పిస్తోందా ?

తనని నడిపిస్తున్నది శూన్యమా ?

తను వెడుతోంది శూన్యంలోకేనా ?

ఆత్మను నింపినది శూన్యమే

ఆ శూన్యంలో నిండినది పరమేశ్వరుడే కదూ

అక్కడికి వెళ్ళాలన్న కాంక్ష అధికమౌతోంది

ఆయన్ని కల్సుకోవాలన్న తపన ఎక్కువౌతోంది

తన మనసంతా ఒకేచోట వుంది

తన ధ్యేయం—ధ్యానం ఒకేచోట వున్నాయి

పిచ్చివాడిలా—విరాగిలా—బిచ్చగాడిలా—

జగన్నాధపురిలో తిరుగుతున్నాడు కృష్ణారావు

కళ్ళముందు కృష్ణ చైతన్యుడు చిందులు వేస్తూ నవ్వుతున్నాడు

> ### అంకితం
>
> ఆ జగన్నాటక సూత్రధారిని తనలో నెలకొల్పుకున్న — 'కర్మయోగి' కథా నాయకుడు — మా తాతగారైన శ్రీ బెండపూడి వెంకట 'కృష్ణారావు' గారికి భక్త్యంజలులతో
>
> — మీ కృష్ణ.

'గడ్డిపోచకన్నా హీనుడినన్న భావాన్ని మనసులో పెంచుకుంటేనేగానీ, తనని నరక వచ్చిన వాడికి సహితమూ నీడనివ్వగల వృక్షంలా, శాంతిని పెంచుతుంటేనేగానీ భగవంతుని సన్నిధి శులభసాధ్యం కాదనే—అతని నాదం చెవులకి సోకుతున్నట్టుంది

లింగ భేధాలకూ— దేహవాసనలకూ అతీతమైన అమర ప్రేమ తత్వాన్నీ రాధాకృష్ణుల పరంగా చెప్పి—ఫలాపేక్ష ఎరుగని రాధిక ప్రేమలోనే చిన్మయానందమైన భక్తిని చూపించ గలిగిన చైతన్యుడు దారి చూపుతున్నట్టుంటే —

మనసు ఈశ్వరాధీనమై —

శరీరం గాలిబుడగలా ఎక్కడికో తేలిపోతున్నట్టుంది

ఆ భావనను ఎంతోసేపటికి అధిగమించ గలిగిన కృష్ణారావు నెమ్మదిగా కళ్ళు తెరిచాడు

సూర్యాస్తమయం అవుతోంది —

సముద్రపు వొడ్డున నిలబడ్డ కృష్ణారావుకు తన ఉనికి తనకే అగమ్యంగావుంది

గీతాపానంతో మత్తెక్కినట్టున్న అతని పెదాలు అలవాటుగా చెరించటం మొదలు పెట్టాయి

> ''సర్వ ధర్మాన్పరిత్యజ్య మామేకం
> శరణం వ్రజ —
> అహంత్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి
> మాశుచః''

లోకనియంత అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు — ఆ శ్రీకృష్ణపరమాత్మ దివ్య మంగళరూపం కంటికి నిండుగా — మనసుకు నిండుగా — సర్వాంతర్యామిగా గోచరిస్తుంటే —


భక్తి పారవశ్యంలో —


అణచుకోలేని తనయత్వంతో —

కృష్ణారావు కళ్ళు మూతలు పడ్డాయి —


మళ్ళీ సూర్యోదయాన్ని చూడలేదు

[ అయిపోయింది ]



# తేజ



## శ్రీమతి శేషు అప్పారావు

షెరటన్ హోటల్ రూమ్ విండోలోంచి అత్యంత సుందరంగా కనపడుతోంది నయాగరా జలపాతం రాత్రి కావడంతో రంగు రంగుల లైట్లు ఆ జలపాతం వైపు ఫోకస్ చేస్తున్నారు ఈ రీలేక్ వచ్చి నయాగరా నదిలో పడడంతో ప్రకృతి అత్యంత సుందరమైన నయాగరా జలపాతాన్ని సృష్టించింది ప్రపంచంలో కెల్లా పెద్ద జలపాతంలా రూపొందింది అక్కడ కూడా జనం రెయిన్ కోట్లలో దగ్గరగా నిలబడి ఆ ఫాల్స్ అందాన్ని చూస్తున్నారు ఒంటిమీద ఆ జలపాతం నుండి పడే తుంపరులు పన్నీటి జల్లుల్లా ఫీలవుతూ దగ్గర నుండి ఆ ఫాల్స్‌ని చూడడం నాకు బలే సరదా ఎన్ని వందలసార్లు చూసినా నాకు ఆ జలపాతం నిత్యనూతనంగా కనపడుతుంది ఈ నయాగరా ఫాల్స్‌ని సొంతం చేసుకోగలిగిన అదృష్టం కెనిడియన్స్‌కీ, అమెరికన్స్‌కీ దక్కింది కెనిడియన్ సైడ్ హార్స్ షూ ఫాల్స్ అమెరికన్ సైడ్ కంటె పెద్దది చాలా అందంగా వుంటాయి సాధారణంగా టూరిస్ట్‌లు రెండు వైపులా చూసి మరీ వెడుతూంటారు అమెరికా, కెనడా దేశాలు బోర్డర్లు దాటటానికి కూడా ఫార్మాలిటీస్ తక్కువ ఈ రెండు దేశాల మధ్య వున్న స్నేహ సంబంధమే దీనికి కారణం

''డాడీ! బ్లాంకెట్ కప్పు'' అన్న ఉమ మాటలతో నేను విండో నుండి దృష్టి మళ్ళించి కుర్చీలోంచి లేచాను పగలంతా 'మేపుల్ లీఫ్ విలేజ్'కి అన్ని రకాల రైడ్సులోను వెళ్ళి బాగా అలిసిపోయింది మూడేళ్ళ ఉమ మంచం మీద అటూ ఇటూ ఉమని, ఆరునెల్ల బాబుని పడుకోబెట్టుకుని మధ్యలో తనుపడుకుని హాయిగా నిద్రపోతోంది సుధ రోజంతా ఎండలో తిరగడం మూలంగా బాగా అలిసిపోయింది సుధ వాళ్ళ ముగ్గురినీ అలా చూస్తుంటే నాలో ప్రేమ పెల్లుబికింది వాళ్ళ ముగ్గురికీ దుప్పటి కప్పి నైట్ లైట్ ఆఫ్ చెయ్యబోయిన నాకు పొద్దున్న బేబీసిట్టర్ ఇచ్చిన మెస్సేజ్ కనిపించింది మరొక్కసారి చదివాను ''ప్లీజ్ కమ్‌టు షెరటన్ ఫ్రైడే, ఐ వాంట్‌టు ఇంట్రొడ్యూస్ విక్రమ్ టు యూ ఐ కేమ్‌బాక్ ఫ్రమ్ ఇండియా ఎస్టర్‌డే వుయ్ బోత్ విల్ సీ యూ ఆల్ ఫ్రైడే మిడ్‌నైట్ ''—తేజ

తేజ మాకు ప్రాణ స్నేహితురాలు అమెరికాలో 'బఫెలో' అనే వూళ్ళో సర్జన్‌గా ఒక హాస్పిటల్‌లో పనిచేస్తోంది మేమందరమూ అప్పుడప్పుడూ నయాగరా ఫాల్స్ షెరటన్‌కి కలుసుకోటం అలవాటే ఈసారి మా గెట్‌టుగెదర్‌కి మటుకు ఒక విశేషం వుంది ''ఈ విక్రమ్ కాలేజీకి నాకు తెలిసిన వ్యక్తి ఎవరైనానా?'' ఆలోచిస్తూ వచ్చి మళ్ళీ విండో దగ్గర కుర్చీలో కూలబడ్డాను వాచ్ వైపు చూస్తే పదింపావు అయింది అంటే, తేజా, విక్రమ్ త్వరలో ఇక్కడికి వస్తారన్నమాట ఈ సస్పెన్స్ భరించరానిదిగా వుంది తేజ పెళ్ళి చేసికొన్న ఈ విక్రమ్ ఎవరో చాలా అసాధారణ వ్యక్తి అయివుండాలి ఇండియా విజిట్‌కి వెడుతున్నానని మాత్రమే చెప్పివెళ్ళింది తేజ ''పెళ్ళి చేసికొందుకు వెడుతున్నావేమిటే తేజా!'' అని సుధ వేళాకోళం చేస్తే ''ఆ ఉద్దేశం లేదని'' ఖచ్చితంగా చెప్పింది మా ఇద్దరి దగ్గరా ఏ విషయం దాచే అలవాటు లేదు తేజకి తేజ ఈ విక్రమ్ అనే వ్యక్తిని చూడగానే మనస్సు మార్చుకుందేమో! ఎంతైనా స్త్రీ! భర్త, పిల్లలు, సంసారం కావాలని అనుకోడం సహజం కానీ, తేజ అందరిలాంటి మామూలు వ్యక్తికాదు


తేజ! ఆ పేరులోనే ఏదో ప్రత్యేకత, నిండుతనం, ఆకర్షణ వున్నాయి సుమారు ఐదు అడుగుల ఒక అంగుళం హైట్ వుంటుంది చామన ఛాయ, పట్టుదలనీ ఆత్మ విశ్వాసాన్ని సూచించే లాంగ్, షార్ప్‌నోస్, ప్రతిదాన్ని నిశిత దృష్టితో చూసే అందమైన కళ్ళు, ఎప్పుడు చెక్కు చెదరని నిర్మలమైన చిరునవ్వు—ఆమెలోని ప్రత్యేకత ఆమె మంచి మనసుకి తగినట్లుగానే ఎప్పుడూ తెల్లని ప్రింటెడ్ చీరెలే కడుతుంది నేనూ, సుధా, తేజా ఒకటో క్లాస్ నుండీ యమ్ బి బి యస్ అయ్యేవరకూ క్లాస్ మేట్స్ మేము చాలా క్లోజ్ ఫ్రెండ్స్ మా ముగ్గురి కుటుంబాల్లో వాళ్ళుకూడా స్నేహితులు కావడంచేత మా స్నేహానికి ఎవరూ ఎప్పుడూ అడ్డుచెప్పలేదు చదువు అయిపోగానే నేనూ, సుధా పెళ్ళి చేసుకున్నాం తరువాత కెనడా వచ్చేశాము మనుషులం దూరం అయినా మా మధ్య స్నేహం మాత్రం చెక్కుచెదరలేదు నేను ఇక్కడే ఒక పిల్లల హాస్పిటల్‌లో పిడియాట్రిషియన్‌గా వుంటున్నాను సుధ ఈ పరీక్షలు

హెక్టిక్ వర్క్ షెడ్యూల్, నా నుండి ఎక్కువ కోఆపరేషన్‌లేని కారణాలచేత ఇంట్లోనేవుంటూ పిల్లల్నీ, సంసారాన్ని చూసుకుంటోంది "ఇంత చదువూ చదివి అంతా వేస్ట్‌చేస్తున్నావు సుధా!" అంటే, "పిల్లలు ఫుల్‌టైమ్ స్కూల్‌కి వెళ్లడం మొదలుపెట్టాక నా కెరియర్ సంగతి చూసుకుంటాను అయినా ఇప్పుడు నాకు ఏమి లోటు వచ్చింది ? హాయిగా పిల్లల్ని చూసుకుంటూ సుఖంగా వున్నాను నేను ఎక్కువ కష్టపడలేను బాబూ!" అంటుంది పరిస్థితులకి తగినట్టుగా సర్దుకుపోయి జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని చూస్తుంది సుధ కష్టతరమైన గోల్స్ పెట్టుకొని, వాటిని సాధించడానికి ప్రయాసపడదు తనకి లేనివాటిని గురించి బాధపడుతూ డిప్రెస్ అవ్వదు ఒక్కొక్కసారి నాకు వాళ్ళ నాన్నగారు అనవసరంగా డబ్బు ఖర్చుచేసి తనకి మెడిసిన్ చెప్పించారనిపిస్తుంది సుధ ప్లేస్‌కి బాగా ఇంట్రెస్ట్ వున్న మరో వ్యక్తి మెడిసిన్ చదివి వుంటే ఆ చదువుకీ విలువవుండేది పిల్లల్ని పెంచడం, సంసారం ముందు, ఈ ప్రపంచంలో మిగిలిన విషయాలన్నీ సుధ దృష్టిలో చాలా అల్పమైనవి నా మటుకు నాకు సుధ ఇంట్లో వుండి అన్ని విషయాలూ చక్కబెట్టుకోవడం చాలా సుఖంగా వుంది అందుకే నేను మరీ ఎక్కువగా తనని కెరియర్ విషయమై ఎంకరేజ్ చెయ్యటంలేదు లాంగ్ అవర్స్, విపరీతమైన పనీ, ఒక్కొక్కసారి గొడ్డు చాకిరీలా వుంటుంది డాక్టర్స్ పని ఇక్కడ

నేను స్త్రీగా పుట్టివుంటే ఏం చేసేవాడినో! మొగవాణ్ణి కాబట్టి కెరియర్, మంచి జీతం తెచ్చే ఉద్యోగం చాలా అవసరమని చిన్నప్పుడే గ్రహించాను పట్టుదలతో మెడిసిన్, తరువాత పిడియాట్రిక్స్ స్పెషలైజ్ చేశాను మంచి ఉద్యోగంలో వున్నాను నన్ను ప్రాణంగా చూసుకునే భార్యా, ఇద్దరు పిల్లలూ వున్నారు చిన్నప్పటినుండీ నేను కన్న కలలన్నీ ఫలించాయి అయినా నాలో ఏదో అసంతృప్తి ఈ ఉద్యోగం, ప్రెషర్‌నుండి ఎక్కడికైనా పారిపోవాలి అనిపిస్తుంది ఎక్కువగా పని వుండడం మూలంగా సుధతోనూ, పిల్లలతోనూ ఎక్కువ టైమ్ స్పెండ్ చెయ్యలేకపోతున్నాను ఇంట్లో వున్నంతసేపూ హాయిగా పడుకోవాలనిపిస్తుంది ఈ సంపాదనకీ, చదువుకీ అర్థం ఏమిటి అనిపిస్తుంది సుధని చూస్తేకూడా నాకు ఒక్కొక్కసారి జెలసీగా వుంటుంది సుధ ఇంట్లోనే వుండాలని డిసైడ్ చేసుకుంది హాయిగా వుంటోంది కానీ, సుధకున్న ఛాయిస్ నాకు లేదు – నేను మొగవాణ్ణి కనుక నేను ఆ మాటే సుధతో అంటే, "పోనీ నువ్వు హౌస్–హజ్‌బెండ్‌గా వుండు నేను నా కెరియర్ సంగతి చూసుకుని నిన్నూ, పిల్లలనీ పోషిస్తాను" అని నవ్వుకుంది సుధ ఆ నవ్వు చూస్తే నాకు ఒళ్ళు మంట నా 'మేల్ ఈగో'కి నచ్చని విషయం అది

తేజలా పెళ్ళి చేసుకోకుండా వుంటేనో ? అప్పుడు ఈ సంపాదన అవసరం, భార్యా పిల్లలతో టైమ్ గడపడంలేదన్న బాధ వుండవు కానీ కెరియర్, సంసారం రెండూ కావాలి నాకు అన్నీ కావాలని అనుకున్నప్పుడు ఒకరకంగా కాంప్రొమైజ్ అవ్వక తప్పదు తేజ కూడా ఇప్పుడు సేమ్‌బోట్‌లోకి ప్రవేశిస్తోందంటే ఒకరకమైన ఆనందం కలుగుతోంది ఇప్పటి వరకూ తేజ అంటే గౌరవం, ఇష్టంతోపాటు కొద్దిగా జెలసీ కూడా వుండేది నాకు తేజ దగ్గర నేను కొద్దిగా ఇన్‌ఫీరియర్‌గా ఫీలవుతాను తేజ జీవితంలో డెఫినిట్ గోల్స్ పెట్టుకుంటుంది అవి ఎఛీవ్ చేసేదాకా నిద్దరపోదు జీవితంలో సక్సెస్ అవ్వడానికి కావలసిన తెలివి, పట్టుదల, ఆత్మబలం, కార్యదీక్ష తేజకి వున్నాయి అవసరమైతే స్నేహితులకి ప్రాణాన్ని అయినా త్యంజించేంత స్నేహశీలత వుంది తేజలో తను పుట్టి పెరిగిన పరిస్థితుల్లో తేజ కాబట్టి ఇంత సక్సెస్ కాగలిగింది మెరిట్ స్కాలర్‌షిప్‌లోనూ యం బి బి యస్ పాసైన తేజ హైయర్ స్టడీస్‌కి వెళ్లకుండా ఉద్యోగంచేసి చిరునవ్వుతో చెల్లెళ్లని, తమ్ముళ్లని సెటిల్ చేసింది తమ్ముళ్లకి ఉద్యోగం రాగానే తల్లి దండ్రుల్ని వాళ్ల దగ్గరకు పంపించింది "ఇప్పటికి నాకు హైయర్ స్టడీస్‌కి తీరిక దొరికింది ఇప్పుడు నాకు పెళ్లికీ, పిల్లలకీ టైమ్ లేదని" ఖచ్చితంగా ఇంట్లో వాళ్లకి చెప్పింది ఈనాడు తేజ యు యస్ లో మంచి పేరు గల సర్జన్‌లలో ఒకత్తె ఆమె సర్జరీ ఎంత నేర్పుగా, చక్కగా సునాయాసంగా చేస్తుందో నాకు కాలేజీలో చదివే రోజుల నుండి తెలుసు సర్జరీ కోసమే ఆమె చేతులు సృష్టించబడ్డాయా– అనిపిస్తుంది తేజ మా సర్జరీ ప్రొఫెసర్‌కి ఫేవరేట్ స్టూడెంట్ ఆమె ఆయనకే కాదు, అందరికీ ఫేవరేటే ను విద్యార్థులకి తేజ అంటే గౌరవం, అభిమానం, భయం గూడా వున్నాయి తేజకి 'వాకింగ్ లైబ్రరీ' అని ఒక బిరుదు కూడా వుండేది సాధారణంగా చదువుల్లో ఫస్ట్‌గా వుండేవాళ్లు మిగిలిన విషయాల్లో కాస్త డల్‌గా వుంటారు తేజ విషయంలో మటుకు ఇది నిజం కాదు అటు కర్నాటక సంగీతం, ఇటు సినిమా పాటలూ కూడా చాలా చక్కగా పాడేది డిబేట్లలో తేజ మాట్లాడితే– తను నెగ్గాల్సిందే– టెన్నిస్ తేజ హాబీలలో ఒకటి వంట కూడా చాలా బాగా చేసేది నన్నూ, సుధని అప్పుడప్పుడు తన రూమ్‌కి లంచ్‌కి పిలిచేది చిత్రలేఖనంలో కూడా మంచి ప్రావీణ్యం వుంది తేజకి అప్పుడప్పుడూ పత్రికలకి కథలూ, వ్యాసాలు కూడా వ్రాసేది మా కాలేజీలో వాలంటీర్ ఆర్గనైజేషన్ మొదలు పెట్టింది తేజే మా హాస్పిటల్‌కి పేషంట్స్‌కి ఏ అవసరం కలిగినా ఈ వాలంటీర్లు సహాయపడేవాళ్ళు ఇన్ని పనుల్లో ఇన్‌వాల్వ్ అవ్వడానికి తేజకి ఎలా టైమ్ వుండేదో నాకు అర్థం కాదు బహుశా మా అందరిలాగా పుస్తకాలతో ఎక్కువ కుస్తీ పట్టక్కర్లేదు-- తేజలాంటి ఏకసంతాగ్రాహి ఎరేంజ్‌డ్ వివాహాలమీద తేజకి అంత మక్కువ లేదు వరకట్నాలు తీసుకొని జరిగే పెళ్ళిళ్ళకు తేజ ఎప్పుడూ అటెండ్ అయ్యేది కాదు నేను కట్నం తీసికొన్నానన్న కోపంతో ప్రాణస్నేహితులమైన మా పెళ్ళికి కూడా తేజ రాలేదు తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని కష్టాలైనా భరించగలదు తేజ తేజలాంటి వ్యక్తి నా స్నేహితురాలైనందుకు నేను చాలా గర్విస్తాను, గౌరవిస్తాను కూడా తేజలాంటి వ్యక్తిని భార్యగా మటుకు భరించి, గౌరవించగలనని నేను అనుకోను

తేజ వరించి చేసుకున్న ఆ విక్రమ్‌ని చూడాలని పరితపించిపోతోంది నా మనస్సు విక్రమ్ చాలా గొప్ప వ్యక్తిత్వం కలవాడై వుండాలి బహుశా తేజలాగే జీనియస్ అయి



వుంటాడు కెరియర్‌కి అతిగా విలువ యిచ్చే మా నలభైఏళ్ళ బ్రహ్మచారిణికి ఈనాటికి విక్రమ్ అనబడే భర్త దొరికాడంటే నాకు చాలా ఆనందంగా వుంది పెళ్ళి శుభలేక అయినా ఎంపకుండా, మాట మాత్రంగానైనా చెప్ప కుండా ఇలా హఠాత్తుగా "విక్రమ్‌ని పరిచయం చేస్తాను" అని తేజ మమ్మల్ని సర్‌ప్రయిజ్ చేసిన వైనం మా ఇద్దరికీ కోపం తెప్పించింది నా మటుకు నేను తేజలాంటి సక్సెస్‌ఫుల్‌లేడీకి, నలభైలో పడ్డాక, పైగా అమెరికాలో ఉద్యోగం చేస్తున్న అమ్మాయికి ఇంత ఈజీగా పెళ్ళి అవుతుందని ఎప్పుడూ అనుకోలేదు

"నిరంజన్! పన్నెండు గావస్తోంది తేజవచ్చే వేళవుతోంది నువ్వు కూడా కాస్త ఫ్రెషప్ అవ్వు మొదటిసారిగా విక్రమ్‌ని కలుసుకో బోతున్నాం నిద్రమొహాలతో వెల్‌కమ్ చెబితే బాగుండదు అలా కిటికీలోంచి చూస్తూ కాల క్షేపంచెయ్యక లే" వాష్‌రూమ్ లోంచి ఒకవైపు టాప్ చప్పుడూ, మరోక వైపు సుధ వాక్ప్రవాహం

నా ఆలోచనలకి స్వస్తి చెప్పి నేను కూడా వాష్‌రూంలోకి నడిచాను

"ఒక్క కునుకు తీస్తే హాయిగా వుంది బాబూ!" ఒళ్ళు విరుచుకుంది సుధ

"నువ్వు హాయిగా ఎలా నిద్రపోగలిగావ్? విక్రమ్ గురించీ తేజ గురించీ అసలు ఆలోచించటం లేదా?"

"నీలాగే నేను కూడా షాపింగ్ నుండి ఇంటికి వచ్చి మెస్సేజ్ చూసి ఆశ్చర్యపోయాను ఆలోచిస్తే అంతగా ఆశ్చర్యపడవలసినది ఏమీ లేదనిపిస్తోంది ఇన్నాళ్ళకి తేజ తను అనుకున్న వన్నీ సాధించింది చక్కగా మంచి హోదాలో వుంది పిల్లలూ, మొగుడూ కావాలనుకుంది ఆ మిష్టర్ రైట్ ఎవరో కనిపించగానే పెళ్ళి చేసుకుంది వాళ్ళిద్దరూ రాగానే మనకి అన్ని విషయాలూ తెలుస్తాయి"

సుధ అనవసరంగా ఏ విషయం గురించీ అతిగా ఆలోచించి బుర్ర వేడెక్కించుకోదు ప్రతీ సమస్యకీ ఏదో ఒక ఈజీ సొల్యూషన్ చూస్తుంది

"సుధా! తేజ నిస్పృహతో ఏ రెండో పెళ్ళివాడినైనా పెళ్ళి చేసుకుందేమో! ఏమిటో తేజని ఒకరికి వైఫ్‌గా నేను ఊహించలేక పోతున్నాను"

"నిరంజన్! నువ్వు మగాడివి కనుక తేజ లాంటి సక్సెస్‌ఫుల్ ఆడవాళ్ళలో దాగివుండే స్త్రీత్వం చూసి వుండవు మనకి పిల్లలు పుట్టిన దగ్గర నుండీ తేజలో మరో సైడ్ నాకు కనుపడు తోంది మన పిల్లల్ని దగ్గరకు తీసుకున్నప్పుడు తేజ కళ్ళల్లో మెరుపు, వాళ్ళని గుండెలకు దగ్గరగా తేజ హత్తుకునే తీరు చూస్తుంటే లప్పుడప్పుడు నాకు తేజ పైన జాలి కూడా

# తేజ,

వేసేది అనవసరంగా గోల్స్ అంటూ పెట్టుకుని, జీవితంలో వయస్సులో వున్నప్పుడు పెళ్ళి చేసుకోకుండా, పిల్లల్ని కనకుండా అత్యంత ఆనందాన్నిచ్చే అనుభవాలకు దూరమైంది తేజ ఈనాటికి తనకు కావలసిన దెమిటో గ్రహించి పెళ్ళి చేసుకుంది దేవుని దయవల్ల తల్లికూడా అయితే తేజ జీవితానికి పరిపూర్ణత లభిస్తుంది."

స్త్రీలందరికీ పెళ్ళి, పిల్లలతోకాని సరి పూర్ణత లభించదని సుధ ఉద్దేశం కాబోలు తేజ, సుధ ప్రాణ స్నేహితులైనా విభిన్న వ్యక్తిత్వాలు అప్పుడప్పుడూ చాలా ఎమోషనల్‌గా వాళ్ళిద్దరూ ఆర్గ్యూచేసుకోడం వాళ్ళకి అలవాటే

తలుపుమీద టిక్, టిక్‌మన్న చప్పుడుతో ఒక్క ఉదుటున్న వెళ్ళి తలుపు తెరిచాను నా వెనుకే సుధ కూడా వచ్చింది ఒక స్ట్రోలర్‌ని త్రోసుమంటూ రూమ్‌లోకి వచ్చింది తేజ ఎప్పటిలాగే చిరునవ్వుతో మొహం కళకళ లాడుతోంది ఒక్కసారి తేజ మీదనుండి నా దృష్టి స్ట్రోలర్‌లో వున్న బేబి మీదకు మళ్ళింది ప్రశాంతంగా నిద్రపోతున్నాడు మూడు నెలల వయసులో వున్న బాబు చక్కటి లేస్ వైట్ షాల్ బేబీమీద కప్పబడి వుంది

"మై గాడ్! పిల్లలున్న వాడిని చేసికొంది తేజ షి డిజర్వ్స్ మోర్‌దేన్ దట్" నాలో నేను అనుకుని తేజ భర్త తేజ వెనకాలే వస్తున్నాడేమో లని కుతూహలంతో చూస్తున్నాను

"ఏమిట్రా! నన్ను లోపలికి రానివ్వరా?" నవ్వుతూ అంది తేజ

"సారీ! లోపలికి రా తేజా!" మేమిద్దరం ప్రక్కగా తొలగి తేజ పూర్తిగా లోపలికి రావడానికి చోటిచ్చాము

"ఈ వయస్సుకి పసిపిల్లలకి అస్తమానూ ఫీడింగ్ లే అనుకోండి బాటిల్ వేడి చేసి రెడీగా వుంచాలి లేకపోతే వీడు లేవగానే షెరటన్‌ని అదర గొట్టేస్తాడు" పిల్లవాడి వైపు తన్మయత్వంతో చూస్తూ అసలైన సిసలైన తల్లిలా అంది తేజ

"నేను ఆ పని చేస్తాలే! నువ్వు కాస్త రిలేక్సు అయి నిరంజన్‌తో మాట్లాడుతూండు" సుధ బాటిల్ తీసుకుంది

తేజ అక్కడే బెడ్ మీద వున్న దిండుకు తలని ఆన్చి కాళ్ళు జాపి మంచం మీద కూర్చుంది

"మీరిద్దరూ సర్‌ప్రయిజ్ ఒయ్యారా? సారీ నిరంజన్! నేను ఏమి చేయదల్చుకున్నానో ఇండియా వెళ్లేవరకూ నాకే తెలియదు" తేజ కూడా కొన్ని విషయాలలో అటూ-ఇటూగా ఆలోచిస్తుందన్న విషయం మొదటిసారిగా చూసి ఆశ్చర్యపడ్డాను

"ఇంతకీ మీ ఆయన ఏరీ? పెళ్లికొడుకు గారి మేకప్ పూర్తి అవ్వలేదా?"

ఈ సస్పెన్స్ భరించలేకుండా వున్నాను నేను

"వాట్?" అంటూ తేజ పడీ పడీ నవ్వుతోంది

నాకు ఒళ్లు మండింది

"తేజా! సుధకీ, నాకు ఈ సస్పెన్స్ చాలు, మీ ఆయన్ని చూపించు త్వరగా!" అరిచినట్లుగా అన్నాను

"పెళ్లి కాకుండా మొగుడని ఎవరిని చూపించను నిరంజన్" ఆశ్చర్యపోతోంది తేజ

"తేజా!" అప్పుడే బాటిల్ వేడి చేసి తీసుకొచ్చిన సుధ షాక్ తగిలినట్లు చూసింది "తేజా! ఈ దేశాల్లో ఎన్ని ఏళ్లుగా వుంటున్నా ఈవినింగ్ టు గెదర్ టైప్ మనకి సరిపడదు మా మాట విని అఫీషియల్‌గా అతన్ని పెళ్లి చేసుకో ఇది నీకూ విక్రమ్‌కీ, ఈపిల్లవాడికీకూడా మంచిది" నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తోంది సుధ

"సుధా? నేను మిమ్మల్ని నా మెసేజ్ ద్వారా కన్‌ఫ్యూజ్ చేసి వుంటే సారీ! ఈ పసివాడు విక్రమ్ వీడినే నేను మీకు పరిచయం చేస్తానన్నది నేను ఈ బాబుని ఎడాప్ట్ చేసుకుని తీసుకువచ్చాను ఈ విషయాలన్నీ ప్రాణ స్నేహితులైన మీకు చెప్పాలనే మిమ్మల్ని ఇక్కడకు రమ్మన్నాను" పిల్లాడిని భుజంమీద పడుకోబెట్టుకుని బర్ప్ చెయ్యడానికి ప్రయత్నిస్తోంది తేజ ఎంతటి కష్టతరమైన ఆపరేషన్ అయినా ఎంతో నైపుణ్యంతో చేసే ఆ చేతులు, ఎన్నో ఎవార్డ్స్, మెడల్సు అందుకోడానికి అలవాటైన ఆ చేతులు - అతి చక్కగా బాబుని జోకొడు తున్నాయి

తేజని అలా చూడడం నాకు చాలా విచిత్రంగా వుంది తేజవైపే నిశ్చేష్టుణ్ణై అయి చూస్తున్న నేను సుధ మాటలతో బాహ్య ప్రపంచంలోకి వచ్చాను

## దర్శనం

ఇతరులకి
'పరం' బోధిస్తూ తాము
'ఇహం' చూసుకుంటూ
'అహం' పెంచుకుంటూ
దేశంలో సహానికి సహం
దోచుకునే
ఈనాడు
నెత్తుటిలో
'తాన' మాడిన కత్తులే
'రాగ' ద్వేషాలతో
పల్లవిస్తూ
మరాలలో మురాలతో
దర్శనమిస్తాయ్!!!

— రామమూరి

''ఈ పిల్లాడు ఎవరి పిల్లాడు ? నీకెలా దొరికాడు ?''

ఏం సమాధానం చెబుతుందోనని మేమిద్దరం కుతూహలంగా తేజవైపు చూస్తున్నాము

''నేను ఈ పిల్లాడిని ఒక అనాధ ఆశ్రయం నుండి తెచ్చుకున్నాను. కులమేదో, మతమేదో తెలీదు. తల్లి ప్రేమకోసం అలమటించే కొన్ని వేలమంది అనాధలలో వీడు ఒకడు. మాతృత్వం కోసం పరితపించే స్త్రీలలో నేను ఒకదానిని. మా ఇద్దరికీ ఒకరి అవసరం ఒకరికి వుంది'' ఒక బేబీ బెడ్‌షీట్‌ను పొందికగా మంచంమీద పరిచి విక్రమ్‌ను జాగ్రత్తగా దానిమీద పడుకోబెట్టింది తేజ.

''భార్యా, భర్తా పిల్లలు పుట్టకపోతే పిల్లల్ని పెంచుకోడం సహజం ఇలా పెళ్ళికాని ఒకస్త్రీ పిల్లాడిని పెంచుకోడం మన సంఘం హర్షిస్తుందా ? నువ్వు అనవసరమైన సమస్యల్ని తెచ్చి పెట్టుకుంటున్నావ్ !''

''నిరంజన్ ! పెళ్ళిచేసుకుని, పిల్లల్ని కనవలసిన వయస్సులో నాకు వాటిమీదకు మనసు పోలేదు ఆ వయస్సులో కుటుంబ బాధ్యతలు తీర్చుకోడం, కెరియర్ అన్నింటికంటె ముఖ్యంగా వుండేవి. వీటిల్లోనే నాకు అపరిమితమైన తృప్తీ ఆనందం లభించేవి. తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ బాగా సెటిల్ అయిన రోజున ఎంతో సంతోషించాను. గర్వపడ్డాను. తరువాత హయ్యర్ స్టడీస్‌కి ఇక్కడకు రావడం, ఇక్కడ సెటిల్ అవ్వడం జరిగింది. అనుకున్నవన్నీ ఎఛీవ్ చేసి జీవితంలో బాగా సెక్సస్ అయ్యాక నా జీవితంలో ఒక రకమైన శూన్యత ప్రవేశించింది ఏకాకిలా ఫీలవడం మొదలు పెట్టాను. నాక్కూడా ఫేమిలీ వుంటే బాగుండును అనిపించింది. నా వయస్సు నలభై. నా వయస్సును చూసి నేను ఏ మాత్రం సిగ్గుపడను. నలభై ఏళ్ళ వయస్సులో నేను ఎన్నో ఎఛీవ్ చేశాను. ఐ యామ్ ప్రౌడాఫ్ మై ఏజ్ అండ్ ఎఛీవ్‌మెంట్స్. నాలో ఫేమిలీలైఫ్ కావాలనే కోరిక రోజు రోజుకీ పెరుగుతోంది. ముఖ్యంగా మీ పిల్లల్ని చూశాక నాలో మాతృత్వ కాంక్ష మరీ పెరిగింది తగిన వయసుండీ, నాకు నచ్చే, నన్ను మెచ్చే భర్త లభించడం అంత సులభం కాదు. భర్తకంటే కూడా పిల్లలు లేకుండా బ్రతకలేనని అనిపించసాగింది. ఒకవేళ నేను ఎవరినైనా పెళ్ళిచేసుకున్నా ఈవయస్సులో పిల్లల్నికనడం రిస్కేను. నేను పిల్లలవిషయంలో ఏ మాత్రం రిస్క్ తీసుకుందుకు సిద్ధంగాలేను. పైగా, మన దేశంలో అనేకమంది అనాధ పిల్లలు వున్నారు. వారిలో ఒకరికైనా నేను తల్లి కాగలిగితే బాగుండునని అనుకున్నాను. సొంత పిల్లలే వుండాలని ఏముంది ? మొన్న ఇండియా ట్రిప్‌తో నా కోరిక ఫలించింది.'' విక్రమ్ ఏడవడంతో మాట్లాడ్డం ఆపి వాడిని భుజం మీద పడుకోబెట్టుకుంది తెజ.

''మీ ఇంట్లో ఎవరూ ఏమీ అనలేదా ?'' సుధ విస్మయంగా తేజ వైపే చూస్తోంది.

మెల్లిగా నవ్వింది తేజ. ''మీరడిగిన ప్రశ్నలే వాళ్ళూ అడిగారు. నేను స్వతంత్రురాలిని. పిల్లాడిని పెంచి పోషించగల శక్తీ, డబ్బూ నాకు వున్నాయి. అన్నిటినీ మించి ప్రేమించగల మనస్సు నాకు వుంది ఈ సమాజమనబడే మహా సముద్రంలో నేనొక నీటిబిందువుని. నేను ఈ పిల్లాడిని పెంచినా, పెంచకపోయినా, ఈ సమాజంలో పెద్దగా జరిగే మార్పు, లోటు ఏమీ లేదు. అలాంటప్పుడు ఈ సంఘాన్ని పట్టించుకోవల్సిన అవశరం నాకు లేదు. మా పిల్లల్లో ఒకళ్ళని పెంచుకోరాదా — అన్నారు చెల్లెళ్ళూ, తమ్ముళ్ళూను.

తల్లిదండ్రుల దగ్గర సుఖంగా వున్న పిల్లల్ని వేరుపరిచేంత అవసరం లేదు. నేను కులం, మతం తెలీని పిల్లాడిని పెంచుకున్నందుకు ఎవ్వరూ హర్షించలేదు. రక్తసంబంధం లేని పిల్లాడు ముసలితనంలో నన్ను చూడడని అందరూ అన్నారు. నా ముసలితనం కోసం ఈ పిల్లాడిని పెంచి పెద్దవేయటం లేదు. కేవలం పిల్లల్ని పెంచి పెద్ద చేయడంలో కలిగే ఆనందం కోసమే నేన ఈ పిల్లాడిని పెంచుతున్నాను. రెక్కలు వచ్చాక ఈ ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్ళే స్వాతంత్రం ఈ పిల్లాడికి వుంది. నేను కేవలం నా సంతోషం కోసం, నా స్వార్థం కోసం ఈ పిల్లాడిని పెంచుకుంటున్నా. నాకు ఏరకంగానూ విక్రమ్ ఋణపడి వుండడు.'' తేజ గుండెలమీద కౌగిలించుకున్నట్లుగా పడుకున్నాడు విక్రమ్. ఆ పసివాడి స్పర్శలో ఒక అనిర్వచనీయమైన అనుభూతికి లోనవుతోంది తేజ.

భుజంమీద నుండి పిల్లాడిని తీసిస్ట్రోలర్‌లో పడుకోబెట్టింది తేజ.

''ఇంక నేను నా రూమ్‌కి వెళ్ళి పడుకుంటాను. వీడితో చాలా అలసటగా వుంటోంది. నేను హాస్పటల్‌కి వెళ్ళినప్పుడు విక్రమ్‌ని చూసేందుకు నానీని పెట్టాను. నానీకి వీడు అలవాటు అయ్యేదాకా నాకు వర్రీ తప్పదు.'' పిల్లాడికోసం ఆ తల్లి మనస్సు ఆరాటపడుతోంది.

''తేజా! నీకు ఇక పెళ్ళి చేసుకొనే ఉద్దేశం లేదా?'' నాకు తేజ విచిత్రంగా అనిపిస్తోంది.

''నన్నూ, విక్రమ్‌ని ప్రేమతో స్వీకరించగల వ్యక్తి దొరికినపుడు ఆ వ్యక్తిని తప్పక నా జీవితంలోకి ఆహ్వానిస్తాను. ఆ వ్యక్తి కులంతోనూ, మతంతోనూ, రంగువుతోనూ, ఉద్యోగంతోనూ, నేషనాలిటీతోనూ నాకు పని లేదు. ఆ వ్యక్తి రెండో పెళ్ళివాడైనా నాకు అభ్యంతరం లేదు. పిల్లల తండ్రి అయినా కూడా ఆ పిల్లలని, ఆ వ్యక్తిని నేను మనస్ఫూర్తిగా నా జీవితంలోకి ఆహ్వానిస్తాను. అలాంటి సంస్కారవంతుడు దొరికినప్పుడు తప్పక పెళ్ళి చేసుకుంటాను'' నవ్వుతూ గుడ్‌నైట్ చెప్పి స్ట్రోలర్‌ని పుష్ చెసుకుంటూ రూమ్ బయటకు నడిచింది తేజ

ఆమె—తేజ కాదు...ఒక పవిత్ర స్త్రీమూర్తి ... మాతృమూర్తి...కరుణామూర్తి... అపర సరస్వతీ దేవి...సమాజాన్ని ముందుకు నడిపించగల శక్తి...ఆమె సముద్రంలో నీటి బొట్టుకాదు .. సముద్రంలో అపురూపంగా దొరికే పెన్నిధి. తేజ పెంపకంలో విక్రమ్ ఒక విశిష్ట వ్యక్తిగా రూపొందుతాడు. మనసులోనే ఆ స్త్రీకి జోహారులర్పించాను. ★





ఉదయాస్తమానం పని వుంటూనేవుంటే ఉత్తేజాన్నిచ్చే టీ వుండాలంతే...




ఉత్తేజాన్నిచ్చే, అతి చిక్కని టీ లిప్టన్ రుబి డస్ట్ టీ!!

లిప్టన్
రుబి డస్ట్
టీ

LINTAS(C)/RD/19/2334 TI

# హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

## కారణజన్ముడు

## కె. ఎస్. కోదండరామయ్య

తెలుగు తెలుగు అంటూ కలవరిస్తూ కన్ను మూసిన వారిలో రెండవవారు శ్రీ కె. ఎస్. కోదండరామయ్య మొదటివారు డాక్టర్ చిలుకూరు నారాయణరావు ఆయన మద్రాసు రాయపేట ఆస్పత్రిలో తెలుగు, తెలుగు నిఘంటువు, తెలుగు జానపదకోశం అంటూ ప్రాణాలు వదిలారు శ్రీ కోదండరామయ్య అంతర్జాతీయ తెలుగు సంస్థ సమావేశంలో పాల్గొనడానికి హొసూరు నుంచి మద్రాసుమీదుగా జూన్ 4వ తేదీ ఉదయం హైదరాబాదు వచ్చారు. ఉదయ కాలకృత్యాల తర్వాత తెలుగువారి సమస్యలను చర్చించే సమావేశం ఏర్పాటు విషయమై కొందరితో మాట్లాడడానికి ఫోనువద్ద కూర్చున్నారు. అంతే తెలుగు, తెలుగు అని పలవరిస్తూ, తెలుగు భవనంలో వెలుగైపోయారు. తెలుగు సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శివరామమూర్తి మరికొందరి సహాయంతో ఆయనను వెంటనే ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికి ఉదయం పది గంటలు. రెండు గంటల ముందుగానే ప్రాణాలు ఎగిరిపోయాయని డాక్టర్ ప్రకటించారు. ఆనాటి సాయంకాలం డాక్టర్ శివరామమూర్తి మరి నలుగురి వ్యాను లో శ్రీ కోదండరామయ్య భౌతిక కాయాన్ని తగిన జాగరూకతతో హొసూరుకు తీసుకొని వెళ్లారు. తమ ప్రియతమ నాయకుని నిర్యాణవార్త వినగానే హోసూరు ఊరుకు ఊరే వ్యాను కోసం నిరీక్షించింది. భౌతికకాయంని అందరి చివరి దర్శనార్థమై ఆంధ్ర సాంస్కృతిక సమితి ప్రకాశం హాలులో ఉంచారు. 5వ తేదీ సాయంకాలం భౌతికకాయాన్ని ఒక ట్రాక్టరుపై వుంచి పురవీధులలో ఊరేగిస్తూ శ్మశానవాటికకు చేర్చారు దాదాపు 30 వేలమంది అంతిమ యాత్రలో పాల్గొని తమ నాయకునికి జోహార్లర్పించారు. అంత్యక్రియలు జరిగిపోయాయి. భౌతికకాయం పంచభూతాలలో లీనమైపోయింది.

శ్రీ కోదండరామయ్యకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు 75 సంవత్సరాల సతీమణి సీతమ్మ ఉన్నారు. పాపం! ఆమె దుఃఖం ఏమని చెప్పగలం! శ్రీ కోదండరామయ్య 1902 లో హోసూరులో గొప్ప పండిత వంశంలో జన్మించారు. తండ్రి శ్రీ శివరామయ్య గొప్ప విద్వాంసులు, తెలుగులోను యక్షగానాలు మున్నగునవి రచించారు శ్రీ కోదండరామయ్య తిరుపతిలోను, మద్రాసులోను విద్యాభ్యాసం చేశారు. మొదట బి. వో. ఎల్. లో ఉత్తీర్ణులై పిదప ఎల్ టి ఎం. ఎ. లు చేశారు స్వస్థలంలోనే ఉపాధ్యాయ




వృత్తిలో చేరారు. హెడ్‌మాస్టరయ్యారు. రాజీనామా యిచ్చి రాజకీయాలలో దూకారు. ఉపాధ్యాయవృత్తిలో ఉన్నప్పుడు దానికెంతో వన్నె తెచ్చారు. ఆయన చాల మనస్వి, ధైర్యవంతులు. దక్షిణాదిన– కన్నడ, తమిళ రాష్ట్రాలలో ఉన్న తెలుగువారిని భాషా సంస్కృతుల పునాదిపై ఏకం చేయడానికి నడుంకట్టారు. మీకు మీ భాష ఎంత గొప్పదో మాకు మా భాష అంతే– అని తమిళులతో వాదించేవారు. తమిళనాడు విధాన మండలిలోని వివిధ పార్టీల తెలుగువారిని భాషా సంస్కృతుల విషయంలో ఏకం చేయడంలో ఆయన చాల వరకు కృతార్థులయ్యారు.

శ్రీ సాధు వరదరాజ పంతులు కేవలం భాషా విషయంలోనే కృషి చేశారు. కాని శ్రీ కోదండరామయ్య భాషా సంస్కృతుల విషయంలో ఆయనకన్నా గొప్ప సేవ చేశారు. రాజాజీ స్వతంత్ర పార్టీలో చేరి ఉద్దానపల్లి నియోజకవర్గం నుంచి తమిళనాడు శాసన సభకు రెండుసార్లు ఎన్నికయ్యారు. శాసన సభలో తెలుగులోనే ప్రసంగిస్తూ, తెలుగువారి హక్కులను పెక్కింటిని సాధించారు. ఆంధ్ర భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవ అమూల్యమైనది, విశిష్టమైనది. ఆయన కృష్ణదేవరాయ సర్వస్వం అనే ఉద్గ్రంథాన్ని వ్రాయ తలపెట్టి ఆనుషంగికంగా అసంఖ్యాక అపూర్వ విషయాలు సేకరించారు. దానివల్ల మైసూరు, కోలారు ప్రాంతంలోని పలువురు అజ్ఞాత కవులు వెలుగుకు వచ్చారు. కృష్ణదేవరాయ సర్వస్వం పదివేల పుటలది. రాయల వంశ వర్ణన మాత్రమే నాలుగు వందల మొదటి సంపుటమైంది. రాయల అష్టదిగ్గజ కవులలో నంది తిమ్మన కోలారుజిల్లా చిక్కబళ్లాపురం తాలూకా నంది గ్రామం వాడని శాసనాధారాలతో నిర్ణయించారు. శుకసప్తతి కర్త కదిరీపతి, చౌడేశ్వరీ మహాత్మ్య కర్త గుమ్మరాజు రామకవి కోలారుజిల్లా వాడని నిర్ణయించారు. నన్నయ భట్టారకుడు నంజనగూడు ప్రాంతంవాడని నిరూపించారు. హొసూరులో ఆంధ్ర సాంస్కృతిక సమితి స్థాపించి ప్రకాశం హాలు, విగ్రహం స్థాపించి దక్షిణాంధ్రులకు స్ఫూర్తి కలిగించారు. కొన్ని లక్షలు విలువచేసే గ్రంథాలయం నిర్మించారు. 82 ఏళ్లయినా విసుగూ, విరామం ఎరుగని గొప్ప కార్యకర్తలు. ఆదర్శ సంఘ సేవకులు. ప్రవాసాంధ్రులు అంటే ఆయనకు కోపం వచ్చేది. మేము స్థిరనివాసాంధ్రులం – అనేవారు ఆయన. స్వార్థమెరుగని త్యాగి ఆయన. పదేళ్ల ఎం. ఎల్. ఎ. గా వున్న ఆయన ఇల్లు నిప్పచ్చరం, అయ్యవారి యింటి నట్టిల్లు అంతా సాంస్కృతిక సమితికే పెట్టారు. ఈ కారణజన్ముని మరణంతో తెలుగు జాతి గొప్ప మేధావిని, కన్నడ తమిళనాడుల తెలుగువారు గొప్ప పెట్టని కోటను కోల్పోయారు. ఈ లోటు ఇప్పట్లో తీరేది కాదు.

## ఉపశ్రుతి :

గరుడవాహనమంటే ఏమిటండీ? – అనడిగారు మిత్రులు అబ్బూరి వరదరాజేశ్వరరావు. గరుడుడనే వాహనం – అన్నారు. శేష వాహనమంటే? – అని రెండో ప్రశ్న. శేషుడనే వాహనం – అన్నాను. ప్రభుత్వ వాహనం అంటేనో? – అన్నాడు రపీమని. గతుక్కు మన్నాను. ప్రభుత్వాన్ని అడ్డమైనవాళ్లూ ఎక్కి సవారీ చేస్తున్నారుగదా, అదీ గరుడవాహనం వంటిదే – అన్నారు పక్కన ఉన్నవారు. ★


SATYA MURTY MAM NC

# అద్భుత వ్యక్తులు

[33వ పేజీ తరువాయి]

గుర్తించి, తమ మిలిటరీ దళాలవారికి, గూఢచారి శాఖవారికి టెలీపతీలో శిక్షణ నిప్పించడం ప్రారంభించారు. అవి బయట ప్రపంచానికి తెలియకూడదని అత్యంత రహస్యంగా దాచినా, చాలామందికి తెలిసిపోయింది. అమెరికాకు చెందిన షీలా, లిన్ అనే ఇద్దరు రచయిత్రులు రష్యా మరియు ఇతర కమ్యూనిస్టు దేశాలు పర్యటించి ఈ విషయాన్ని "సైకిక్ డిస్కవరీస్ బియాండ్ ఐరన్ కర్టెన్" అనే పుస్తకంలో వివరించారు.

ఎవరైనా ఔత్సాహికులు డాక్టర్ వాసిలీవ్ వద్దకు వచ్చి తమకు శక్తులున్నాయో లేదో పరీక్ష చెయ్యమని అడిగినపుడు అతను ఒక ఆసక్తికరమైన పనిచేసేవాడు. వచ్చిన వారితో తాను బిజీగా ఉన్నాననీ, మరొకసారి రమ్మని అనేవాడు. వారిలో ఎవరికి ఎప్పుడు తీరిక కలిగితే అప్పుడు రమ్మనేవాడు. వారందరూ విచిత్రంగా ఒకేరోజున వచ్చేవారు. తిరిగి డాక్టర్ వారితో మరొక రోజు రమ్మని చెప్పేవాడు. అపుడు కూడా వారందరూ తిరిగి ఒకేరోజున వచ్చేవారు. అలాగ ఐదారుసార్లు చేసిన తరువాత, చివరిదాకా వచ్చిన వ్యక్తులను అభినందించి ఇలా అనేవాడు "ఇన్నాళ్ళూ నేను మిమ్మల్ని పరీక్ష చేసాను. మీరందరూ రమ్మన్నప్పుడు, మీకు మీరుగా వచ్చేరని మీరు అనుకుంటున్నారు కానీ అది నిజంకాదు. నేను మీ అందరి మనసులకు సందేశాలు పంపి అందరూ ఒకేరోజున వచ్చేలాగ చేసుకున్నాను అలాగ చివరిదాకా నా సందేశాలు అందుకుని, నేను అనుకున్న సమయానికి నిమిషాలుకూడా తేడా లేకుండా రాగలిగారు, కాబట్టి మిమ్మల్ని నా శిష్యులుగా చేర్చుకుంటున్నాను. మన ఆలోచనా తరంగాలు ఒకే వేగంలో పయనిస్తున్నాయి" సాధారణంగా అతీతశక్తులుపై ఆసక్తి ఉన్నవారిని శాస్త్రజ్ఞులు ఈ విధంగానే పరీక్ష చేస్తూ ఉంటారు.

డాక్టర్ వాసిలీవ్ రష్యాలో అతీంద్రియ విజ్ఞానశాస్త్ర వ్యాప్తికి అపారమైన కృషిచేసి 1966లో స్వర్గస్థులయ్యారు. కానీ వాసిలీవ్ శిష్యులు ఇంకా ఎన్నోమహత్తరమైన పరిశోధనలు చేస్తూ రోజు రోజుకీ ఎన్నో కొత్త విషయాలు తెలుసుకుంటున్నారు. వారి పరిశోధనలలో ఇటీవలి కాలంలో హిప్నాటిజంకూడా బాగా ఉపయోగిస్తున్నారు. మనుషులను హిప్నటైజ్ చేసి వారిపై టెలీపతీ ప్రయోగాలు చేస్తున్నారు. ఈనాడు రష్యాలో తొమ్మిది పారాసైకాలజీ లేబరటరీలున్నాయంటే దానికి కారణం డాక్టర్ వాసిలీవ్ అనేది నిర్వివాదాంశం. ★

**పై వారం :**

**డాక్టరుకాని డాక్టరు ఎడ్గార్ కేసే**

## రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచనలందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం. సం.












*Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3,*


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
Prem
REFRESHING SOAP
PREM
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
Prem
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
Imageads M-1783

K. Neeraja
K. Seenu
K. Suresh Babu

# 6-లీవర్ల వాల్ట్ లాక్ ఉన్న సూట్‌కేస్ ఇదొక్కటే.




**గెలాక్సీ యొక్క ప్రత్యేకంగా డిజైను చేయబడిన 'స్లయిడ్', ఎవ్వరూ పగలగొట్టకుండా వుండేలాంటి పూర్తి రక్షణని యిస్తుంది. మరే యితర లాకింగ్ పద్ధతికీ యిది లేదు మరి.**

తాళంచెవి తిరగగానే, ప్రత్యేకంగా డిజైను చేయబడిన 'స్లయిడ్', అంటే ఎవ్వరూ పగలకొట్టకుండా ఉండేలాంటి రక్షణగల యిది, లాకింగ్ పొజిషన్‌లోకి వచ్చేస్తుందిక, మరి ఎవ్వరూ చోరీ చెయ్యకుండా ఉండటంకోసం. లాకింగ్ 'స్లయిడ్' స్టీల్ ఛానెల్‌లో మూయబడి వుంటుంది, దాని వలన దాన్ని పగలగొట్టడానికి సాధ్యం కాదిక.

దీనికే గల మరో ప్రత్యేకత ఏమిటంటే—సైడ్-బకిల్‌గల అద్వితీయమైన సెంటర్-ఫ్లేప్ దానివల్ల మీ బట్టలు అటూ యిటూ కదలకుండా అమరివుంటాయి. మరి యిలా మరొక సూట్‌కేస్‌లో ఉండదు. వేరు చెయ్యగలిగిన చక్రాలుండటం వలన, యీ సూట్‌కేస్‌ను ఎక్కడికైనా అటూ యిటూ తీసుకెళ్ళవచ్చును. ఎంతో వీలుగా.

5 ఆకర్షణీయమైన రంగుల్లో, ఎన్నెన్నో మనసుకునచ్చే ఆకారాల్లో.



**సఫారీ వారి గెలాక్సీ మీరు కావాలనుకున్నది!**

**safari**



ULKA-SLG-20C-84 Tel